

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 206 పేజీలు : 10+4 వెల : 6.50



ఎన్నికల బరినుంచి జానారెడ్డి నిష్క్రమణ 6లో

ఎమ్మెల్యే దాస్యం ఆఫీసుపై దాడి, పలువురికి గాయాలు 7లో




## జాతీయ ఉత్తమ నటుడు అర్జున్

తెరలో

### 6 జాతీయ అవార్డులతో ఆర్ఆర్ఆర్ టాప్

మొత్తం 10 'బెస్ట్ అవార్డు'లందుకున్న టాలీవుడ్

'పుష్ప'కు 2, ఉప్పెన, కొండపొలంకు ఒక్కొక్క అవార్డులు



జాతీయ ఉత్తమ నటి- అలియాభట్, కృతిసనన్

ఉత్తమ జాతీయ సమగ్రతా చిత్రం: కాశ్మీర్ ఫైల్స్

ఉత్తమ నేపథ్య గాయకుడు: కాలభైరవ

**యాక్షన్ డైరెక్టర్: సాల్మన్.. కొరియోగ్రాఫర్: ప్రేమ్‌రక్షిత్**

**బ్యాగ్రౌండ్ మ్యూజిక్: కీరవాణి.. స్పెషల్ ఎఫెక్ట్: శ్రీనివాస మోహన్**

**బెస్ట్ పాపులర్ ఫిల్మ్: ఆర్ఆర్ఆర్.. ఉత్తమ తెలుగు చిత్రం: ఉప్పెన**

**ఉత్తమ గీత రచయిత: చంద్రబోస్ (కొండపొలం)**

**ఉత్తమ సంగీత దర్శకుడు: దేవిశ్రీప్రసాద్ (పుష్ప)**



గురువారం హిమాచల్‌లోని కులు జిల్లాలో కొండ చరియలు విరిగిపడటంతో కూలిపోయిన పలు భవనాలు - 2లో

# 6 వేలుపైగా టీచర్ పోస్టులు భర్తీ



### 2 రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్.. సెప్టెంబర్ 15న టెట్ పరీక్ష

పదోన్నతుల ద్వారా ఇవ్వాల్సినవి కూడా త్వరలోనే ఇస్తాం: విద్యా మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో మరో ఉద్యోగ నోటిఫికేషన్‌ను జారీ చేయనుంది. ఈ సారి విద్యాశాఖలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. 6,612 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుంది. ఇందుకు సంబంధించి రాష్ట్రంలో 6,612 టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అందులో 5,089 ఉపాధ్యాయ పోస్టులు ఉండగా.. మరో 1523 స్పెషల్ టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. మంత్రి గురువారం ఎస్‌సీఈఆర్‌టీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. టీచర్ పోస్టుల భర్తీని ఈసారి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అధ్వర్యంలో కాకుండా పాత పద్ధతిలోనే జిల్లా ఎంపిక కమిటీ(డీఎస్‌సీ) ద్వారా చేపట్టనున్నారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా కమిటీ ఉంటారు. అడిషనల్ కలెక్టర్ వైస్‌ఛైర్మన్‌గా, డీఈవో సెక్రటరీగా, జిల్లా పరిషత్ సీఈవో మెంబర్‌గా కొనసాగుతారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించినట్టు మంత్రి తెలిపారు. విధివిధానాలను రూపొందించి రెండు, మూడు రోజుల్లోనే నోటిఫికేషన్‌ను జారీ ≫2

## నేడు సెక్రటేరియట్‌కు గవర్నర్ తమిళిసై

దేవాలయం, మసీదు, చర్చి ప్రారంభోత్సవానికి రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు24:** మొన్నటిదాకా గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్... రాజ్‌భవన్ వర్సెస్ ప్రగతి భవన్ ఇలా చాలా కాలంగా సాగింది. ≫2



గురువారం రాజ్‌భవన్‌లో మంత్రిగా ప్రమాణం చేసిన మహేందర్‌రెడ్డిని అభినందిస్తున్న గవర్నర్ తమిళిసై, చిత్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ 2లో

## మంత్రిగా మహేందర్‌రెడ్డి ప్రమాణం

గనులు, భూగర్భ వనరులు, సమాచార శాఖల అప్పగింత

## గద్వాల ఎమ్మెల్యే ఎన్నిక రద్దు చేసిన హైకోర్టు

సుప్రీంకోర్టుకు వెళ్తానన్న కృష్ణమోహన్‌రెడ్డి

హైకోర్టు తీర్పు బిఆర్ఎస్‌కు చెంపపెట్టు: డికె అరుణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు24:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్‌కు షాక్ తగిలింది. వరుసగా ఎమ్మెల్యేల ఎన్నిక అఫిడవిట్ చెల్లదంటూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు విషయం మరువకు ముందే... తాజాగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ≫2



## కొడంగల్ నుంచి పోటీ: రేవంత్

**హైదరాబాద్, ఆగస్టు 24,ప్రభాతవార్త:** కొడంగల్ నుంచి పోటీ చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రకటించారు. గురువారం ఆయన కొడంగల్ లో మాట్లాడుతూ కొడంగల్ అభివృద్ధి చేసింది నేనే అని గుర్తు చేశారు. కొడంగల్‌ను దత్తతత తీసుకుంటాననిఆనాడు కెసిఆర్ మాట ఇచ్చి మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు. హైదరాబాద్ బీజాపూర్ హైవే తెచ్చింది నేనే అని ఆయన ప్రకటించారు. కొడంగల్‌లో గుడి, బడి అన్ని నా హయాంలోనే అభివృద్ధి జరిగాయని ఆయన తెలిపారు, కొడగంల్ దాహార్తి తీర్చింది నేనే. ముప్పై సబ్‌స్టేషన్‌లు నా హయాంలో కట్టాం. నేను చేసిన పనులకు శిలాఫలకాలు వేయడం మినహా బిఆర్ఎస్ చేసింది ఏమీలేదని ఆయన తెలిపారు. ≫2






గురువారం జోహన్నెస్ బర్గ్‌లో బ్రెజిల్ ప్రెసిడెంట్ లూయిజ్ ఇనాసియో లూల డ సిల్వాతో కలిసి స్థానిక పేపర్లలో చంద్రయాన్ వార్తలు చూస్తున్న ప్రధాని మోడీ

## 6 వేలుపైగా టీచర్ పోస్టుల భర్తీ

≫ చేయనున్నట్లు తెలిపారు. టెట్ పరీక్షను సెప్టెంబర్ 15న నిర్వహించనున్నట్లు తెలిపారు. భర్తీ చేయబోయే 5089 టీచర్ పోస్టుల్లో 1739 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కాగా,,, 2575 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ) ఉన్నాయి. లాంగ్వేజ్ పండిట్స్ 611, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు 164 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇక 1523 స్పెషల్ టీచర్ పోస్టుల్లో 796 ప్రైమరీ స్కూల్స్‌లో కాగా.. 727 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో టీచర్ పోస్టులున్నట్లు మంత్రి తెలిపారు. డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 491 లెక్చరర్, 24 లైబ్రేరియన్స్, 54 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో 1392 జూనియర్ లెక్చరర్స్, 40 లైబ్రేరియన్స్, 91 పీడీ పోస్టులను భర్తీ చేయడానికి కూడా టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లను ఇచ్చిందని తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ పోస్టులు, 31 లైబ్రేరియన్ పోస్టులు, 37 పీడీ పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. ఇంటర్, డిగ్రీ, యూనివర్సిటీల్లోని నాన్‌టీచింగ్ పోస్టులు 742 పోస్టులను గ్రూప్-4 ద్వారా భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. సాంకేతిక విద్యాశాఖలో 520, కాలేజియేట్ ఎడ్యుకేషన్‌లో 280, ఇంటర్ ఎడ్యుకేషన్‌లో 3096 పోస్టులను రెగ్యులరైజ్ చేసినట్లు మంత్రి సబిత ఇంద్రారెడ్డి తెలిపారు. విద్యాశాఖలోని పాఠశాల విద్యలో 1,22,386 టీచర్ పోస్టులు మంజూరు అయి ఉన్నాయని తెలిపారు. వాటిలో ప్రస్తుతం 1,03,343 మంది పని చేస్తున్నారని తెలిపారు. ఖాళీల్లో 1947 గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు 2162 ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. 5870 పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా భర్తీ చేయాల్సి ఉంది. 475 కేజీబీవీల్లో 1264 టీచర్లను కాంట్రాక్ట్ పద్ధతిలో కొత్తగా నియామకాలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆర్డర్స్‌ను 13 ఆగస్టున ఇచ్చామని తెలిపారు. కొత్తగా ఏర్పడిన మండలాలకు సంబంధించి మరో 20 కేజీబీవీలు కూడా ఈ సంవత్సరం నుంచి ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. 9 ఏళ్ల కాలంలో విద్యకు రూ. 1,87,269 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత గురుకులాల్లో 11,715 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. గురుకులాల్లో 12,150 బోధన, బోధనేతర సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత 2017లో 8792 ఉపాధ్యాయ పోస్టులను టీఆర్‌టీ ద్వారా టీఎస్‌పీఎస్సీ చేపట్టిందని మంత్రి సబిత ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## కొడంగల్ నుంచి పోటీ: రేవంత్

≫ రెండేళ్ళలో కృష్ణాజలాలు తెచ్చి కాళ్ళు కడుగుతానని చెప్పిన కెసిఆర్ ఐదేళ్ళయినా ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి సూచనతో కొడంగల్ నియోజకవర్గం నుంచి పోటీకి ఈ రోజుననే గాంధీ భవన్‌లో దరఖాస్తు చేస్తానని ఆయనతెలిపారు. కొడంగల్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అత్యధిక సంఖ్యలో వచ్చి మహేష్‌కుమార్ గౌడ్‌కు దరఖాస్తును అందజేశారు.

## వారం - వర్జ్యం

25-8-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, వర్ష ఋతువు
నవమి రా.08-07; జ్యేష్ఠ తె.04-23
వర్జ్యం ఉ.10-19 ల 11-53
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ఒత్తిడితేటలు ఉంటాయి. వృథా ఖర్చులు అధికం.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** స్త్రీలకు సమస్యలు. వివాదాలకు దూరంగా ఉంటే శ్రేయస్కరం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉన్నత పదవి లభిస్తుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. పదోన్నతి లభిస్తుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఇతరులకు సహాయంగా ఉంటారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. ఉన్న వ్యవహారాల్లో విజయం.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. అనుకోని సమస్యలు ఎదురవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ప్రశాంతత లోపిస్తుంది.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మంత్రిగా మహేందర్‌రెడ్డి ప్రమాణం

## గనులు, భూగర్భ వనరులు, సమాచార శాఖల అప్పగింత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24:** రాష్ట్ర మంత్రివర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి... మరోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్... మహేందర్‌రెడ్డితో అమాత్యుడిగా ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, హరీశ్‌రావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గవర్నర్ తమిళిసైతో... కెసిఆర్ భేటీ అయ్యారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి... ముఖ్యమంత్రి కెసిఆర్ శాఖలను కేటాయించారు. గనులు, భూగర్భ వనరుల శాఖతో పాటు సమాచార, పౌర సంబంధాల శాఖలకు మంత్రిగా ఆయనను నియమించారు. శాసనసభ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని మహేందర్‌రెడ్డికి... ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రివర్గంలో చోటు కల్పించాలని నిర్ణయించారు. ఈటల రాజేందర్‌ను... కేబినెట్ నుంచి బర్తరఫ్ చేసినప్పటి నుంచి ఖాళీగా ఉన్న స్థానాన్ని ఆయనతో భర్తీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి... తాండూరు టికెట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సర్దుబాటులో భాగంగా మహేందర్‌రెడ్డి మంత్రి పదవి అవకాశం కల్పించారు. రాష్ట్ర అవిర్భావం అనంతరం కెసిఆర్ మొదటి కేబినెట్‌లో... రవాణా శాఖ మంత్రిగా మహేందర్‌రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా తాండూరులో బిఆర్ఎస్ అభ్యర్థి పట్నం మహేందర్‌రెడ్డిపై... కాంగ్రెస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి విజయం సాధించారు. అనంతరం జరిగిన కొన్ని పరిణామాలతో పైలెట్ రోహిత్‌రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో ఇరువురు నాయకుల మధ్య అధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలోనే పట్నం మహేందర్‌రెడ్డికి... రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల కోటా నుంచి ఎమ్మెల్సీ పదవిని అధికార పార్టీ కట్టబెట్టింది. ఇటీవలే పైలెట్ రోహిత్‌రెడ్డికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీకి మొదటి నుంచి సేవలను గుర్తించిన కెసిఆర్... మహేందర్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

**మహేందర్‌రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించవద్దు: గవర్నర్‌కు కాంగ్రెస్ లేఖ**

మరోవైపు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించవద్దంటూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు లేఖ రాసింది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు 115 స్థానాలకు.. బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించినందున... కెసిఆర్ సర్కార్ నైతికంగా ఆపద్ధర్మ ప్రభుత్వమేనని పేర్కొంది. తాండూరు నుంచి టికెట్ ఆశించిన పట్నంకు... టికెట్ ఇవ్వలేదని తెలిపింది. ఆయనను బుజ్జగించేందుకే మంత్రివర్గంలోకి తీసుకోవాలని అనుకుంటున్నారని పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖలో పేర్కొన్నారు. మహేందర్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలన్న ఈ నిర్ణయం అనైతికమని ఆయన ఆరోపించారు. ఇది ఎన్నికల ముందు ప్రలోభ పెట్టడమే అవుతుందని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నందున... మహేందర్‌రెడ్డి నియామకాన్ని గవర్నర్ తిరస్కరించాలనిమ కోరారు. ఆయనతో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించకూడదని... ఎన్నికల ప్రక్రియ అపహాస్యం కాకుండా కాపాడాలని నిరంజన్ విజ్ఞప్తి చేశారు.

## నేడు సెక్రటేరియట్‌కు గవర్నర్ తమిళిసై

≫ గవర్నర్ తమిళిసై - సిఎం కెసిఆర్ మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనేంతలా పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వంపై గవర్నర్ కన్నెర్రజేయడం, బహిరంగంగానే కెసిఆర్ తీరును తప్పుబట్టిన సందర్భాలు చాలానే ఉన్నాయి. దీంతో ఇద్దరి మధ్య మరింత గ్యాప్ పెరిగింది. దీంతో గవర్నర్... బిజెపి నాయకురాలిలా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆగ్రహాలు వ్యక్తం చేసిన పరిస్థితులు ఉన్నాయి. మరోవైపు బిజెపికి బిఆర్ఎస్ బీ టీమ్ అని కూడా ప్రతిపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. అయితే గురువారం నుంచి మునుపటి పరిస్థితులన్నీ పోయినట్లు కనిపిస్తోంది. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో దాదాపు 20 నిమిషాల పాటు సిఎం కెసిఆర్ సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాతే పట్నం మహేందర్‌రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఆపై సిఎం కెసిఆర్, కేబినెట్‌తో కలిసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం గవర్నర్ ఇచ్చిన తేనేటి విందు కార్యక్రమంలో సిఎం కెసిఆర్ పాల్గొన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పట్నం మహేందర్‌రెడ్డికి గవర్నర్, సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, గవర్నర్, సిఎం కెసిఆర్ మధ్య రాజీ కుదిరిందని అనిపిస్తోంది. శుక్రవారంనాడు తెలంగాణ నూతన సచివాలయంలో జరగనున్న ప్రార్థనా మందిరాల ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు రాజ్‌భవన్ కార్యాలయం విడుదల చేసిన శుక్రవారంగవర్నర్ పర్యటన వివరాల షెడ్యూల్‌లో గవర్నర్ మధ్యాహ్నం 12గం.5 నిమిషాలకు సచివాలయానికి వస్తున్నట్లుగా పేర్కొన్నారు. సిఎంగవర్నర్‌తో భేటీ సందర్భంగా పెండింగ్‌బిల్లులు, నామినేటెడ్‌ఎమ్మెల్సీల ఆమోదం సహా పలుఅంశాలపై చర్చించారని తెలుస్తోంది.

**ప్రార్థనా మందిరాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన సిఎస్**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ సముదాయం ప్రాంగణంలో నిర్మించిన దేవాలయం, మసీదు, చర్చి ప్రారంభోత్సవ ఏర్పాట్లను గురువారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి కెసిఆర్, గవర్నర్ తమిళిసై శుక్రవారం ప్రార్థనా మందిరాలను ప్రారంభించనున్నారు. రోడ్లు, భవనాలు, పోలీస్ తదితర శాఖల అధికారులతో కలిసి సిఎస్ పర్యవేక్షించారు. నల్లపోచమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో సిఎస్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస్‌రాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి టికె శ్రీదేవి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


గురువారం హిమాచల్‌లోని కులు జిల్లాలోభారీ వర్షాలకు కూలిపోయిన భవనాలు

## మరోసారి కొండచరియల బీభత్సం..కూలిన భవనాలు

**డెహ్రాడూన్, ఆగస్టు 24:** కొండచరియలు మరోసారి హిమాచల్ ప్రదేశ్‌ను వణికించాయి. గురువారం కులు జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడడంతో పలు ఎత్తైన భవనాలు, ఇళ్లు కూలిపోయాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకొని ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు జాతీయ విపత్తు నిర్వహణ దళం రంగంలో దిగింది. స్థానిక సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపడుతోంది. అలాగే భారత వాతావరణ శాఖ హిమాచల్‌కు రెడ్ అలర్ట్ జారీచేసింది. గురువారం నుంచి రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, గురువారం కొండచరియల కారణంగా భారీస్థాయిలో వాణిజ్య సముదాయాలు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదాన్ని ముందే గుర్తించిన స్థానిక యంత్రాంగం అక్కడి నుంచి ప్రజలను తరలించింది' అని వెల్లడించారు. గత కొద్ది కాలంగా హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి విపత్తులతో అల్లాడిపోతోంది. భారీ వర్షాల కారణంగా కులు-మండీని ప్రాంతాలను కలిపే రహదారి దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రుతుపవనాలు ఆ రాష్ట్రంలోకి ప్రవేశించిన నాటి నుంచి భారీ వర్షాలకు చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. ఇప్పటి వరకు రూ.8,014 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అంచనా. 300 మందికిపైగా మరణించినట్లు గణాంకాలను బట్టి తెలుస్తోంది.

## హైదరాబాద్ జిహెచ్‌ఎక్స్ భారీ విస్తరణ: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్స్ఛేంజ్(జిహెచ్‌ఎక్స్) సంస్థ హైదరాబాద్ నగరంలో తన విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ నగరంలో హెల్త్ కేర్ రంగానికి అద్భుతమైన అనుకూల వాతావరణం ఉందని, ప్రధానంగా మానవ వనరులతో పాటు ఈ రంగానికి సంబంధించిన అనేక సంస్థల సమ్మిళిత ఈకో సిస్టం ఉందని తెలిపింది. గురువారం సంస్థ చీఫ్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అధికారి క్రిస్టి లియోనార్డ్ ప్రతినిధి బృందంతో మంత్రి కెటిఆర్ న్యూయార్క్ నగరంలో సమావేశమయ్యారు. మంత్రి కెటిఆర్‌తో జరిగిన సమావేశం అనంతరం సంస్థ తన విస్తరణ ప్రణాళికలను అధికారికంగా ప్రకటించింది. హెల్త్ కేర్ రంగం పూర్తిగా డిజిటల్ దిశగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిందని, ఇందులో భాగంగా హెల్త్‌కేర్ కంపెనీలు పెద్ద ఎత్తున డిజిటలీకరణ, ఐటి ఆధారిత సేవలపైన విస్తృతంగా పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సంస్థ అధికారి సిజె సింగ్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో హైదరాబాద్‌లో తమ విస్తరణ ప్రణాళికలు, గ్లోబల్ కెపబిలిటీ కేంద్రం ద్వారా సంస్థ లక్ష్యాలను అందుకుంటామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎక్స్ సంస్థ 2025 నాటికి తన ప్రస్తుత కార్యకలాపాలను మూడింతలు చేసే లక్ష్యంతో తన విస్తరణ ప్రణాళికలను చేపడుతుందని సంస్థ బృందం తెలిపింది. తమ సంస్థ ఇన్నోవేషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ విస్తరణ ఉంటుందని సంస్థ ప్రతినిధి బృందం మంత్రి కెటిఆర్‌తో జరిగిన సమావేశం సందర్భంగా తెలియజేశారు.

హైదరాబాద్ నగరంలో అద్భుతమైన మానవ వనరులు, హెల్త్‌కేర్, ఐటి రంగాలకు సంబంధించి అద్భుతమైన ఈకో సిస్టం అందుబాటులో ఉన్న నేపథ్యంలో అనేక ప్రపంచ దిగ్గజ సంస్థలు నగరంలో తమ హెల్త్‌కేర్ ఆధారిత టెక్నాలజీ ఆధారిత కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు వస్తున్నారని ఈ సందర్భంగా కెటిఆర్ తెలిపారు. ఒకవైపు హెల్త్‌కేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగానికి చేయూతను అందిస్తూనే ఐటి ఆధారిత కార్యకలాపాలను పెద్ద ఎత్తున హైదరాబాద్ నగరానికి ఆకర్షించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కెటిఆర్ తెలిపారు. ఈ రోజు ప్రభుత్వ ఆలోచనలను బలోపేతం చేసే దిశగా జిహెచ్‌ఎక్స్ సంస్థ తన విస్తరణ ప్రణాళికలను హైదరాబాద్ కేంద్రంగా ప్రణాళిక ప్రకటించడం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నిక రద్దు చేసిన హైకోర్టు

≫ ఎన్నికను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. దీంతో రెండో స్థానంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి డికె అరుణను ఎమ్మెల్యేగా హైకోర్టు ప్రకటించింది. తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారంటూ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అంశంలో ఈ తీర్పును వెలువరించింది. 2018 ఎన్నికల ఫలితాల అనంతరం... కృష్ణమోహన్‌రెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించాలంటూ డికె అరుణ ఉన్నత న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేశారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత దీనిపై హైకోర్టు తీర్పు వెలువరించింది. కృష్ణ మోహన్ ఎన్నిక చెల్లదని ప్రకటించింది. తప్పుడు అఫిడవిట్ సమర్పించినందుగానూ ప్రజాప్రతినిధ్య చట్ట ప్రకారం... కృష్ణమోహన్‌రెడ్డికి రూ.2.5 లక్షల జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. అంతేగాక పిటీషన్ డికె అరుణకు పిటీషన్ ఖర్చుల కింద రూ.50వేలు చెల్లించాలని ఆదేశించింది. 2018 డిసెంబర్ 7న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యర్థిగా పోటీ చేసిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి 1,00,415 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి డికె అరుణకు 72,155 ఓట్లు పోలయ్యాయి. డికె అరుణ ప్రస్తుతం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు.

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఈ విషయంపై ఆయన స్పందించారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు తెలిపారు. తనకు ఇంకా హైకోర్టు నోటీసులు రానందున వాదనలు వినిపించలేక పోయాయని వివరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చారు. తన వాదనను వినకుండా హైకోర్టు తీర్పును వెలువరించిందని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆవేదన చెందారు. డికె అరుణ ఆరోపణల్లో వాస్తవం లేదని వివరణ ఇచ్చారు. కోర్టును ఆమె తప్పుదోవ పట్టించారన్నారు. ప్రజాకోర్టులో అంతిమంగా ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పోటీ చేశారు. కాంగ్రెస్ నుంచి డికె అరుణ పోటీ చేశారు. డికె అరుణపై కృష్ణమోహన్‌రెడ్డి 28వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. అయితే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని గెలుపొందిన అభ్యర్థిపై డికె అరుణ హైకోర్టులో పిటీషన్ వేశారు. హైకోర్టులో ఎన్నిక వివాదంపై విచారణ జరుగుతుండగానే ఆమె బిజెపిలో చేరిపోయారు. ఇప్పుడు హైకోర్టు ఆమెకు అనుకూలంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నిక చెల్లదంటూ తీర్పును ఇచ్చింది. ఆ తీర్పును అమలు చేస్తే... డికె అరుణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అవుతారు. కాగా, ఎమ్మెల్యేల పదవి కాలం దాదాపు ముగిసిపోయిన అధ్యయనంలాగే ఉంది.

హైకోర్టు తీర్పు అనంతరం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు గద్వాల ప్రజలకు అంకితమని, ఈ తీర్పు అందరు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. తీర్పు మూడేళ్ల ముందే రావాల్సిందని... ఇప్పటికైనా ఈ తీర్పు రావడం తనకు న్యాయం జరిగిందని భావిస్తున్నానని డికె అరుణ తెలియజేశారు. తప్పుడు అఫిడవిట్లు సమర్పిస్తూ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి, గురువారంనాడు న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. ఈ రోజు న్యాయస్థానంలో విజయం సాధించిన బిజెపి, రేపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాక్షేత్రంలో ఘన విజయం సాధిస్తుందని డికె అరుణ ధీమా వ్యక్తం చేశారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నికల విషయంలో కూడా అంతే జరిగింది. నియోజకవర్గంలో 2018లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన వనమా వెంకటేశ్వరరావు... బిఆర్ఎస్ అభ్యర్థి జలగం వెంకటరావుపై 4వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికలో ఎన్నిక అఫిడవిట్‌లో వనమా వెంకటేశ్వరరావు తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని జలగం గతంలో హైకోర్టులో పిటీషన్ వేశారు. అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా వనమా బిఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. అనేక వాదనలు విన్న తర్వాత ఈ ఏడాది జూలై 25న వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదని ప్రకటిస్తూ హైకోర్టు తీర్పును వెల్లడించింది. అనంతరం రెండో స్థానంలో ఉన్న జలగం వెంకటరావును ఎమ్మెల్యేగా నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై వనమా హైకోర్టులో స్టే కోరితే... నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వనమా వెంకటేశ్వరరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో వనమా వెంకటేశ్వరరావుకు ఊరట లభించింది. హైకోర్టు తీర్పుపై స్టే విధించింది. ఇప్పుడు కృష్ణమోహన్‌రెడ్డి కూడా సుప్రీంకోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పుపై స్టే తెచ్చుకోవాలని యోచన చేస్తున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:24/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 135432
2nd Prize Rs.7000/- 79203
3rd Prize Rs.3500/-
03521 06518 17618 24349 27100
36732 59242 68426 75227 92131
4th Prize Rs.200/-
0729 0858 2161 3319 4118 5443 7669
9314 9465 9865
5th Prize Rs.100/-
2496 2547 2615 4578 4757 5138 7953
8219 8271 8833
6th Prize Rs.50/-
0083 1763 2732 3961 5614 7698 9415
0269 1771 3278 4094 5747 7797 9479
0309 1782 3344 4247 5906 7890 9664
0487 1875 3378 4335 5945 7922 9723
0495 1923 3417 4452 5961 8409 9785
0704 1967 3420 4537 6214 8451 9794
0723 1979 3450 4658 6256 8468 9866
0871 1989 3564 4835 6498 8523 9887
1050 2079 3590 4874 7257 8635 9965
1102 2119 3643 4906 7324 8662 9996
1222 2189 3667 5105 7360 8820
1349 2243 3689 5449 7490 8832
1496 2328 3772 5490 7506 8855
1659 2427 3799 5604 7570 9143
1675 2731 3802 5613 7628 9309

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 648127
2nd Prize Rs.7000/- 07099
3rd Prize Rs.3500/-
34165 45225 52753 65598 72486
77472 78585 88257 90735 99593
4th Prize Rs.200/-
1374 2158 2879 4595 5430 6936 7603
7898 8250 9893
5th Prize Rs.100/-
0615 1107 2170 4627 4882 5887 6760
7524 9501 9837
6th Prize Rs.50/-
0018 1306 2529 4468 6521 7649 8831
0038 1378 2546 4500 6586 7655 8838
0050 1425 2742 4649 6601 7827 9061
0376 1567 2779 4972 6609 7865 9069
0386 1789 2806 5118 6697 7871 9262
0581 1913 2824 5260 6720 7905 9686
0645 1935 2836 5404 6861 8027 9755
0802 1976 3211 5478 6870 8054 9758
0954 2085 3355 5480 7009 8123 9760
0982 2129 3358 5869 7158 8147 9892
1035 2208 3566 5925 7167 8149
1069 2258 3770 5949 7208 8302
1075 2350 3899 5953 7263 8314
1149 2385 3907 6046 7337 8428
1167 2491 4021 6226 7508 8547

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:24/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 876784
2nd Prize Rs.7000/- 01980
3rd Prize Rs.3500/-
00378 01894 04844 42757 54052
70399 71714 87356 95671 96997
4th Prize Rs.200/-
1617 3393 4269 6108 6442 6560 6923
8634 9318 9734
5th Prize Rs.100/-
0417 1257 2840 6152 6780 7800 7891
8269 8314 8669
6th Prize Rs.50/-
0317 1794 3155 4166 5493 7335 8685
0382 1884 3208 4178 5756 7403 8753
0520 1889 3219 4253 5788 7413 8794
0600 2088 3313 4322 5918 7491 9247
0746 2183 3336 4370 6278 7716 9273
0787 2324 3467 4402 6626 7756 9426
0849 2665 3479 4455 6748 7795 9434
0925 2736 3522 4495 6879 7841 9435
1035 2771 3650 4516 6930 7879 9650
1037 2810 3945 4568 6949 8010 9801
1175 2816 3987 4808 6961 8189
1352 2830 4012 4971 6968 8242
1439 2955 4033 5020 7051 8349
1496 3065 4084 5151 7124 8500
1676 3154 4116 5176 7153 8658

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 493659
2nd Prize Rs.7000/- 72471
3rd Prize Rs.3500/-
01611 13063 17645 19505 28564
47814 59697 64713 75566 80916
4th Prize Rs.200/-
0238 1548 1965 2010 5074 5503 7001
8872 8951 9156
5th Prize Rs.100/-
1113 3358 5013 5650 5745 6178 6255
7901 8344 9843
6th Prize Rs.50/-
0012 0910 2817 4543 5789 7139 8877
0029 1080 2887 4567 5797 7218 9027
0053 1390 2903 4927 5878 7239 9344
0063 1407 2941 5055 5926 7303 9363
0078 1423 3031 5184 5984 7322 9536
0145 1468 3069 5286 6281 7651 9614
0384 1534 3252 5376 6363 8147 9618
0396 1721 3498 5405 6648 8333 9670
0401 1816 3588 5426 6650 8360 9750
0463 2083 3983 5440 6674 8547 9978
0585 2184 4011 5455 6716 8594
0634 2342 4114 5526 6764 8599
0704 2567 4214 5531 6849 8674
0775 2674 4317 5747 6977 8798
0850 2734 4398 5750 7108 8839

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:24/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 323245
2nd Prize Rs.7000/- 53898
3rd Prize Rs.3500/-
06820 11959 15375 22264 30433
37189 50102 58362 70632 71006
4th Prize Rs.200/-
0600 0823 1611 2195 4254 4736 4770
7583 8669 9739
5th Prize Rs.100/-
1756 3443 4400 5700 6814 6946 8571
8584 9111 9554
6th Prize Rs.50/-
0319 1494 3344 4739 6215 7944 8942
0352 1572 3380 4801 6453 8009 8961
0357 1695 3391 4846 6568 8086 9159
0402 1722 3561 4854 6573 8105 9167
0434 1890 3622 4883 6660 8484 9203
0536 2193 3823 5522 6977 8575 9236
0666 2333 3948 5795 7135 8602 9271
0684 2439 4075 5816 7263 8643 9309
0713 2518 4076 5997 7443 8655 9335
0746 2775 4153 6059 7517 8699 9418
1007 2779 4320 6097 7526 8708
1183 2902 4564 6112 7534 8790
1402 2983 4582 6147 7609 8799
1412 3070 4599 6168 7787 8848
1428 3165 4685 6184 7886 8936

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 984468
2nd Prize Rs.7000/- 36226
3rd Prize Rs.3500/-
04502 12446 14289 15372 45033
52448 60426 64860 70076 76272
4th Prize Rs.200/-
1596 1802 2033 4027 5291 6057 6573
7999 8457 8499
5th Prize Rs.100/-
0488 0663 1226 2818 3443 4938 6493
7630 8506 9128
6th Prize Rs.50/-
0085 2066 3329 4484 6181 7482 8706
0101 2237 3389 4591 6301 7745 8727
0225 2467 3482 4700 6308 7862 8779
0463 2570 3510 4847 6376 7967 9023
0486 2586 3548 4965 6452 7977 9349
0518 2678 3641 5013 6541 8240 9386
0672 2710 3870 5177 6626 8296 9448
0772 2800 3944 5189 6688 8299 9778
0782 2881 4105 5213 6759 8312 9805
1411 2909 4239 5273 6935 8316 9972
1579 3027 4286 5292 7081 8426
1602 3079 4348 5373 7110 8427
1642 3103 4414 5425 7136 8533
1700 3141 4421 5606 7294 8684
1956 3305 4461 6149 7368 8700

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:24/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 275257
2nd Prize Rs.7000/- 23811
3rd Prize Rs.3500/-
01696 07262 18583 20128 33021
36371 56735 56972 74795 94736
4th Prize Rs.200/-
0511 0589 0652 3581 5212 6591 7166
7240 7436 7638
5th Prize Rs.100/-
0297 1098 2643 2866 3130 4256 5857
7243 8724 9322
6th Prize Rs.50/-
0110 1174 2753 3640 5552 7611 9521
0190 1227 2798 3949 5565 7725 9527
0212 1284 2821 3952 5789 7791 9597
0351 1348 2833 4024 6019 7921 9631
0519 1397 2869 4126 6101 8024 9639
0555 1410 2876 4208 6206 8247 9756
0572 1469 2924 4523 6341 8393 9815
0790 1580 3010 4544 6439 8509 9860
0811 1638 3015 4667 6451 8542 9874
0987 1895 3265 4770 6501 8593 9982
0995 2185 3436 4868 6723 8802
1090 2226 3451 5108 6748 9044
1094 2326 3510 5479 7041 9196
1143 2487 3522 5517 7349 9301
1172 2580 3533 5549 7390 9354

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 816731
2nd Prize Rs.7000/- 98839
3rd Prize Rs.3500/-
03253 06631 07681 17618 20624
30729 38908 51050 96935 97449
4th Prize Rs.200/-
0224 0625 1714 2359 3278 4026 5847
6332 6556 9256
5th Prize Rs.100/-
0319 0571 0738 1519 1709 3325 3789
5576 7024 8265
6th Prize Rs.50/-
0013 1257 3452 4361 5726 7542 8888
0129 1312 3455 4434 5750 7577 9186
0218 1369 3505 4455 6101 7603 9388
0390 1735 3632 4475 6283 7694 9443
0412 1845 3662 4490 6397 7782 9537
0474 2046 3712 4615 6439 7793 9662
0574 2131 3745 4688 6588 7916 9676
0576 2207 3910 4808 6598 7982 9790
0749 2261 4219 4820 6681 7999 9838
0840 2305 4220 4956 6751 8079 9854
0932 2634 4260 5059 6763 8150
0967 2690 4265 5102 7034 8255
1151 2950 4324 5405 7209 8371
1159 3212 4330 5635 7281 8517
1171 3373 4349 5689 7396 8785

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:24/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 627167
2nd Prize Rs.7000/- 52748
3rd Prize Rs.3500/-
03315 06898 12049 13751 33251
38990 39694 42587 80033 90644
4th Prize Rs.200/-
1893 2955 3482 4664 5372 6976 7394
8290 8880 9051
5th Prize Rs.100/-
0289 1675 3204 4473 4933 6391 8968
9001 9596 9853
6th Prize Rs.50/-
0118 1698 3375 5073 6326 7502 8964
0139 1741 3621 5177 6398 7551 9074
0224 1806 3649 5213 6446 7555 9279
0341 2138 3867 5247 6526 7557 9663
0438 2295 3896 5262 6590 7572 9669
0477 2378 4170 5393 6627 7618 9706
0547 2517 4189 5457 6738 8028 9712
0569 2740 4298 5565 6988 8105 9835
0891 2818 4373 5883 7045 8171 9871
0944 2878 4505 6000 7125 8363 9887
1335 2905 4655 6033 7202 8420
1445 2928 4671 6034 7206 8717
1508 3106 4757 6083 7321 8724
1575 3155 4871 6204 7400 8800
1598 3361 4963 6286 7437 8942

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 134440
2nd Prize Rs.7000/- 48506
3rd Prize Rs.3500/-
07664 09734 10889 20348 22689
35568 42311 57341 71494 96454
4th Prize Rs.200/-
1134 3657 5601 6228 7151 7297 7523
7731 7826 8175
5th Prize Rs.100/-
0246 1128 1181 4152 5260 5732 8529
8899 9224 9840
6th Prize Rs.50/-
0103 1722 3017 4945 6369 7391 9144
0172 1756 3084 5075 6396 7412 9245
0515 1799 3257 5160 6467 7537 9301
0560 1951 3279 5232 6481 7762 9550
0732 2102 3318 5520 6562 8178 9575
0970 2198 3633 5654 6582 8296 9626
0979 2222 3714 5662 6660 8377 9716
1098 2224 3807 5680 6781 8436 9851
1123 2256 3941 5780 6893 8449 9863
1312 2257 4046 5986 7023 8789 9895
1328 2454 4104 6286 7072 8900
1449 2467 4265 6308 7183 8980
1450 2523 4361 6333 7184 8999
1653 2634 4458 6344 7299 9000
1708 2825 4692 6361 7364 9084

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:24/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 241531
2nd Prize Rs.7000/- 52904
3rd Prize Rs.3500/-
17602 17946 28348 39447 41227
52194 63700 74809 85936 96414
4th Prize Rs.200/-
1673 2844 2980 3293 4954 5548 6781
8127 9907 9957
5th Prize Rs.100/-
0146 0514 2168 3307 3813 4656 5935
7725 8007 9273
6th Prize Rs.50/-
0015 1763 3215 4932 6772 8535 9430
0190 1765 3489 4993 6793 8678 9510
0433 1977 3820 5165 7077 8691 9513
0477 2033 3928 5314 7080 8725 9526
0649 2127 3988 5335 7183 8730 9580
1082 2146 4145 5674 7239 8774 9591
1145 2203 4317 6252 7324 8899 9781
1151 2301 4337 6275 7462 8917 9880
1187 2315 4390 6310 7525 9096 9890
1317 2442 4448 6507 7595 9190 9919
1434 2699 4557 6544 7786 9206
1487 2736 4574 6553 7814 9210
1498 2905 4660 6619 8248 9222
1533 3013 4697 6643 8336 9277
1727 3027 4748 6696 8514 9287

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 527318
2nd Prize Rs.7000/- 62431
3rd Prize Rs.3500/-
16244 27736 38554 49454 49779
51628 62955 73373 84376 95244
4th Prize Rs.200/-
1730 2482 3532 3668 4135 5938 6008
6169 6409 9479
5th Prize Rs.100/-
0661 4089 4512 4605 5269 5709 6440
7084 7343 9674
6th Prize Rs.50/-
0050 0917 2414 3881 6095 7813 8998
0167 1022 2467 4105 6137 7831 9135
0302 1056 2478 4391 6272 8136 9200
0393 1343 2641 4459 6540 8163 9270
0481 1364 3040 4656 6550 8172 9271
0483 1402 3197 4685 6585 8436 9303
0540 1420 3334 4872 6948 8489 9516
0579 1503 3377 4907 6960 8500 9544
0598 1653 3393 5078 7211 8502 9610
0608 1795 3522 5257 7226 8519 9976
0639 1824 3551 5301 7257 8573
0746 1844 3554 5331 7373 8779
0759 2075 3578 5747 7549 8810
0872 2099 3728 5755 7599 8901
0896 2288 3782 5841 7703 8988



సిఎంకు రాసిన లేఖను విడుదల చేస్తున్న అధ్యక్షుడు మద్దా లింగయ్య, గటిక విజయ్‌కుమార్ తదితరులు

# ఎమ్మెల్యే సీట్ల కేటాయింపుపై సిఎం పునరాలోచించాలి

### మంచిర్యాల, రామగుండం, కోదాడ సీట్లు పెరికలకు కేటాయించాలి : రాష్ట్ర పెరిక సంఘం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఇటీవల 2023అసెంబ్లీ ఎన్నికల కొరకు ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో పెరిక కులస్తులకు ఒక్కరికి కూడా అవకాశం కల్పించకపోవడం అన్యాయమని దీనిపై సిఎం కెసిఆర్ పునరాలోచించి తమ జనాభా అత్యధికంగా ఉన్న మంచిర్యాల్, రామగుండం, కోదాడ సీట్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర పెరిక కులసంఘం అధ్యక్షులు మద్దాలింగయ్య, పెరిక సంక్షేమసమితి గౌరవాధ్యక్షులు గటిక విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ కులానికి జరుగుతున్న అన్యాయంపై సిఎంకు రాసిన లేఖను మీడియాకు విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెరిక కులానికి సంబంధించిన అనేకమంది ఎంపిలుగా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,జడ్పీ ,కార్పొరేషన్ చైర్మన్లు, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ లాంటి పదవులు అందుకున్నారన్నారని వారన్నారు.

# అయితే డ్రైస్పెల్.. లేదంటే జోరువానలు

### ఆగస్టులో దేశవ్యాప్తంగా పొడి వాతావరణం

### తెలుగు రాష్ట్రాల కృష్ణా నది ప్రాజెక్టులపై ప్రభావం

### 1901 కంటే తక్కువ వర్షపాతం దేశంలో నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నైరుతి రుతుపవనాలు ఆగస్టులో భారతదేశ వ్యాప్తంగా ముఖంచాటేశాయి. దీని ప్రభావం తెలుగు రాష్ట్రాల బహుళార్థక సాధక ప్రాజెక్టులపై తీవ్రంగా పడింది. శ్రీశైలం నాగార్జునసాగర్ పరిధిలో కృష్ణానది జలాలతో తాగునీటి అవసరాలు మాత్రమే తీర్చుకోవాలని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు తెగేసి చెప్పింది. నైరుతి రుతుపవన వర్షంతోనే దేశంలోని అనేక ప్రాజెక్టులలోకి 83శాతం మేరకు నీరు వచ్చి చేరుతుంది. నైరుతి వర్షంతోనే ఖరీఫ్,రబీ,పునాస పంటలకు నీటి లభ్యత కూడా వుంటుంది. ఆగస్టులో అత్యధిక వర్షపు రోజులు నమోదు కావాల్సి వుండగా ఈ యేడు భిన్నమైనవాతావర్ణం నెలకొంది. మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలలో వర్షాభావం ఫలితంగా తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణానదిపై ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గిపోతున్నది. ఆగస్టులో దేశంలో 180 మి.మి కంటే తక్కువ వర్షం నమోదవుతుందని ఇండియన్ మెట్రోలాజికల్ డిపార్టుమెంట్ అంచనా నిజమైంది. 1901 సంవత్సరం కంటే తక్కువ వర్షాపాతం భారతదేశంలో నమోదైంది. దక్షిణ భారత దేశంలో ఆగస్టు మొదటి వారం అత్యధిక ప్రాంతాల్లో డ్రైస్పెల్ వచ్చింది. దీని ప్రభావం శ్రీశైలం, నాగార్జునసాగర్,పులిచింతల, జూరాల పై పడింది. నాగార్జునసాగర్‌లో గత సవంత్సరం ఆగస్టు 24న 305.86 టిఎంసిల నీరు నిల్వ వుంటే ఈ యేడు డెడ్‌స్టోరేజీలో 151.47 టిఎంసిల నీరు మాత్రమే వుంది. నాగార్జున సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.05 టిఎంసిలు కానీ ఈ సంవత్సరం ఇప్పటి వరకు శ్రీశైలం నుంచి వరద నీరు ప్రాజెక్టుకు చేరలేదు. లాల్‌బహుద్దూర్ శాస్త్రీ అలమట్టి డ్యాం మాత్రమే జూలై మాసాంతం వరకు నిండినది. ఉజ్జయిని ప్రాజెక్టులో 37.64 టిఎంసిసల గరిష్టనీటి మట్టం కాగా 29.20 టిఎంసిల నీరు వచ్చి చేరింది. జూరాలలో 9.56 గరిష్ఠ నీటి మట్టంకు 7.95 టిఎంసిల నీరు మాత్రమే వుంది. శ్రీశైలంలో గరిష్ఠ నీటి సామర్థ్యంకు 215.81 టి ఎంసిలకు గాను 101.68 టిఎంసిల నీరుమాత్రమే వుంది.గత ఏడు ఆగస్టు 24న 213.88 టిఎంసిల నీరు ఉండటంతో ప్రాజెక్టు జలకళ సంతరించుకొనివుందేది. నైరుతి రుతుపవనకాలంలో ఆగస్టునెలలో తెలంగాణలో అత్యధిక వర్షపాతం కురువాల్సి వుంటుంది. అయితే ఆగస్టులో మొదటి రెండు వారాలు వర్షం కురియలేదు. ఫలితంగాడ్రైస్పెల్ వచ్చింది, నైరుతి రుతుపవన సీజన్ ప్రారంభమై 85రోజులు గడువగా 41రోజులు తెలంగాణలో వర్షపు రోజులు నమోదైనాయిజ తెలంగాణలో 17 జిల్లాలో అతి ఎక్కువ వర్షాపాతం నమోదు అయింది. 16 జిల్లాలో సాధారణ వర్షాపాతం నమోదు అయింది.612 తెలంగాణ మండలాలలో 42 మండలాలో అత్యధిక అధిక వర్షం 274 మండలాలలో అధిక వర్షం,250 మండలాలలో సాధారణవర్షాపాతం 46 మండలాలలో లోటు వర్షాపాతం నమోదైంది. కర్నాటక, మహారాష్ట్రాలలో వర్షాలు పడకపోవడంతో ప్రాజెక్టులలో నీరు లేదు. గోదావరి నదిపై కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం కొంత మేరకు ఉత్తర తెలంగాణలో డ్రై స్పెల్ వచ్చినా జలాశయాల్లో నీరు కనపడుతోంది. మహారాష్ట్రలో గోదావరి నదిపై నిర్మించిన గైక్వార్డ్ ప్రాజెక్టులో 102.73 టిఎంసిల నీరు గరిష్టంగా నిలిపే సామర్థ్యం వుంది, కానీ అక్కడ వర్షాభావంవుండటంతో 51.98 టిఎంసిల నీరుమాత్రమే నిలిచి వుంది. సగం గైక్వార్డు ప్రాజెక్టు ఖాళీగా వుంది.శ్రీరాంసాగర్ 90.31 టిఎంసిల నీటిని గరిష్టంగా నిలువ చేసుకొనే సామర్థ్యం కలిగి వుంది. అయితే అక్కడ 88.91 టిఎంసిల నీరు నిలవ ఉంది. నిజామ్‌సాగర్, 17.80 టిఎంసిల గరిష్టసామర్థ్యంకు గాను 16.96 టిఎంసిల నీరు వుంది. శ్రీపాద ఎల్లంపల్లిలో 19.37 టిఎంసిల నీరు వుంది. లోయర్ మానేరు డ్యామంలో 20.42 టిఎంసిల నీరు వుంది. సింగూర్, మిడ్‌మానేరు, కడెంలో నీరు తక్కువగా వుంది. జలాశయాల్లో నీటి నిలువలు తగ్గడం ఆగస్టులో వర్షాభావ పరిస్థితులు వుండటంతో దేశంలో 13శాతం పప్పు దినుసుల సాగు పడిపోయింది. ఇది రానున్న రోజుల్లో పప్పుల ధరలు పెరిగే అవకాశం వుంటుందని వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వర్గాలు ఆందోళనచెందుతున్నాయి. నీటి పారుదల వ్యవస్థలు బలంగా వున్న పంజాబ్, హర్యానా తెలంగాణ పశ్చిమబెంగాళ్ మినహా మిగితా ప్రాంతాల్లో దేశంలో తీవ్ర వ్యవసాయ సంక్షోభం వచ్చే అవకాశం వుందని రిజర్వు బ్యాంకు విడుదల చేసిన బులిటెన్ కూడా ఆందోళన వ్యక్తం చేసింది.

# ములుగు జిల్లాలో అయోమయంలో వైఎస్సార్‌టిపి

### 30న జిల్లా కేంద్రంలో పార్టీ కేడర్ మీటింగ్ ?

**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో వైఎస్సార్‌టిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. పార్టీ అధిష్ఠానం వ్యవహరిస్తున్న తీరుతో కార్యకర్తల్లో స్తబ్ధత ఏర్పడింది. 6 నెలలుగా ములుగు జిల్లాలో వైఎస్సార్‌టిపి కార్యక్రమాలు చేపట్టకపోవడమే ఇందుకు నిదర్శనం. వైఎస్సార్‌టిపి పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనమవుతుందనే ప్రచారంతో కార్యక్రమాలు నిర్వహించడం లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతుండగా వైఎస్సార్‌టిపి ఊసే లేకపోవడంతో ములుగు జిల్లాలో నాయకులు, కార్యకర్తల్లో నిర్లిప్తత ఏర్పడింది. వైఎస్సార్‌టిపి ఏర్పాటు జరిగినప్పుడు ములుగు జిల్లా నుండి మాజీ జడ్పీటీసీ రామ సహాయం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో షర్మిల వెంట తిరుగుతూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తరువాత ములుగు జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన తరువాత జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకొని జిల్లా కమిటీ, మండల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లాలో పార్టీకి తగిన గుర్తింపు తీసుకువచ్చారు. ప్రస్తుతం వైఎస్సార్‌టిపి పార్టీ అధిష్ఠానం స్తబ్ధంగా ఉండటంతో ములుగు జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఈ నెల 30న ములుగులో జిల్లా కమిటీతోపాటు ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాలతో సమావేశం నిర్వహించి పార్టీ భవితవ్యంపై చర్చించి ఓ నిరణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

# దత్తత పేరుతో కొడంగల్‌కు కెసిఆర్ దగా

### రెండేళ్లలో కొడంగల్‌కు కృష్ణా జలాల వాగ్దానం ఏమైంది?

### దాడులతో గెలవాలనుకునే వారికి గుణపాఠం తప్పదు

### టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి

**కొడంగల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** గత ఎన్నికల సమయంలో కేసీఆర్, కేటీఆర్‌లు దత్తత తీసుకుంటున్నట్లు చెప్పి కొడంగల్‌ను దగా చేశారని టీపీసీసీ అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గురువారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి స్వగృ హంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కొడంగల్‌ను దత్తత తీసుకుంటామని ఆనాడు కేసీఆర్ మోసం చేశారని, కేసీఆర్, కేటీఆర్‌లు దత్తత తీసుకుంటే కొడంగల్‌కు ఏం జరిగిందని, రెండేళ్లలో కృష్ణా జలాలు తెచ్చి కాళ్లు కడుగుతామన్న కేసీఆర్.. 5 యేళ్లు గడిచినా ఎందుకు తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కట్టకుండా కొడంగల్‌కు నీళ్లు రావన్నారు. కొడంగల్‌కు తాగునీరు తెచ్చి దాహార్తిని తీర్చింది తానేనన్నారు. అంతాగాక నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, కొడంగల్ నియోజకవర్గానికి 30 సబ్‌స్టేషన్‌లు తెచ్చింది, కోస్గికి బస్‌డిపో తెచ్చింది తామెనన్నారు. కనీసం మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలను కూడ నిర్మించలేదన్నారు. గతంలో తన హయంలో చేసిన పనులకు శిలాఫలకాలను వేయడం తప్ప బీఆర్ఎస్ చేసిందేమి లేదన్నారు. బీఆర్ఎస్ హయంలో నారాయణపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయకుండా కొడంగల్‌కు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. హైదరాబాద్-బిజాపూర్ హైవే తెచ్చింది, కొడంగల్‌లో కట్టిన గుడి, బడి అన్నీ తన హయంలోనే అభివృద్ధి జరిగింది తప్ప బీఆర్ఎస్ చేసింది ఏమిలేదన్నారు. జిల్లాలు పెంచి కొడంగల్‌ను ముక్కలు చేశారని విమర్శించారు. మరోసారి కొడంగల్ ప్రజలను మోసం చేయాలని బీఆర్ఎస్ భావిస్తుందని, దాడులు చేసి ఎన్నికల్లో గెలవాలని భావిస్తే ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. మీరు దాడులు చేస్తే ఊరుకునేవారు ఎవరూ లేరని, మీరు చేతితో కొడితే ప్రజలు మిమ్మల్ని చెప్పుతో కొడతారని అన్నారు. దాడులు చేయడం తన విధానం కాదని అభివృద్ధి చేయడమే తన విధానమన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచి రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా కొడంగల్‌ను తీర్చిదిద్దడమే తన విధానమన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 5లక్షల వరకు ఉచిత వైద్యం అందించడమే మా విధానమన్నారు. ఈసారి ఎన్నికల్లో కేసీఆర్ ఓడిపోతున్నాడు కాబట్టే గజ్వేల్ నుంచి పారిపోయాడని విమర్శించారు. కేసీఆర్ ఓటమి ఖాయమైంది కాబట్టే అపద మొక్కులు మొక్కుతున్నాడని, ఓటమి భయం కేసీఆర్ గొంతులో స్పష్టంగా



మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

కనిసిస్తుందన్నారు. కేసీఆర్ కుటుంబం లక్షకోట్లు సంపాదించుకుంది. హైదరాబాద్ చుట్టూ 10 వేల ఎకరాలు అక్రమించుకున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు గురునాథ్‌రెడ్డి సూచనతో తాను కొడంగల్ నుంచి పోటీకి ఇవాళ గాంధీభవన్‌లో దరఖాస్తు చేస్తానని కొడంగల్ నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని అన్నారు. ఈనెల 26న చేవెళ్లలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే టి.రాం మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, మద్దూర్ జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీ నారాయణరెడ్డి, అన్న కిష్టప్ప, సీసీ వెంకటయ్య, పీసీసీ ప్రతినిధి ఎండి. యూసుఫ్, శ్రీరాంరెడ్డిలతో పాటు నాయకులు నందారం ప్రశాంత్, నర్సిములుగౌడ్, లోకూర్తి జయతీర్థాచారి, రఘు, వెంకట్రాములుగౌడ్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమోషన్ కోసం ఇరువురు ఉద్యోగుల మధ్య వైరం..

# ఉద్యోగం ఊడేందుకు కారకుడనే కక్షతో దేవేందర్ హత్య

### కాల్పుల కేసులో నిందితుడి అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 24, ప్రభాతవార్త:** మియాపూర్ కాల్పుల హత్య కేసును సైబరాబాద్ పోలీసులు ఒక్క రోజులోనే ఛేధించారు. కాల్పుల అనంతరం నిందితుడు కేరళ పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసుల చేతికి చిక్కాడు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన దేశవాళి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఒకే హోటల్‌లో పనిచేస్తున్న ఇద్దరు స్నేహితుల మధ్య ప్రమోషన్ విషయంలో చోటుచేసుకున్న వివాదమే హత్యకు దారితీసిందని పోలీసులు గుర్తించారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు గురువారం మాదా పూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి గోన సందీప్ వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తా 24 పరనాల పరిధిలోని షఖర్‌బలి గ్రామానికి చెందిన దేవేందర్ గయాన్(35) ఉద్యోగం నిమి త్తం తన కుటుంబంతో నగరా నికి వలస వచ్చాడు. మేడ్చల్ జిల్లా ఆల్వాల్ పరిధిలోని సుచిత్రా ఎంఎన్‌రెడ్డినగర్ కాలనీలో భార్య ప్రియాంకా గయాన్, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటూ మియాపూర్ మధీనగూడలోని సందర్శిని ఎలైట్ హోటల్‌లో జనరల్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. కాగా దేబేందర్ గయాన్‌కు ఈ మధ్యే ప్రమోషన్ రాగా గతంలో ఇదే హోటల్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహించే వాడు. కేరళ రాష్ట్రం పాలక్కాడ్ పట్టణం దుర్గా నివాస్‌కు చెందిన రతీష్ నాయర్(42) ఉద్యోగం నిమిత్తం నగరానికి వచ్చి చందానగర్ వేముకుంటలో నివాసం ఉంటూ దేబేందర్ పనిచేస్తున్న మధీనగూడలోని సందర్శిని ఎలైట్ హోటల్‌లో మరో మేనేజర్‌గా పనిచేసేవాడు. ఒకే హోటల్‌లో పనిచేస్తున్న దేబేందర్, రతీష్‌ల మధ్య స్నేహం ఉండగా, హోటల్ జనరల్ మేనేజర్ ప్రమోషన్ విషయంలో ఇద్దరి మధ్య వివాదం చెలరేగింది. జనరల్ మేనేజర్ కోసం ఇద్దరు పోటీపడడంతో పనిచేస్తున్న క్రమంలో ఇద్దరి మధ్య వివాదాలు జరుగుతుండేవి. కాగా దేబేందర్ మంచి ప్రవర్తన, సందర్శిని యజమానితో దేబేందర్‌కు ఉన్న సాన్నిహిత్యంతో హోటల్ జరనల్ మేనేజర్‌గా దేబేందర్‌కు ప్రమోషన్ వచ్చింది. దీంతో దేబేందర్ మీద కోపం పెంచుకున్న రతీష్ తరచూ అతనితో గొడవ పెట్టుకునే వాడు. ఈ క్రమంలో రతీష్ పలుమార్లు హద్దులు మీరడంతో సందర్శిని యాజమాన్యం నెలన్నర క్రితం అతన్ని ఉద్యోగంలో నుంచి తొలగించింది. దీంతో తన ఉద్యోగం పోయేందుకు దేబేందర్ కారణమయ్యాడని కక్ష పెంచుకున్న రతీష్ ఎలాగైనా దేబేందర్‌ను హత్య చేసి ప్రతీకారం తీర్చుకోవాలని పథకం వేశాడు. ఇందులో భాగంగా కోల్‌కత్తా, బీహార్‌లకు వెళ్లి దేశవాళి ఫిస్తోలును కొనుగోలు చేశాడు. అనంతరం నగరానికి తిరిగి వచ్చి దేబేందర్‌ను హత్య చేసేందుకు రెక్కీ నిర్వహించాడు. దేబేందర్ రోజు ఏ సమయంలో హోటల్ నుంచి బయటకు వస్తున్నాడో గమనించి హత్యకు పథకం వేశాడు. ఈ క్రమంలో ఈనెల 23వ తేదీన రాత్రి తాను కొనుగోలు చేసిన ఫిస్తోలుతో సందర్శిని హోటల్ ముందు రతీష్ కాపు కాశాడు. రాత్రి 9.40 గంటల ప్రాంతంలో సందర్శిని హోటల్ బయట ఉన్న పార్కింగ్ ప్రదేశానికి వచ్చిన దేబేందర్ మీద 6 రౌండ్ల కాల్పులు జరిపి అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్ర గాయాలైన దేబేందర్‌ను స్థానికులు వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే దేబేందర్ మ ృతిచెందినట్లు డాక్టర్లు ద ృవీకరించారు. సంఘటనా స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు దేబేందర్ మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మాదాపూర్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో 6 ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. కాగా దేబేందర్ మీద కాల్పులు జరిపిన అనంతరం రతీష్ రాత్రి అంతా నగరంలోనే తలదాచుకొని గురువారం తెల్లవారు జామున కేరళ పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలో మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద మెట్రో రైల్ ఎక్కేందుకు వచ్చిన రతీష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన దేశవాళి ఫిస్తోలును స్వాధీనం చేసుకున్నారు. విచారణలో తన ప్రమోషన్‌ను అడ్డుకోవడంతో పాటు ఉద్యోగం కోల్పోయేందుకు కారణమయ్యాడనే కక్షతోనే దేబేందర్‌ను హత్య చేసినట్లు రతీష్ పోలీసులకు వెల్లడించాడు. దీంతో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కాగా మియాపూర్‌లో కాల్పుల ఘటన నగరంలో తీవ్ర కలకలం సృష్టించగా, గంటల వ్యవధిలోనే కేసును ఛేధించి, నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులను మాదాపూర్ డిసిపి అభినందించారు. సమావేశంలో ఎడిసిపి నంద్యాల నర్సింహారెడ్డి, ఎస్‌ఓటీ ఎడిసిపి నారాయణ, ఏసిపి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని పరిశీలిస్తున్న మాదాపూర్ డిసిపి

# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 24, ప్రభాతవార్త:** గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను ముషీరాబాద్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. సీఐ జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడలోని ఏవీ కళాశాలలో చదువుకుంటున్న ములకాల క్షీణిత్ (20), రిశ్వంత్ (19) లు, భోలక్‌పూర్ కు చెందిన మహ్మద్ బాబా షరీఫ్ (24) అక్రమంగా కావల్సిన వారికి గంజాయి విక్రయిస్తూ ఉండటంతో సమాచారం అందుకున్న ముషీరాబాద్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. 4.150 కేజీల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించారు.

# వ్యవసాయ అధికారుల అమెరికా పర్యటనకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందం అమెరికా పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు గురువారం దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 27వ తేదీ నుండి సెప్టెంబరు 3వ తేదీ వరకూ వ్యవసాయ బృందం అమెరికాలో పర్యటించనుంది. ఇందులో భాగంగా ఈ నెల 29 నుండి 31వ తేదీ వరకూ ఇల్లినాయిస్ రాష్ట్రంలో జరిగే ప్రతిష్టాత్మక ఫార్మ్ ప్రోగ్రెస్ షోకు హాజరు కానుంది. అలాగే అమెరికాలోని వ్యవసాయక ప్రాంతాలు లోవా, నార్త్ కరోలినా, వాషింగ్టన్ డీసీలో క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టనున్నారు.

# మహిళా సంక్షేమ శాఖలో డిప్యుటేషన్లు, పదోన్నతుల పందేరం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో డిప్యూటేషన్లు, పదోన్నతుల పందారం కొనసాగుతోంది. డిప్యూటేషన్ల వ్యవహారం కొంత మందికి ఆదాయ వనరుగా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కొత్త జోనల్ వ్యవస్థను 2018లో అమల్లోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా రెండు జోన్లను 7 జోన్లగా విభజించింది. ఒకటవ స్థాయి గెజిటెడ్ అధికారులు, అన్న విభాగాల్లోని 2వ స్థాయి గెజిటెడ్ అధికారుల పోస్టు మల్టీ జోన్ 1, మల్టీ జోనన 2 మరియు డిపార్ట్‌మెంట్ జిఒ 46 యొక్క ఫీడర్ కేటగిరీ నుండి డిప్యూటీ డైరక్టర్లుగా పదోన్నతులు అమలు చేసింది. అన్ని పదోన్నతులూ సీనియార్టీ కమ్ మెరిట్ ప్రాతిపదికన చేయాల్సి ఉంటుంది. అయితే మూడు నెలల క్రితం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో అమలు చేసిన పదోన్నతులు, డిప్యూటేషన్ల విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించలేదనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర సబార్టినేట్ నిబంధనలకు విరుద్ధంగా అర్హులు కాని వారికి సైతం పదోన్నతులు కల్పించినట్లు సంబంధిత శాఖ ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సమయంలో 8 మందికి డిప్యూటీ డైరక్టర్లుగా పదోన్నతి కల్పించారు. వీరందరికీ పదోన్నతులు కల్పించినా ఒకరిద్దరు జాయిన్ అయి లీవ్‌లో వెళ్లారు. మిగిలిన వారిలో చాలా మంది అప్పట్లో లీవ్ పెట్టి వెళ్లినట్లు చెబుతున్నారు. కొంత మంది అండర్ పోస్టుల్లో సొంత ప్రాంతాల్లో పనిచేయడానికి మక్కువ చూపుతున్నట్లు తెలుస్తోంది. అదే ఇటీవల కరీంనగర్ డిడిని సంగారెడ్డికి డిప్యూటేషన్లపై పంపినట్లు అంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 మంది సిడిపివోలు డిప్యూటేషన్లపై పనిచేస్తున్నట్లు సమాచారం. అలాగే రాష్ట్రంలోని దాదాపు మరో 35 మంది సూపర్‌వైజర్లు డిప్యూటేషన్ల మీద నల్లగొండ, సూర్యాపేట్, భూపాలపల్లి, వరంగల్, ఖమ్మం తదితర జిల్లాల్లో డిప్యూటేషన్లపై పనిచేస్తున్నట్లు తెలియవచ్చింది.



# అడుగడుగునా ఆహ్లాదం

### తెలంగాణకు హరితహారంతో ఎటు చూసినా పచ్చదనం

### 2015 నుంచి 288.48 కోట్ల మొక్కలు నాటారు

### 26న సిఎం కెసిఆర్ చేతుల మీదుగా 1.25 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** అస్తిత్వం కోసం ఆరాటపడిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పునర్నిర్మాణం దిశగా అభివృద్ధి సంక్షేమ రంగాలలో దేశానికి ఆదర్శంగా నిలిచింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి ప్రాధాన్యాత పెరిగింది. భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన చల్లని వాతావరణాన్ని, స్వచ్ఛమైన గాలి అందించేందుకు జీవ వైవిధ్యతను కాపాడుటకు 2015లోనే తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన హరితహారంతో పచ్చని చెట్లతో అడుగడుగునా ఆహ్లాదం పంచుతున్న ప్రాంతాలుగా తెలంగాణ పల్లెలు, పట్టణాలు ఆవిర్భవించాయి. తెలంగాణకు హరితహారం కింద 2015 నుంచి ఇప్పటి వరకు రూ.11,095 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 288.48కోట్ల మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రపంచంలో చేపట్టిన పెద్ద మానవ ప్రయత్నాల్లో మూడవదిగా హరితహారం గుర్తింపు పొందింది. హరితహారం కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ప్రజలను ప్రజాప్రతినిదులను భాగస్వాములను చేస్తుంది. ఆయా ప్రాంతాలు, నేలల స్వభావానికి అనువైన ప్రజలు కోరుకునే రఖాల మొక్కలను సరఫరా చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 14,864 నర్సరీలను ఏర్పాటు చేశారు. నర్సరీలలో ఈ సంవత్సరం 30.29కోట్ల మొక్కలను పెంచారు. ఈ సీజన్‌లో 19.29 కోట్ల మొక్కలను నాటనున్నారు. అందులో భాగంగా ఈనెల 26న మంచిరేవుల టెక్ ఫారెస్టు పార్కులో చేపట్టే 1.25కోట్ల మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. తెలంగాణాకు హరితహారంతో 2015 నుంచి ఇప్పటి వరకు దాదాపు ఎనిమిది శాతం గ్రీన్ కవర్ పెరిగింది. అటవీ పునరుద్ధరణ ప్రక్రియలో భాగంగా2.03 లక్షల ఎకరాలలో బ్లాక్ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటారు. 13.44 లక్షల ఎకరాలలో క్షిణించి అటవీ ప్రాంతం పునరుద్ధబడింది.చీడపీడల నుంచి రక్షించేందుకు 55కోట్ల చెట్లు, మొక్కలను రూట్ స్టో ట్రీట్‌మెంట్ చేశారు. అదేవిధంగా అడవుల సంరక్షణ చర్యలలో భాగంగా అటవీ ప్రాంతాల చుట్టూ 10,980 కిలోమీటర్ల పొడవు కందకాలు తవ్వడంతో పాటు ఫారెస్టు ఫైర్ లైన్‌లు ఏర్పాటు చేశారు. రహదారి ఎవెనూన ప్లాంటేషన్లు 100690 కిలోమీటర్లు. మల్టీ లెవల్ రహదారి ప్లాంటేషన్లు 20,828 కిలోమీటర్లు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నర్సరీలు 14,864.ఈ యేడాది నర్సరీలలో పెంచిన మొక్కలు 30.29కోట్లు. ప్రస్తుత సీజన్‌లో నాటే మొక్కల లక్ష్యం 19.29కోట్లు. పల్లె ప్రకృతి వనాలు 19,472. బృహత్ పల్లె ప్రకృతి వనాలు 2077. 164 హరిత వనాల ద్వారా 1.71లక్షల ఎకరాల విస్తీర్ణంలో పెంచుతున్న మొక్కల సంఖ్య 1.16కోట్లు. హెచ్ఎండిఎ పరిధిలో 1.6లక్షల ఎకరాల్లో 188 ఫారెస్టు బ్లాకుల అభివృద్ధి. అత్యధిక జీవ వైవిధ్యం గల నగరంగా హైదరాబాద్ నగరంగా గుర్తింపు పొందింది.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No: 40/2023-24/SE(W-II)/EE-IV/DB/Dt.23-08-2023
Number of works - 7, Value of works Rs.943.84 Lakhs
Tender Opening Dt.24-08-2023, Closing Date 28-08-2023
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-IV Cell No.8187897572.
for Commissioner

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ మేడ్చల్ సర్కిల్
టెండర్ ప్రకటన నం: 06/2023-24
Tsp No.16/23-24, Ext-II-Tsp No.21/23-24, Ext-I-Tsp No.30/23-24, Ext-I-Tsp No.31/23-24, Tsp No.34/23-24 to 45/23-24 ... తదుపరి వివరాలకు www.tssouthernpower.com దర్శించండి.
DIPR.No.5780-PP/CL/Advt/1/2023-24, తేది: 24.08.2023 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్, మేడ్చల్

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA చట్టం 2008 యొక్క విభాగం 15(3) క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో.నం. 9569/Plg.I(1)/2022-23, తేది: 26.07.2023)
HMDA చట్టం 2008 (2008 యొక్క చట్టం నం.8) యొక్క సెక్షన్ 15 యొక్క ఉప విభాగం (1) యందు ... G.O.Ms.No.33, MA & UD తేది: 24.01.2013 ... http://gazette.telangana.gov.in/ మరియు http://hmda.gov.in/ ... (15) రోజులలోపుగా దాఖలు చేయవచ్చును.
సం/-. మెట్రోపాలిటన్ కమిషనర్ తరఫున, HMDA.
DIPR No.5748-PP/CL/Advt/1/2023-24 తేది: 24.08.2023


మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

-లాస్కీ

# నిరాశానిస్పృహల్లో యువజనం!

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటపట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశం లో కోట్లాది మంది యువతీయువకులు నిరాశా నిస్పృహల తో నీరసించిపోతున్నారనేది పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సహాన్ని నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. కానీ ఆవైపు త్రికరణశుద్ధిగా అడుగులు వేయడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గూర్చే ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మధనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించినవేగంతో శాస్త్ర,సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందని నేతలు ఒకపక్క వక్కాణిస్తూనే ఉన్నారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉంది. కాగితాలపై కలాల విన్యాసాలతో సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా యువజనులందరూ కృషిచేస్తేనే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందనే విషయం కూడా తెలియంది కాదు. ఇందుకోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు. అయినా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. మరొకపక్క మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో మాటలు చెప్తున్నారే తప్ప చేతల్లో చూపలేకపోతున్నారు. దేశంలో అధికశాతం మంది చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో హోంగార్డు, పోలీసు ఉద్యోగాలకు వెళ్తున్నారు. ఒకరిద్దరు కాదు వందల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజరయ్యేందుకు శిక్షణ పొందుతున్నారు. ఇప్పటికీ కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులు పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు కూడా తమ చదువులకు సంబంధంలేని ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. దళారుల చేతుల్లో మోసపోయినవారు ఎందరో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికే ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. అందుకే ప్రభుత్వ ఉద్యోగాలు వందల సంఖ్యలో ఉంటే లక్షల సంఖ్యలో పోటీపడుతున్నారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయం లేకుండా ఈ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తున్నా కొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు బయటకు వెళ్లిపోతున్నాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలకు సంబంధించి కొన్ని ప్రశ్నాపత్రాలు బయటకు వెళ్లడం, కోట్లాది రూపాయల వ్యాపారం జరగడం తెలిసిందే. ఇందులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులే ఈ దారుణానికి ఒడిగట్టడం దురదృష్టకరం. పోలీసు అధికారుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దాదాపు వంద మందిని ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదో ఒకరూపంలో ఎక్కడో ఒకచోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అయితే లక్షలాది మంది ఉపాధి దొరక్క రోడ్లమీదనే ఉంటే ఒక లక్ష ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రాన సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకవు. ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు జీవనోపాధి కోసం కళ్లుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యమయ్యే పనికాదు. అలా కోరుకోవడం కూడా ఏమాత్రం సమంజసంకాదు. యువత భవిష్యత్ గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలు ఆచరణలో మొండిచెయ్యి చూపుతున్నారు. దేశవ్యాప్తంగా వేలాదికోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో నిరుత్సాహం రోజురోజుకు పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన యువతీయువకులు కూడా నిరాశానిస్పృహల్లో మునిగి తేలుతున్నారు. దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలోఉన్న యువతపరిస్థితి మరింత దారుణంగా ఉంది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధిదొరక్కపోయినా కనీసం జీవించేందుకు అవసరమైన కనీససంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర,రాష్ట్రాల పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. కనీసం యువతీయువకుల సంక్షేమ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాలు, ఉద్యోగాల నియామకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి,అవకతవకలకు అవకాశంలేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని వ్యవహరించగలిగితే కొంతమేరకైనా లక్ష్యం సాధించే అవకాశాలున్నాయి.

జరిగిన దానికై వెనక్కి చూడక, జరగబోయే దానికై ముందుకు నడువు.




మాసినా

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే దానిని సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### చంద్రయాన్-3 విజయం

**చంద్రయాన్-3** విజయవంతం కావడం భారతీయుల అందరికీ గర్వకారణం. ప్రపంచ దేశాల్లో చంద్రుని దక్షిణ భాగంలో కాలు మోపిన మొదటి దేశంగా భారత్ చరిత్రలో నిలిచిపోతుంది. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై సాఫీగా చేరిన క్షణాలు మరపురానివి. ఎంతో క్లిష్టమైన ఈ ప్రక్రియను, తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా సాధించిన ఇస్రోశాస్త్రవేత్తలకు అభినందనలు. వైజ్ఞానిక రంగంలో అగ్రగామిగా నిరూపించిన చంద్రయాన్-3 భారత్‌శక్తివంతమైన దేశంగా బలపడడానికి ముందడుగు. ఈ మధ్యనే రష్యా ఇలాంటి ఆపరేషన్‌లో వైఫల్యం చెందడం ఇదెంత క్లిష్టమైన విజయమో తెలియచెప్పే సందర్భం. ఇది భారత్‌కు పండుగ రోజు.

-డా.డి.వి.జి.శంకరావు, పార్వతీపురం

### శుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

**రాష్ట్ర ప్రభుత్వం** ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడిపరిసరాల పరిశుభ్ర తను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్య నిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితు ల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

### రీడర్ అలవెన్స్

**అంధులైన** ఉపాధ్యాయులు మోడల్ స్కూల్, గురుకులాలలో, జూనియర్ కళాశాలలో బోధించే వారికి తప్పనిసరిగా వారికి ఇచ్చే నెలసరి వేతనంతోపాటుగా రీడర్ అలవెన్స్ కూడా ప్రతి నెల మంజూరు చేయాలి. వారు చదవడానికి, రాయ డానికి, బోధించడానికి డ్రాయింగ్స్, పటాలు బోర్డుపై గీయడానికి కంప్యూటర్ చూడడానికి, చిన్న అక్షరాలను చదవడానికి చాలా ఇబ్బందులు పడుతుంటారు. వారికి సహాయం చేసే విధంగా రీడర్ అలవెన్స్ తప్పనిసరిగా మంజూరు చేయాలి..

-రాపాక రవీందర్, జనగాం

### సమస్యను పరిష్కరించండి

**డబుల్** ఇంజన్‌సర్కార్ అని చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మణిపూర్‌లో నాలుగు నెలలుగా కొనసాగుతున్న హింసాకాండను నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో వివిధ తెగల మధ్య విపరీత వైషమ్యాలు ఏర్పడి ఒకరినొకరు హింసకు ప్రేరేపించుకోవడం వలన దీర్ఘకాలంగా ఆ రాష్ట్రంలో రావణకాష్టం రగులుతోంది. అధిక సంఖ్యాకుల తెగ మైతీకు చెందిన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వం సమస్య పరిష్కారంలో చేతులెత్తేసింది. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ హింసకు కారణాలు కనుగొనడానికి, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి కారణాలు చెప్పడానికి అజయ్‌లాంబ నేతృత్వంలో కమిషన్ వేసి కాలయాపన చేస్తోంది. దీంతో మణిపూర్‌లో అల్లర్లు, ఆందోళనలు జరిగి మరెంత మంది అమాయకులు చనిపోతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మణిపూర్ సంక్షోభ నివారణ కోసం రాష్ట్రాన్ని కొద్ది నెలలు రాష్ట్రపతిపాలనలో ఉంచాలి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

### ఎంతటి వారినైనా

**వేగంగా** పరిగెత్తడంలో తనని మించిన వారెవరు లేరనే గర్వంతో కుందేలు మెల్లిగా నడిచే తాబేలు వద్దకి వెళ్లి ఇక్కడి నుంచి ఆ చెరువు ఒడ్డుదాకా నడుద్దామని ఎవరు ముందు ఆ ఒడ్డు వద్దకు చేరుకుంటారో వారే విజేతలని తాబేలుని పందేనికి పిలుస్తుంది. పందేంలో తాబేలే గెలుస్తుంది. వేటగాడి వలలో చిక్కుకున్న పావురాలన్నీ ఉపాయంపన్ని కూడబలుక్కుని ఒక్కసారిగా వలతో సహా పైకెగరతాయి. అన్ని ఒక్కటై ఆలోచించుకుని వేటగాని బారినుంచి తప్పించుకుంటాయి. బుద్ధిబలం ఉపయోగిస్తే బలమైన శత్రువుని సైతం బోల్తా కొట్టించవచ్చు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చు. విజేతలు కావచ్చు. అలాగే ఐకమత్యంతో కూడా పైవన్ని సాధించవచ్చు.

-మిథునం, హైదరాబాద్

### పరిశోధనలు అభివృద్ధి చేయాలి

**భారతదేశం** శాస్త్రసాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుంది. అదే తరహాలో ఆర్థికరంగంలో సామాజిక రంగంలో కూడా పరిశోధనలు జరగవలసిన అవసరం ఉంది. భారతదేశ సమగ్ర అభివృద్ధికి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాల్సి ఉంటుంది. దేశంలోని యూనివర్సిటీల్లో వివిధ విభాగాల్లో పరిశోధనల్లోనూ అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పాత క్రిమినల్ చట్టాలు, కొత్త ముస్తాబులు!

**నేరాలను శాస్త్రీ యపరిశోధన ద్వారానే డిటెక్ట్ చేస్తున్న సమయం ఇది. అందుకే పోలీసులు ఇమేజిని చట్టంలోని మార్పు ద్వారా పెంచే సందర్భాన్ని పోగొట్టుకోకూడదేమో. ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి ఐపిసి, సిఆర్ పిసి, ఎవిడెన్స్ యాక్టులను దేశకాల పరిస్థితులను బట్టి సవరించుకోవడం, మార్పులు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కేంద్ర ప్రభుత్వ చొరవను అభినందించక తప్పదు. అయితే క్షేత్రస్థాయిలోని మార్పులను పరిగణనలోకి తీసుకొని చట్టాల మార్పులు, కూర్పులు, చేర్పులు చేయాల్సిన అవశ్యకతను పార్లమెంటరీ కమిటీ గుర్తించి తగు సూచనలు ఇస్తే మరింత బాగుంటుంది.**



రావులపాటి సీతారాంరావు

దేశ సమగ్రత చెక్కుచెదరని రీతిలో ఉండేందుకు విజ్ఞులు కొన్ని విషయాలను పూర్తిగా ఆకళింపుచేసుకొని ప్రభుత్వ దృష్టికి ప్రజాభిప్రాయాన్ని అవసరమనిపిస్తే తీసుకొని రావాల్సిన అవశ్యకత ఉంది. అనేక కారణాల వల్ల ప్రభుత్వాలు కేవలం రాజకీయ పరిణామాలనే దృష్టిలో పెట్టుకొని, తాము చేస్తున్న పనులు అన్నీ సవ్యంగానే ఉన్నాయన్న ధీమాతో ఉండే అవకాశం ఉంది. ఈ మధ్య మీడియా కూడా కొన్ని కారణాల వల్ల సున్నితమైన విషయాలను ప్రభుత్వాల దృష్టికి తేవటం లేదు. విపక్షాలు కూడా రాజకీయ కోణంలోనే ప్రభుత్వాలు చేసే పనులన్నీ తప్పు అనే విధంగా విమర్శలు గుప్పించటమే తన కర్తవ్యంగా భావిస్తున్నారు. అందుకనే ప్రభుత్వ చర్యలు, పనితీరు ప్రజల శ్రేయస్సును, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తున్నవా లేవా, అవసరమైతే దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి సూచనలు ఇవ్వతగునా లేదా అన్నది మేధావులు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ మధ్యనే క్రిమినల్ చట్టాల్లో (ఐ.పి.సి, సిఆర్‌పిసి, ఎవిడెన్సు యాక్టు) కొన్ని సవరణలు ప్రభుత్వం తలపెట్టి, పార్లమెంటులో ప్రవేశపెట్టిన తరువాత పార్లమెంటరీ కమిటీకి పంపటం జరిగింది. ఇది సరైన సమయం. కమిటీ దృష్టికి ప్రజాభిప్రాయాన్ని మీడియా ద్వారానో, మరో సరైన మార్గంలోనో తీసుకొని వెళ్లగలిగితే సవరణలు అవసరమైతే, ప్రతిపాదించే అవకాశం కమిటీ తీసుకోగలుగుతుంది. క్రిమినల్ చట్టాల పేర్లు మార్చడం అనవసరం అని చాలా మంది భావన. హిందీ పేర్లు కూడా అలవాటు కావాలంటే చాలా సమయం పడుతుంది. చట్టాలను కుదించటమో, పేర్లు మార్చటమో చేస్తే ఏ ఉపయోగం ప్రజలకు కలుగుతుందని ఆలోచిస్తే జవాబు చెప్పటం కష్టం. రాజ్యాంగ నిర్మాతలు ఏ భాషను రాజ్యాంగ నిర్మాణంలోనూ, చట్టాలకూ వాడాలని అప్పుడే విస్తృతంగా చర్చించారు. ఇంగ్లీషు అధికార భాష అవటం వల్ల ఆ భాషే సముచితం అని భావించారు. ఇంగ్లీషు అన్ని రాష్ట్రాల్లో అధికార భాషగా ఉన్నంత కాలం చట్టాలు ఇంగ్లీషు భాషలోనే ఉండాలనుకున్నారు. అనుభవం వల్ల అదే సమంజసమనుకోక తప్పదు. అనవసరంగా సౌత్ ఇండియా, నార్త్ ఇండియా, భౌగోళిక సరిహద్దులు ఎవరి ఆలోచనల్లోకి రావు. ఇలాంటివి తలపెట్టేనే భాషోద్యమాలు బయటకు వచ్చే ప్రమాదం ఉంది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ప్రాణం పోసుకోవడం, హిందీని జాతీయ భాషగా కొన్ని రాష్ట్రాలు అంగీకరించకపోవడం వల్లనే అన్న సంగతి మర్చిపోకూడదు. కోర్టులలో వాడే భాషఇంగ్లీషు. హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీలు తరచుగా ఇతర రాష్ట్రాల్లోకి ట్రాన్సవర్ అవటం చూస్తూనే ఉన్నాం. సమస్య పరిష్కారానికి భాష చాలా ముఖ్యం. ఈ విషయంతోపాటు లాయర్లు, లిటిగెంట్లు, న్యాయమూర్తులూ ఈ మార్పులతో కొన్నేళ్లు తికమకపడక తప్పదు. న్యాయపాలన కోసం శ్రమించేవారూ, న్యాయ పోరాటం చేసేవారు, న్యాయం విడమర్చేవారు, పాలకులూ, ప్రజలూ ఈ మార్పును సమగ్రంగా తెలుసుకొని ఉంటే మంచిది. అన్ని





సెక్షన్లలో మార్పులు, కుదింపులు చేయడం జరిగింది. ఐపిసి 302 అంటే అందరికీ హత్యకు సంబంధించిన నేరం అని తెలుసు. బి.యన్.యస్ ( భారతీయ న్యాయ సంహిత) 99 అంటే 302 బదులు ఇ99 వచ్చింది అని గుర్తుంచుకోవడానికి సమయం పడుతుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్- చట్టంగా వచ్చినప్పుడు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి.యన్.యస్.యస్)గా మార్పు చెందుతుంది. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (భారతీయ సాక్ష్య) బి.యస్‌గా పిలవబడుతుంది. దేశద్రోహ చట్టం రద్దు అయిందని కొంత మంది సంబరపడవచ్చు కానీ 150 సెక్షన్‌గా మార్పుచెంది మరింత కఠినతరం చేయబడిందని విశ్లేషకులు సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. ఇప్పుడే సమగ్రంగా ఈ క్రిమినల్ యాక్ట్ మార్పులను గురించి విశ్లేషణ చేయడం సమంజసం కాదు. చట్టాలు అయిన తర్వాతనే మనకు మార్పులు, సవరణలు, కుదింపులు తెలుస్తాయి. కొండను తవ్వి ఎలుకను పట్టారు అని కొందరు విమర్శించడం కూడా తగదు. సమగ్రంగా తెలిసీ తెలియనప్పుడు మార్పుల సమీక్ష చేయడం తొందరపాటు చర్యే అవుతుంది. పోలీసుల పనికి సంబంధించి ఈ బిల్లులో మార్పులు చాలా వచ్చాయని అంటున్నారు. సెర్చెస్, వీడియోలు తీయడం (నేర స్థలాలలో) మంచి మార్పుగా భావించాలి. అదేవిధంగా దేశంలో ఎక్కడి నుంచైనా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం కూడా హర్షిందగ్గ పరిణామం. నేర స్థలాల్లో ఫోరెన్సిక్ బృందాలను విస్తృతంగా వాటం, సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్‌కు సహాయపడుతుంది. ఆ మార్పు కూడా స్వాగతించాలి. సామాజిక శిక్షలు (జైళ్లకు పంపటం, పెనాల్టీలు విధించడం బదులుగా) చిన్న చిన్న నేరాలు చేసేవారిలో పరివర్తనకు దోహదం చేస్తుంది. ఆ విధమైన మార్పు శిక్షాస్మృతిలో వచ్చిందని ఈ కొత్త మార్పులను అధ్యయనం చేసేవారు చెబుతున్నారు. ఉగ్రవాదాన్ని మూకహత్యలను ఈ కొత్త చట్టంలో నిర్వచించటం జరిగింది. అదే విధంగా ఎఫ్.ఐ.ఆర్ నుంచి కేసు డైరీలు, చార్జి షీట్లు, న్యాయ నిర్ణయాలు అన్ని కేసులలో డిజిటలైజ్ చేయడం కూడా మంచి పరిణామం. నేర పరిశోధనకు ఈ రికార్డులు పనికి వస్తాయి. పోలీసు శిక్షణతోపాటు వారిని ప్రజలకు మరింత దగ్గరగా చేర్చే మార్పులు ఈ బిల్లులలో సంభవిస్తే శుభపరిణామంగా భావించాలి.ఇతరదేశాలలో ప్రజలు పోలీసులను నమ్ముతారు. మన దేశంలో పోలీసుల ముందు నిందితులు, నేరాలను ఒప్పుకుంటే కోర్టులలో ఆ ఒప్పుదలను ఎడ్మిట్ చేయరు. నేరాలను ఆసాంతం పరిశోధించే పోలీసులను అందుకే ప్రజలు నమ్మటం రోజురోజుకూ తక్కువ అవుతున్నది. బ్రిటిష్ వారు అప్పటి పోలీసులను అనేక కారణాల వల్ల నమ్మలేదు. ఇప్పుడు మన పోలీసులను మనం చట్టపరిధిలో నమ్మగలిగితే నైతికంగా వారు పెరిగేఅవకాశం ఉంది. నేరస్తులను రిఫార్మ్ చేయాలని మనం అనుకుంటున్నప్పుడుపోలీసు వ్యవస్థను కూడా రిఫార్మ్ చేయాలనుకుంటే వారిపట్ల వారికి సద్భావన కలిగే విధంగా చట్టాల్లో మార్పుతెస్తే బాగుంటుందేమో! 'నా ముందు నిందితుడు ఇచ్చే సాక్ష్యం కోర్టులలో పనికిరాదు అనుకున్నప్పుడు నాకున్న విలువ ఏపాటిది? అన్న తక్కువ భావన నుంచి పోలీసును విముక్తుడిని చేయగలిగితే సమాజానికి మరింత ప్రయోజనకారిగా పోలీసు మారే అవకాశం ఉంది. నేరాలను శాస్త్రీయపరిశోధన ద్వారానే డిటెక్ట్ చేస్తున్న సమయం ఇది. అందుకే పోలీసులు ఇమేజిని చట్టంలోని మార్పు ద్వారా పెంచే సందర్భాన్ని పోగొట్టుకోకూడదేమో. ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి ఐపిసి, సిఆర్ పిసి, ఎవిడెన్స్ యాక్టులను దేశకాల పరిస్థితులను బట్టి సవరించుకోవడం, మార్పులు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కేంద్ర ప్రభుత్వ చొరవను అభినందించక తప్పదు. అయితే క్షేత్రస్థాయిలోని మార్పులను పరిగణనలోకి తీసుకొని చట్టాల మార్పులు, కూర్పులు, చేర్పులు చేయాల్సిన అవశ్యకతను పార్లమెంటరీ కమిటీ గుర్తించి తగు సూచనలు ఇస్తే మరింత బాగుంటుంది. ●

# చట్టసభల్లో బిసిలకు న్యాయం జరిగేనా?

బూర్గుపల్లి కృష్ణ యాదవ్

రాష్ట్రంలో ఎన్నికల వేడితోపాటు బిసిలకు అధిక శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ కూడా మొదలైంది. అధికార బిఆర్‌ఎస్ పార్టీలో చాపకింద నీరులా వాదం బుసకొడుతున్నా తమ ప్రతిపాదనను కెసిఆర్ ముందర పెట్టడానికి సాహసం చేయలేకపోతున్నారు. 115 నియోజకవర్గాల్లో మొదటి లిస్టు ప్రకటించిన బిఆర్‌ఎస్ పార్టీ, బిసిలకు గతంలోని 22 స్థానాలకు పరిమితం చేశారు. కొత్తగా బిసిలకు అవకాశాలు కల్పించిందిఏమీ లేదు. ప్రజాకర్షక పథకాలతో బిసిల ఓట్లు దండుకొని తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సృష్టించాలని తహతహలాడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కమిటీకి బిసి నినాదం గుసగుసలు గుచ్చుకుంటుంది. అందుకే కాబోలు కాంగ్రెస్ పార్టీరాష్ట్ర కమిటీ బిసిలకు 34 స్థానాలు కేటాయిస్తామని హామీ ఇస్తున్నది. మరోపక్క బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులు మాకు 50 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా బిసిల ఓట్లే లక్ష్యంగా దేశ జనగణనలో బిసి కులాల గణనకు మేము అనుకూలమని, అధికారంలోకి వస్తే హామీని అమలుపరుస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించే అవకాశం కనిపిస్తోందని కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను తవ్వి చూస్తే బిసిలకు న్యాయం చేస్తారని నమ్మే పరిస్థితి అయితే సంపూర్ణంగా లేదు. నిరంతరం బహుజనవాదం వినిపిస్తున్న బిఎస్పీ, పార్టీ బిసిలకు 70 స్థానాలు కేటాయిస్తామని సంవత్సర కాలంగా ఆ పార్టీ






నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో ప్రకటిస్తున్నా ఆ పార్టీ రాష్ట్ర అధిష్ఠానం రాజకీయంగా బలంగా లేకపోవడంతో రాజకీయ అభద్రతాభావంలో బిసిలు ఆ పార్టీవైపు కన్నెత్తి చూడడం లేదు. రోజురోజుకు రాష్ట్రంలో బిసి ఉద్యమం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. బిసి వ్యతిరేకతను నింపుకున్న బిజెపి పార్టీ మాత్రం బిసిల ఓట్లకోసం ఆరాటపడుతున్నది తప్పవచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిసిలకు ఎన్నిసీట్లు కేటాయిస్తారో ప్రకటించడంలేదు. బిసిలు పోటీచేసే దగ్గర అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యర్థులుగా బిసిలకు అవకాశం కల్పించాలని పెట్టుబడిదారులను, అగ్రకుల నాయకులను పోటీగా బరిలోకి దింపితే తగిన గుణపాఠం చెబుతామని బిసి ఉద్యమనాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులను హెచ్చరిస్తున్నారు. వచ్చే శాసనసభ సాధారణ ఎన్నికలలో అన్నిరాజకీయ పార్టీలు సామాజిక న్యాయస్ఫూర్తితో జనాభా నిష్పత్తిన అసెంబ్లీ స్థానాలు కేటాయించి నామినేటెడ్ పదవులలో కూడా సమాన అవకాశాలు కల్పించిన రాజకీయ పార్టీకే మద్దతు ఉంటుందని బిసిలు స్పష్టం చేస్తున్నారు.అగ్రకుల రాజకీయ పార్టీల జెండాలు మోసిమోసి అలసిపోయిన బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులలో ఈ మధ్యకాలంలో మార్పుస్పష్టంగా కనిపిస్తున్నది. ఎవరికి వారేయమునా తీరే అన్న చందంగా కాకుండా అందరూ ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకొని పట్టుదలతో ఏకాతాటిపై నడుస్తే 2028లో అధికారం చేపట్టం ఖాయం. వివిధ రాజకీయ పార్టీలలో కార్యకర్తలుగా, ఓటర్లుగా విడివిడిగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలందరూ ఏకం అవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ●

# యుజిసి నూతన విధానాలు ఉన్నత విద్యకు ఎంతో మేలు!

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

విశ్వవిద్యాలయ నిధుల సంఘం (యూజిసి) న్యూఢిల్లీ, దేశంలోని యూనివర్సిటీలు, కాలేజీలని నియంత్రణ, నిధులు, పర్యవేక్షణ చేసే అత్యున్నత జాతీయ సంస్థ. నూతన విద్యావిధానం 2020 ప్రకారం దేశంలో నూతన విద్యా సంస్కరణలకు అనుగుణంగా నేడు విశ్వవిద్యాలయ నిధుల సంఘం పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుని దేశంలో పలు జాతీయ సంస్థలు, యూనివర్సిటీలకు మార్గదర్శిగా పనిచేస్తుంది.ఇటీవలయూజిసి పలు నిర్ణయాలు తీసుకొని అమలు చేయమని విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. యూజిసి ప్రవేశపెట్టిన పలు విధానాలు ఉత్సహ్, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, ఈ-సమాధాన్ లాంటి ఈ-గవర్నెన్స్ నూతన పద్ధతులు కాకుండా ఇతర సంస్కరణలు అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు, విద్యార్థులకు సులభంగా, సరళంగా,సౌకర్యంగా ఉన్నాయి. ఉన్నత విద్యలో పరివర్తన వ్యూహాలు పలు చర్యలను చేపట్టడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఉత్సహ్ అనే పోర్టల్‌ను అభివృద్ధి చేసింది. ఈ పోర్టల్ జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు అంతటా దాని వ్యూహాత్మక కార్యక్రమాల అమలును సమర్థవంతంగా ట్రాక్ చేస్తుంది. వాటికి మద్దతు ఇస్తుంది. ఈ పోర్టల్ ఉన్నత విద్యలో గుణాత్మక సంస్కరణల కోసం యూజిసి కార్యక్రమాల గురించి వివరణాత్మక సమాచారాన్ని అందిస్తుంది. జాతీయ విద్యావిధానం 2020,పరిశ్రమల,ఆర్థిక వ్యవస్థ అవసరాలను తీర్చడానికి నైపుణ్యం- ఆధారిత విద్యపై దృష్టి సారించడం ద్వారా ఉన్నత విద్యను మార్చడానికి ప్రయత్నిస్తుంది. జాతీయ విద్యావిధానం సాధారణ విద్యతో వృత్తి విద్యను సమగ్రపరచాలని, ఉన్నత విద్యా సంస్థల్లో పరిశ్రమ- అకాడెమియా సహకారాన్ని బలోపేతం చేయాలని కూడా సిఫార్సు చేస్తుంది. ఈ దిశగా 'ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్' అనే కొత్త కేటగిరీ పొజిషన్ల ద్వారా పరిశ్రమల, ఇతర వృత్తిపరమైన నైపుణ్యాన్ని విద్యాసంస్థల్లోకి తీసుకురావడానికి, నేడు కొత్త చొరవ తీసుకుంది. ఇది వాస్తవ ప్రపంచ అభ్యాసాలను, అనుభవాలను తరగతి గదుల్లోకి తీసుకువెళ్లడానికి, ఉన్నత విద్యాసంస్థలలో అధ్యాపక వనరులను పెంపొందించడానికి సహాయపడుతుంది. ప్రతిగా సంబంధిత నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ల నుండి పరిశ్రమలు, సమాజం రెండు ప్రయోజనం పొందుతాయి. నిర్ణీత కాలవ్యవధిలో పలు రంగాలలో కృషి చేసిన వారి సేవలు వినియోగించుకోవడం వల్ల విద్యార్థులు, పరిశ్రమలు ఇతర వృత్తులలో ప్రావీణ్యం సాధిస్తారు. దీనివల్ల ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. కానీ యూనివర్సిటీలో ఆయా రంగాల్లో నిపుణులను జాగ్రత్తగా ఎంపిక చేయాలి. అప్పుడే సత్ఫలితాలు వస్తాయి. నేడు దేశంలో కొన్ని వివిధ జాతీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో ఉదాహరణకు ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవల మైనింగ్ విభాగంలో ఇద్దరు సింగరేణి ఉద్యోగులు ప్రొఫెసర్లుగా నియమించబడ్డారు. వివిధ వాటాదారుల (విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది) సమస్యలు, ఆందోళనలను పరిష్కరించడానికి యూజిసి వివిధయంత్రాంగాలను తీసుకొని వచ్చింది. సింగిల్ విండో సిస్టమ్ అందుబాటులో లేనందున వాటాదారులు వివిధ చోట్ల అనేక ఫిర్యాదులు చేస్తున్నారు. దాని కారణంగా పరిష్కార యంత్రాంగాలు నెమ్మదిగా ఉన్నాయి. ఇది వాటాదారులకు మరింత ఆందోళన కలిస్తుంది. ఇన్‌స్టిట్యూషనల్ ఎంటిటీ గ్రీవెన్స్‌ల పరిష్కారం ఎల్లప్పుడూ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఉంది. కాబట్టి 'ఇ-సమాధాన్ ఆన్‌లైన్ గ్రీవెన్స్ రిజిస్టరింగ్, మానిటరింగ్ సిస్టమ్‌తో ముందుకు వచ్చింది. ఇది ఫిర్యాదులు, ఫీడ్‌బ్యాక్, ప్రశ్నలను






గుర్తించి దరఖాస్తు చేసుకోవడానికి వాటాదారులకు ఉండే ఒక డిజిటల్ ప్లాట్‌ఫారమ్. ఈ ప్లాట్‌ఫారమ్ ఫిర్యాదుల పరిష్కారానికి కాలపరిమితి గల యంత్రాంగాన్ని నిర్ధారిస్తుంది. దీనివల్ల దేశంలోని పలు విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను వాటి పరిష్కారానికి మార్గాలను పరిష్కరించే విధంగా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇటువంటి జాతీయ పోర్టల్‌ద్వారా దేశంలోని విద్యాసంస్థల్లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని యుజిసి పేర్కొంది. దేశంలోని పలు జాతీయ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అధ్యాపక నియామకాలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఆన్‌లైన్‌పోర్టల్ 'సి.యుచయాన్'ని ఇటీవల యూజిసి ప్రారంభించింది. ఈ కామన్ ఆన్‌లైన్ పోర్టల్‌ద్వారా దేశంలోని అన్ని కేంద్ర,విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ఖాళీలకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ విధానంలో త్వరగా నియామకాలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడంలో, పారదర్శకతకు సంబంధించిన అంశాలలో ఆశావాహులకు మరింత సులభంగా ఉండడానికి ఈపోర్టల్ దోహదపడుతుంది. జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఎబిసి) దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో ఒక ప్రోగ్రామ్ నుండి తగిన 'క్రెడిట్ ట్రాన్స్‌ఫర్' మెకానిజంతో చదువుకునే స్వేచ్ఛతో విద్యార్థుల అకడమిక్ మొబిలిటీని సులభతరం చేయడానికి ఉద్దేశించబడింది. ఇది డిగ్రీ /డిప్లొ మా/పి.జి-డిప్లొమా మొదలైన డిగ్రీలు సాధించడానికిదారితీస్తుంది. 'ఎబిసి' రిజిస్టర్డ్ సంస్థలు అందించే క్రెడిట్‌లను విద్యార్థుల ఖాతాల్లో జమచేస్తుంది. అకడమిక్ బ్యాంక్ క్రెడిట్‌లు విద్యార్థి నుండి నేరుగా కాకుండా సంస్థల నుండి మాత్రమే భాగస్వామ్యం చేయబడతాయి. ఎబిసి ద్వారా నిల్వ,ధ్రువీకరణ కోసం అధీకృత సంస్థ సమర్పించిన క్రెడిట్‌లు మాత్రమే ఆమోదించబడతాయి. ఈ విధానంలో క్రెడిట్‌ల సమగ్రతను ఉంచడానికి, వాటిని నిర్వహించడానికి విద్యాసంస్థలను అనుమతిస్తుంది.అలాగే విద్యార్థి క్రెడిట్‌ల ప్రామాణికత, గోప్యతను కాపాడుతుంది. ఎబిసి విద్యార్థులకు బహుళ ప్రవేశం, బహుళ నిష్క్రమణలను అనుమతిస్తుంది. అంటే వివిధ దశల్లో ఒక కోర్సు నుండి ఎగ్జిట్‌కావొచ్చు.నచ్చినప్పుడు దానిని పూర్తి చేయవచ్చు. పాఠ్యప్రణాళిక రూపకల్పన, అభివృద్ధికి మరింత సౌకర్యవంతమైన విధానాన్ని రూపొందించడంలో సహాయపడుతుంది. భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేసేలా పలు మార్గదర్శకాలు యూజిసి విడుదల చేసింది.విదేశీ యూనివర్సిటీల ఏర్పాటువల్ల విదేశీ విద్యార్థులతో సహకార పరిశోధన లేదావిద్యా కార్యకలాపాలను అభివృద్ధిచేయడానికి మనదేశ విద్యార్థులకు సహాయపడుతుంది. విదేశీ విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యావేత్తలు అనేక మంది ఉన్నారు. వారు తమ సొంత విశ్వవిద్యాయాలలో బోధించడానికి భారతదేశానికి రావొచ్చు. ఇది దేశంలో ఉన్నతవిద్యాస్థాయిని మెరుగుపరుస్తుంది.ఇది చర్చల దశలో ఉంది. ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు భారతదేశంలో పనిచేయడానికి సులభతరం చేయబడతాయని నూతన విద్యావిధానం పేర్కొంది.విదేశీ విశ్వవిద్యాలయాల ఏర్పాటు ఇందుకోసం ఉపయోగపడుతుందని విద్యావేత్తల అభిప్రాయం. ఈ నిర్ణయంవల్ల భారతీయ విద్యార్థులు సరసమైన ఖర్చుతో విదేశీఅర్హతలను పొందేలాచేస్తుంది. ఈ నిబంధనలు భారత దేశంలోకి విదేశీ ఉన్నత విద్యాసంస్థల ప్రవేశాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని యూజిసి ముసాయిదాపేర్కొంది. ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ (ఐ.కె.ఎస్)అనేది న్యూఢిల్లీలో విద్యామంత్రి త్వశాఖ కిందపనిచేస్తున్న ఒక వినూత్న సెల్. కళలు, సాహిత్యం, వ్యవసాయం, ప్రాథమిక శాస్త్రాలు, ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్, మొదలైన వాటిలో మనదేశం గొప్పవారసత్వాన్ని, సాంప్రదాయజ్ఞానాన్ని వ్యాప్తి చేయడం కోసం ఇదిపనిచేస్తుంది. భారతదేశ విజ్ఞానాన్ని సంరక్షించడానికి దేశంలోని ఉన్నతవిద్యాసంస్థలకు అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ పలు కోర్సుల్లో ఇండియన్ నాలెడ్జ్ సిస్టం సంబంధించిన అంశాలను సిలబస్‌గా జతచేర్చాలని, దీనివల్ల భారతదేశం విజ్ఞాన గొప్పతనాన్ని నేటి విద్యార్థులు తెలుసుకుంటారని యూజిసి ఉన్నత విద్యాసంస్థలకు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ●

# చంద్రయాన్-3తో విశ్వంలో మార్మోగుతున్న షార్ పేరు

**విక్రమ్ సారాభాయ్ పేరుతోనే విక్రమ్ ల్యాండర్**

**చంద్రునికి గురిపెట్టిన నేల ఇదే**

**ప్రపంచ రికార్డుకు అడుగుపడింది ఇక్కడే**



షార్‌లోని రాకెట్ కేంద్రం ముఖద్వారం (ఇన్‌సెట్ : అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్)


**శ్రీహరికోట (తడ), ఆగస్టు 24 ప్రభాతవార్త:** చంద్రయాన్-3తో ప్రపంచం మొత్తం శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం వైపు చూస్తోంది. ప్రపంచ రికార్డు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంత పేరు వచ్చిందో చంద్రయాన్-3ని రోదశిలోకి మోసుకెళ్లిన ఎల్‌విఎం3 ఎం4 రాకెట్‌కు అంత పేరువచ్చింది. ఈ రాకెట్‌ను ప్రయోగించింది ఒకప్పటి ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం. ఇక్కడి నుంచి ఇప్పటికి ఎన్నో రాకెట్లు ప్రయోగించినప్పటికీ చంద్రయాన్3తో దశాబ్దాల భారతీయుల కల నెరవేరినట్లయింది. ఇంతకీ ఈ నేల ప్రాధాన్యత ఏమిటంటే ఒకప్పుడు అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలు స్థల అన్వేషణ చేస్తుంటే వారికి కనిపించిన నేల ఈ శ్రీహరికోట దీవి. అప్పటికే అంతరిక్ష శాస్త్రవేత్తగా అగ్రగణ్యునిగా ఉన్న విక్రమ్ సారాభాయ్ అనే ఒక మహానుభావుడు ఈ నేలను గుర్తించారు. ఇక్కడ రాకెట్ ప్రయోగాలకు ఎంతో అనుకూలంగా ఉందని ఆయన తలపోశారు. సమీపంలోని సూళ్లూరుపేటకు చెందిన కొందరు ఇప్పటికీ సారాభాయ్‌ను గుర్తు చేసుకుంటూ ఉంటారు. ఈ స్థల అన్వేషణ తర్వాత ఇంతకన్నా మంచి స్థలం తమకు లభించదేమో అని ఆయన ఎగిరి గంతేసినంత పనిచేశారట.

సారాభాయ్ తెచ్చిన ఈ శ్రీహరికోట క్రమంగా షార్ పేరుతో అభివృద్ధి చెంది నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఎన్నో రకాల రాకెట్ల ప్రయోగాలు, వంద ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడమే కాకుండా గ్రహాల పరిశోధనలకు పంపించిన రాకెట్లు సైతం ఇక్కడి నుంచే ప్రయోగిస్తున్నారు. సూళ్లూరుపేట అనే చిన్న పట్టణానికి తూర్పు దిశగా పులికాట్ సరస్సులో శ్రీహరికోట దీవికి అప్పట్లోనే ఒక రోడ్డు వేశారు. ఆ రోడ్డుకు విక్రమ్ సారాభాయ్ పేరు పెట్టారు. ఈ మార్గం ప్రస్తుతం శ్రీహరికోటలోని రాకెట్ ప్రయోగ వేదికల వరకు ఉంటుంది.

రాకెట్ విజ్ఞానానికి పురుడు పోసుకున్న కేరళలోని అంతరిక్ష కేంద్రానికి విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ అనే పేరు పెట్టారు. ఇవి కాకుండా పలు రాకెట్లలో ఉపయోగించిన కొన్ని ఉపకరణాలకు కూడా విక్రమ్ పేరు పెట్టి ఉన్నారు. ప్రస్తుతం చంద్రయాన్ ప్రయోగంలో విక్రమ్ ల్యాండర్ పేరుతో జాబిల్లిపై జెండా పాతారు. వాస్తవానికి నాలుగేళ్ల క్రితం చంద్రయాన్-2లో ఉపయోగించిన ల్యాండర్ పేరు కూడా విక్రమ్ ల్యాండర్‌గానే ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అది విఫలం చెందడంతో చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన విక్రమ్ ల్యాండర్ పేరు ఎక్కడా చాలారోజుల వరకు ప్రస్తావించలేదు. అఖరుకి జూలై 14న చంద్రయాన్-3ని శ్రీహరికోట నుంచి ప్రయోగించినప్పుడు కూడా ల్యాండర్, అందులో ఉన్న రోవర్ అంటూ పేర్కొన్నారు తప్ప విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అని చెప్పలేదు.

ఎట్టకేలకు రెండు వారాల నుంచి విక్రమ్ ల్యాండర్ పేరు ప్రసార మాధ్యమాలలో మార్మోగుతోంది. చివరికి విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో ఈ పేరుకు విశేష ప్రాధాన్యత వచ్చింది. ఇంతకీ విక్రమ్ అనే పేరు ఎలా వచ్చింది.. అంటూ ఎంతోమంది చర్చించుకున్నారు. అంతరిక్ష ప్రయోగాలకు ముందు అంతా మా వల్లే జరిగిందని చెప్పుకునే తమిళనాడుకు చెందిన కొందరు ఇటీవల అక్కడ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన విక్రమ్ సినిమాను కూడా ఇందుకు జత చేశారు. అయితే ఇక్కడ తమిళనాడు వాసులు గుర్తుంచుకోవాల్సిన అంశం ఒకటి ఉంది.

విక్రమ్ సారాభాయ్ ఎంపిక చేసిన సువిశాల సురక్షితమైన శ్రీహరికోట దీవిలో ఎన్నో విజయవంతమైన ప్రయోగాలు జరుగుతుంటే తమిళ నాడుకు చెందిన కులశేఖరపట్టణం అనే ప్రాంతాన్ని ప్రత్యామ్నాయ రాకెట్ ప్రయోగ కేంద్రంగా ఎంపిక చేయాలని అక్కడి వారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల తమిళ మీడియాలో కులశేఖర పట్టణం గురించి విపరీతమైన ప్రచారం చేస్తున్నారు. అయితే ఎప్పటికీ విక్రమ్ సారాభాయ్ భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఒక మరచిపోలేని తీపి సంతకం. మన శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం కూడా అంతే తీపి సంతకం.




గురువారం జోహన్నెస్‌బర్గ్‌లో బ్రిక్స్ సమావేశాల సందర్భంగా సెనెగల్ అధ్యక్షుడు మేకీసాల్‌తో ప్రధాని మోడీ

# 'బ్రిక్స్'లోకి మరో 6 దేశాలు

## కూటమి విస్తరణ ప్రకటించిన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు

**జోహన్నెస్‌బర్గ్, ఆగస్టు 24:** ఇప్పటివరకు అయిదు దేశాల కూటమిగా ఉన్న బ్రిక్స్ మరింత విస్తరించనుంది. కొత్తగా ఈజిప్టు, ఇథియోపియో, ఇరాన్, అర్జెంటీనా, యూఎఇ, సౌదీ అరేబియాలు ఈ కూటమిలో శాశ్వత సభ్యులుగా చేరతాయని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోస ప్రకటించారు. భారత ప్రధాని మోడీలతో పాటు ఇతర సభ్య దేశాధినేతల సమక్షంలో ఈ ప్రకటన చేసిన సిరిల్ వచ్చే జనవరి 1 నుంచి ఆ దేశాల సభ్యత్వం అమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలు సభ్యదేశాలుగా ఉన్న విషయం తెలిసిందే. బ్రిక్స్ విస్తరణకు భారత్ ఎప్పుడో మద్దతు తెలిపిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కూటమి విస్తరించాలనే నిర్ణయం భిన్న ధృవాల ప్రపంచంలో అనేక దేశాల విశ్వాసాలకు మరింత బలోపేతం చేస్తుందన్నారు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే సందేశం ఈ కూటమి విస్తరణ ఇస్తోందన్నారు. కొత్తగా ఆరు దేశాలు చేరికకు సభ్య దేశాలు అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మూడు రోజుల పాటు జరిగిన సదస్సులో అనేక సానుకూల ఫలితాలు వచ్చాయని భారత ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా అధినేత మధ్య ప్రత్యేకభేటీ ఉంటుందా? అనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నప్పటికీ అటువంటి సమావేశంజరగలేదు. కానీ వేదికపై నడుచుకుంటూ వెళుతున్న సమయంలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య సంభాషణ చోటు చేసుకుంది. మోడీ ఏదోచెబుతుండగా జిన్‌పింగ్ దాన్ని వింటూ ముందుకుసాగారు. సమావేశం అనంతరం ఇద్దరు నేతలు కరచాలనం చేసుకు న్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఆఫీసులకు ఆ మూడు రోజులు సెలవు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** సెప్టెంబరులో రెండో వారంలో జి20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశాలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. సెప్టెంబర్ 8 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలోఉన్న అన్ని కేంద్ర ప్రభుత్వం కార్యాలయాలు మూసే ఉంటాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు సెప్టెంబరు 7 నుంచి 10వ తేదీ వరకు జి 20 సమావేశాలు కొనసాగనుండగా ఆయా సభ్య దేశాల అధినేత భేటీ మాత్రం 9,10 తేదీల్లో జరగనుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ సదస్సు ఏర్పాట్లలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఢిల్లీలోని అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే.

# అప్పుడు వారంతా భారత్‌కు నో చెప్పారు..

## చంద్రయాన్-3పై ఇస్రో మాజీ ఛైర్మన్



**బెంగళూరు, ఆగస్టు 24:** చంద్రయాన్-3 విజయంతో అంతరిక్ష సాంకేతికతతో భారత్ అగ్రగామిగా నిలుస్తుందని ఇస్రో మాజీ ఛైర్మన్ కె కస్తూరిరంగన్ అన్నారు. ఇకపై అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన సాంకేతికత కోసం భారత్ ఇతరులపై ఆధారపడాల్సిన అవసరంలేదని ధీమా వ్యక్తంచేశారు. గతంలో అనేక దేశాలు భారత్‌కు అణు, అంతరిక్ష రంగాల్లో సాంకేతికత అందించడానికి నిరాకరించాయని గుర్తుచేశారు. ఈ విజయంతో ఇకపై ఏ దేశమైనా భారత్‌కు అవసరమైన సాయం అందించేందుకు వెనుకాడదని చెప్పారు. 'చంద్రయాన్-3 మిషన్ విజయవంతం కావడంతో అంతర్జాతీయంగా అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన నిర్ణయాత్మక ప్రక్రియలలో భారత్ కీలక పాత్ర పోషించనుంది. చంద్రుడిని చేరుకోవడం ద్వారా ఈ రంగంలో భారత్ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాం. ఇది స్పేస్ టెక్నాలజీలో భారత్‌ను ముందంజలో ఉంచడమే కాకుండా, భవిష్యత్తులో గ్రహాన్వేషణ, అక్కడి వనరుల వెలికితీతలో కీలక పాత్ర పోషించేందుకు సాయపడుతుంది. గతంలో భారత్‌కు తగిన వనరులు లేక అంతరిక్ష, అణుశక్తి విభాగాలతో పాటు ఇతర రంగాల్లో సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడ్డాం. పలు సందర్భాల్లో సాయం అందించేందుకు ఆ దేశాలు నిరాకరించాయి. చంద్రయాన్-3 విజయం ఆ పరిస్థితిని పూర్తిగా మార్చేసింది' అని కస్తూరిరంగన్ అభిప్రాయపడ్డారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యుఆర్‌ఎసి డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 యేళ్లపాటు ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.

ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. ప్రస్తుత చంద్రయాన్-3 విజయం నేపథ్యంలో ఆయన ఆనాటి సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంతరిక్ష పరిశోధనల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# అక్టోబరు2నుంచి రెండోవిడత భారత్ జోడోయాత్ర

## గుజరాత్‌నుంచి ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటన

## ఈశాన్యంలోని అరుణాచల్, అసోంలో కూడా



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ రెండో విడత భారత్‌జోడో యాత్రను ప్రారంభిస్తున్నారు. మొదటి విడత విజయవంతం అయిన ఈ జోడో యాత్రను ఈసారి గుజరాత్‌లోని పోర్బందర్‌నుంచి ప్రారంభిస్తారని, అదికూడా మహాత్మా జయంతిరోజునుంచే ప్రారంభించాలని నిర్ణయించారు. ఈసారి ప్రారంభించే భారత్‌జోడో యాత్రలో ఎక్కువభాగం ఉత్తరప్రదేశ్‌ను కవర్ చేస్తారని పార్టీ ప్రతినిధులు చెపుతున్నారు. యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు బ్రిజ్ లాల్ ఖాబ్రి జోడోయాత్ర వివరాలను వెల్లడించారు. మొదటి విడత యాత్రలో రాహుల్ మూడు జిల్లాలు కవర్‌చేసారు ఘజియాబాద్, భాగ్‌పట్; శామిలి జిల్లాల్లో పాదయాత్రను నిర్వహించారు. తమిళనాడులోని కన్యాకుమారి ప్రాంతం వద్ద ఉన్న అగస్త్యేశ్వరంనుంచి జోడోయాత్రనుప్రారంభించి జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ముగించారు. గుజరాత్ నుంచి ప్రారంభించి ఎన్నికలకు వస్తున్న నాలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, మిజోరమ్ రాష్ట్రాల్లో జోడోయాత్ర జరుగుతుందని పార్టీనేతలే చెపుతున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని లోహిత్‌జిల్లాలో ఉన్న పవిత్ర స్థలం పరశురామ్‌కుండ్‌వద్ద యాత్రను ముగిస్తారని పార్టీ శ్రేణులు ప్రకటించాయి. డిసెంబరులో ఎన్నికలకు వస్తున్న తెలంగాణను కూడా మరోసారి టచ్‌చేస్తారని అంచనా.

పార్టీ నేతలు కెసి వేణుగోపాల్ జైరామ్ రమేష్‌లు ఈ రూట్‌ను ఖరారుచేస్తున్నారు. ఆ రాష్ట్రాల నాయకులను కూడా సంప్రదించారు. గువాహతిలోని కామాఖ్యదేవి మందిరాన్ని కూడా సందర్శించి పూజలుజరిపేవిధంగా యాత్రను రూపొందించారు. మణిపూర్‌లో హింస పెచ్చుమీరుతున్నందున ఈ యాత్రను ఇతర ఈశాన్య రాష్ట్రాలకు విస్తరించారు. జోడోయాత్ర నాలుగు నెలలపాటు జరుగుతుందని అంచనా. ముగింపుజరిగే పరశురామ్ కుండ్ హామేళా ప్రాంతంలో వేలాదిమంది మకర సంక్రాంతి సందర్భంగా ఇక్కడకు వస్తారు. అందువల్ల పార్టీనేత కూడా అక్కడే జోడోయాత్రను ముగించాలనిచూస్తున్నారు.

# నగ్నంగా పెరేడ్‌చేయడం వల్లనే విద్యార్థి మృతి

**కోల్‌కత్తా, ఆగస్టు 24:** జాదవ్‌పూర్ యూనివర్సిటీలో 17 ఏళ్ల విద్యార్థిమరణానికి కారణం ఆతడిని పూర్తిగా నగ్నంగాచేసి ప్రతి రూమ్‌కు తిప్పడం వల్లనే అవమానభారంతో చనిపోయినట్లు పోలీసులు తేల్చారు. 17 ఏళ్ల మొదటిసంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థి వర్సిటీ హాస్టల్‌భవనం రెండో అంతస్తునుంచి కిందపడి చనిపోయాడు. అంతకు ముందు ఆతడిని ర్యాగింగ్ తీవ్రస్థాయిలోచేసారని, లైంగికంగా వేధించారనికూడా పోలీసులు ఆధారాలు సేకరించారు.

ఈ సంఘటనకు సంబంధించి ప్పటి వరకూ 13 మందిని అరెస్టుచేసిన పోలీసులు వీరందరిపైనా పోక్సో చట్టం ప్రయోగించారు. హాస్టల్‌లో ఇతర బోర్డర్లు, సిబ్బందినికూడా పోలీసులు ప్రశ్నించారు. ఈటీనేజర్‌ను దుస్తులు పూర్తిగా విప్పి నగ్నంగా పేరేడ్‌చేసారని, తప్పించుకునేందుకు ఒకరూంకాదని మరోరూంలో దాక్కోడానికి వెళ్లినా అన్ని రూమ్‌లను తిప్పి వేధించినట్లు తేలింది. అంతేకాకుండా ఈ విద్యార్థి హోమోసెక్సువల్‌అని సీనియర్లు ర్యాగింగ్‌చేయడంతో తీరని అవమాన భారంతో చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

# 46 ఆసియా దేశాల్లో పెరిగిన పేదరికం!

## కరోనా, ద్రవ్యోల్బణం ప్రభావం



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** కరోనా మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా అతలాకుతలం చేసింది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. ద్రవ్యోల్బణం గతేడాది ఆసియాలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని దాదాపు 7 కోట్ల మందిని దుర్భరమైన పేదరికంలోకి నెట్టిందని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నివేదిక గురువారం వెల్లడించింది. అభివృద్ధి చెందుతున్న ఆసియా దేశాల జనాభాలో 3.9 శాతానికి సమానమైన 15.5 కోట్ల మంది గతేడాది అత్యంత పేదరికంలో ఉన్నారని అంచనా వేసింది. వాస్తవానికి కరోనా సంభవించిన పరిస్థితుల్లో ఉండాల్సిన పేదల సంఖ్య కంటే ఇది 6.7 కోట్లు ఎక్కువ. ఆసియా-పసిఫిక్‌లో జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మినహా, ఆసియాలోని 46 ఆర్థిక దేశాల్లో ఈ సర్వే నిర్వహించింది. గత కొన్నేళ్లతో పోలిస్తే, 2022లో చాలా దేశాల్లో ద్రవ్యోల్బణం గరిష్టస్థాయికి చేరుకుంది. ఆర్థిక కార్యకలాపాలు పెరగడం, సరఫరా గొలుసుకు అంతరాయం కలగడం కూడా ఇందుకు కారణం. ధరల పెరుగుదల ప్రతిఒక్కరినీ ప్రభావితంచేసింది. పేదల ఆహారం, ఇంధనంపై అధికంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. దీంతో వైద్య, విద్య, నిత్యావసరాల లభ్యత కష్టమైంది. 2017 గణాంకాల ప్రకారం రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ ఆదాయం సంపాదించేవారు అత్యంత పేదరికంతో జీవిస్తున్నట్లు పేర్కొంది.

ఈ యేడాది ఆసియాలో 4.8 శాతం వృద్ధి కనిపిస్తోంది. గతంలోని 4.2 శాతం కంటే ఇది ఎక్కువ. ఆసియా ప్రాంతం పేదరికం నుంచి పురోగతి సాధిస్తుందని భావిస్తున్నప్పటికీ, 2030 వరకు 30.3 శాతం లేదా 1.26 బిలియన్ల జనాభా ఆర్థికంగా బలహీనంగానే ఉండవచ్చని ఎడిబి అంచాన వేసింది. 'ప్రపంచంలోని చాలా దేశాలపై కరోనా తీవ్రప్రభావం చూపింది. అయినప్పటికీ ఆసియా-పసిఫిక్‌లోని దేశాలు కోలుకున్నాయి. కానీ అధిక జీవన వ్యయాల భారం పురోగతిని దెబ్బతీస్తోంది. సామాజిక భద్రతను బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా తిరిగి అభివృద్ధి పుంజుకోవచ్చు' అని కూడా ఎడిబి ప్రముఖ ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ తెలిపారు.

# కిమ్‌కు మళ్లీ ఎదురుదెబ్బ.. నిఘా ఉపగ్రహం ప్రయోగం విఫలం

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 24:** అంతరిక్షంలోకి నిఘా ఉపగ్రహాన్ని చేర్చాలనుకొన్న ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశం గురువారం ఉదయం చేపట్టిన నిఘా ఉపగ్రహ ప్రయోగం విఫలమైంది. మూడు నెలల క్రితం తొలిసారి ఉత్తరకొరియా చేసిన ప్రయోగం విఫలమై రాకెట్ సముద్రంలో కూలిపోయిన సంగతి విదితమే. తాజాగా జరిగిన ప్రయోగంలో రాకెట్ మూడో దశలో విఫలమైనట్లు ఆ దేశ మీడియా సంస్థ వెల్లడించింది. యుద్ధ సమయంలో శత్రుదేశాలపై నిఘా పెట్టేందుకు, తమ దేశ పైలట్లకు సహాయకారిగా ఉండేందుకు నిఘా ఉపగ్రహ ప్రాజెక్టును కిమ్ సర్కారు చేపట్టింది. తాజా ప్రయోగ వైఫల్యంపై ఆ దేశ స్పేస్ ఏజెన్సీ స్పందిస్తూ, అక్టోబర్‌లో మరో ప్రయోగం చేపడతామని వెల్లడించింది. రాకెట్ మూడో దశ ఎమర్జెన్సీ బ్లాస్టింగ్ వ్యవస్థలో లోపం కారణంగా ఈ ప్రయోగం విఫలమైందని కూడా వెల్లడించింది. ఇదేమీ పెద్ద సమస్యకాదని వెల్లడించింది. దక్షిణ కొరియా నిఘా వర్గాల కథనం ప్రకారం, ఎల్లో సీ మీదుగా ఉత్తరకొరియా రాకెట్‌ను ప్రయోగించింది. దీంతో జపాన్‌లో గగనతల రక్షణ వ్యవస్థలు స్పందించి ప్రజలకు అత్యవసర హెచ్చరికలు జారీచేశాయి. ప్రజలు ఇళ్లలో తలదాచుకోవాలని పేర్కొన్నాయి. 20 నిమిషాల తర్వాత ఈ హెచ్చరికలను ఉపసంహరించుకొన్నారు. ఉత్తరకొరియా ప్రయోగాన్ని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ఖండించారు.'ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు వ్యతిరేకంగా ఉత్తరకొరియా ప్రవర్తిస్తోంది. దీనికి తాము నిరసన వ్యక్తం చేస్తున్నాం' అని అన్నారు. మరోవైపు అమెరికా ఈ ప్రయోగంపై స్పందించింది. రెచ్చగొట్టే చర్యలను ఉత్తరకొరియా మానుకోవాలని సూచించింది. దౌత్యమార్గంలో సమస్యలు పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలనిపేర్కొంది. అమెరికా,జపాన్, దక్షిణ కొరియాదేశాలు వాషింగ్టన్‌లో భేటీ నిర్వహించిన అనంతరం ఈ ప్రయోగం జరగడం విశేషం.

# పసిఫిక్ సముద్రంలోకి అణుజలాల విడుదల షురూ!



**బీజింగ్, ఆగస్టు 24:** జపాన్ అణు జలాలను పసిఫిక్ సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టింది. 2011లో ఫుకుషిమాఅణుకేంద్రం సునామీ కారణంగా దెబ్బతిన్న నాటి నుంచి ఈ నీటిని భారీ ట్యాంకుల్లో నిల్వ చేసింది. ఇక్కడ మొత్తం 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు ఉన్నాయి. వీటిల్లో గురువారం 200 నుంచి 210 క్యూబిక్ మీటర్ల నీటిని శుద్ధి చేసిన సముద్రంలోకి వదిలేస్తున్నారు. శుక్రవారం నుంచి రోజుకు 456 క్యూబిక్ మీటర్ల నీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) వెల్లడించింది. ఏదైనా అసాధారణ ఫలితాలు కనిపిస్తే తక్షణమే నీటి విడుదలను నిలిపివేసి దర్యాప్తు చేపడతామని కంపెనీ తెలిపింది. సునామీలో రియాక్టర్ దెబ్బతిన్న నాటి నుంచి జపాన్ ఈ అణు జలాలను నిల్వ చేసి ఉంచింది. కానీ ఇప్పుడు నిల్వకు చోటుసరిపోని పరిస్థితిని చేరుకొంది. దీంతో వీటిని వివిధదశల్లో శుద్ధి చేసి రానున్న కొన్నేళ్లపాటు సముద్రంలోకి విడుదల చేయనున్నారు. ఈ ప్లాంట్‌ను మూసివేయాలంటే నీటి విడుదల చేయాల్సిందే. టెప్కో ఈ నీటిని వడగట్టి 60 రకాల రేడియో యాక్టివ్ పదార్థాలను తొలగిస్తోంది.

కానీ ఈ నీటిలో ట్రిటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2011లో 9తీవ్రతతో వచ్చిన భూకంపం ఈ ప్లాంట్‌ను దెబ్బతీసింది. తాజాగా ఈ నీటి విడుదల ఆసియా-పసిఫిక్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది.

ఈ నీటి కారణంగా ఇక్కడి మత్స్య సంపదకు డిమాండ్ పడిపోతుందని చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జపాన్ అణు వ్యర్థ జలాలను పసిఫిక్ సముద్రంలో కలపడంపై చైనా, దక్షిణ కొరియా దేశాలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే సియోల్‌లో దీనిపై ఆందోళనలు జరుగుతున్నాయి.

జపాన్‌లో కూడా ఈ నీటి విడుదలను వివిధ వర్గాలు వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపట్టాయి. రానున్న 17 రోజుల్లో జపాన్ మొత్తం 7,800 క్యూబిక్ మీటర్ల రేడియోయాక్టివ్ జలాలను నీటిలోకి విడుదల చేయనుంది.

**అణుజలాల విడుదలపై చైనా ఆగ్రహం**

జపాన్ అణు జలాలను పసిఫిక్ మహాసముద్రంలోకి విడుదల చేస్తుండడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అది స్వార్థపూరిత చర్య అని మండిపడంది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. 'మహా సముద్రం మానవాళి ఆస్తి. ప్రజా ప్రయోజనాలు పట్టించుకోకుండా బలవంతంగా అందులోకి ఈ నీటిని విడుదల చేస్తున్నారు. ఇది అత్యంత స్వార్థపూరిత, బాధ్యతారాహిత్య చర్య. అణు జలాలను శుద్ధి చేసే పరికరం సామర్థ్యాన్ని దీర్ఘకాలంలో జపాన్ నిరూపించలేదు' అని వెల్లడిస్తూ చైనా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

ఈ చర్యతో జపాన్ మానవాళిని ప్రమాదంలోకి నెడుతోందని, భవిష్యత్తు తరాలకు సమస్యలు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేసింది. అలాగే జపాన్‌కు చెందిన పలు ప్రాంతాల నుంచి ఎగుమతి అయ్యే ఆహారపదార్థాలపై నిషేధం విధించింది.

# నిబంధనల పట్ల గందరగోళం, క్షమాపణలు చెప్పిన సునాక్!

**లండన్, ఆగస్టు 24:** బడ్జెట్‌లో కొత్త పాలసీని ప్రవేశపెట్టిన అంశంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునాక్‌పై పార్లమెంటరీ వాచ్‌డాగ్ విచారణ ముగిసింది. నిబంధనల విషయంలో తాను కాస్త గందరగోళానికి గురైనట్లు సునాక్ తెలిపారు. పార్లమెంట్ కమిషనర్ ఫర్ స్టాండర్స్ డేనియల్ గ్రీన్‌బర్గ్ దీనిని పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. అయితే నిబంధనలనుఉల్లంఘించినందుకు ప్రధాని క్షమాపణలు తెలిపారు. మార్చి ఆరంభంలో యూకె ప్రభుత్వం స్ప్రింగ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అందులో చిన్నారుల సంరక్షణ ఆయాల సేవలను అందించే కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పించేలా నూతన పైలట్ పథకాన్ని ప్రకటించారు. కాగా ఇలాంటి సేవలనే అందించే కోరు కిడ్స్ లిమిటెడ్ అని కంపెనీలో రిషి సునాక్ సతీమణి అక్షతామూర్తి వాటాదారుగా ఉన్నారు. అయితే ఈ విషయాన్ని సునాక్ ప్రకటించలేదు. దీంతో భార్య వ్యాపార ప్రయోజనాలకోసమే ప్రధాని ఈ పైలట్ ప్రాజెక్టును ప్రవేశపెట్టారంటూ ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై పార్లమెంట్ స్టాండర్డ్స్ కమిషనర్ ఏప్రిల్‌లో దర్యాప్తు చేపట్టారు. రిజిస్ట్రేషన్, డిక్లరేషన్ నిబంధనల భాషను అర్థం చేసుకోవడం కాస్త గందరగోళానికి గురయ్యానని సునాక్ తెలుపుతూ అందుకుగాను పార్లమెంటరీ కమిషనర్ ఫర్ స్టాండర్స్‌కు క్షమాపణలు చెప్పారు. చట్ట సభ్యులు పాలసీపై ప్రశ్నించినప్పుడు ప్రధాని దీనిలో ఉన్న వాటాల గురించి తెలపాల్సి ఉంది.

# బిజెపి శ్రేణులపై దాడులకు పాల్పడటం దారుణం



గురువారం బిజెపి రాష్ట్రష కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**● సర్కారు వైఫల్యాలు, మోసపూరిత పాలనపై పోరాటం చేస్తూనే ఉంటాం: మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్**

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్ఎస్ సర్కారు వైఫల్యాలపై, మోసపూరిత పాలనపై పోరాటం చేస్తున్న బిజెపి శ్రేణులపై దాడులకు, లాఠీచార్జిలకు పాల్పడుతూ అణచివేయాలని చూస్తుందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా నాయకులు, కార్యకర్తలు చేస్తున్న పోరాటాలను అణచివేయాలని చూడటం దుర్మాగర చర్యే అన్నారు. కార్యకర్తలు తలుచుకుంటే మీకంటే ఎక్కువ హింసాయుత రాజకీయాలు చేయగలరన్నారు. ప ఓలీసులు, బిఆర్ఎస్ నాయకులను, ఎమ్మెల్యేలకు ఉద్యోగులు కాదు, వారి బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలకు తొత్తులుగా వ్యవహరించబద్దని, లేకపోతే మిలియన్ మార్చ్ తరహాలో ప్రగతి భవన్ ముట్టడిస్తామన్నారు.

బిఆర్ఎస్ 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి సాహసోపేతమైన చర్యగా చెప్పుకుంటుందన్నారు. అయితే బిఆర్ఎస్ నేతలవి మేకపోతు గాంభీర్యమే అన్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న ఎమ్మెల్యేలకే మళ్లీ టికెట్ కేటాయించడం వెనుక ఉద్దేశ్యం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా రాజకీయ వెట్టిచాకిరికి అలవాటుపడి ఉన్నారు. వారంతా ముఖ్యమంత్రి కోసం పడిగాపులు కాయడానికి అలవాటు పడ్డారన్నారు. బాధరను కూడా ఆనందించే జబ్బు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆనకొండలా అవినీతి సొమ్ముతో ఒక్కో చిన్న రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే అంతా సంపాదించారన్నారు. వారిని తొలగిస్తే కొత్త అభ్యర్థిని ఓడిస్తారని కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు.

ప్రపంచంలోనే నెంబర్ 1 బినామీ పొలిటిషన్ కెసిఆర్ అన్నారు. లక్షకోట్ల ధనమున్న ఆయనే ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీకి దిగుతున్నారన్నారు. బిసి వ్యతిరేకి కెసిఆర్ అని, బిసి అభ్యర్తులకు టికెట్లు కేటాయించకుండా దుర్మార్గ వైఖరితో వ్యవహరిస్తున్నా డన్నారు. తెలంగాణలో కోటి 60లక్షల మేర ఓటర్లు ఉన్న బిసి సామాజిక వర్గం ఆలోచించుకోవాలి. బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలి. తొలి బిసి ప్రధానిని చేసింది బిజెపి పార్టీనే 29 కేంద్రమంత్రులను చేసింది బిజెపినే అన్నారు. బిసిలకు న్యాయం చేసేది నరేంద్రమోడి ప్రభుత్వమే రూ.13వేల కోట్ల రూపాయలతో విశ్వకర్మ యోజనను ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసిలకు స్వర్ణయుగం వస్తుందన్నారు.

## ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో మోసం చేయొద్దు

### ఐదు సంస్థలకు రేరా చైర్మన్ సత్యనారాయణ నోటీసులు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రేరా నిబంధనలు పాటించని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులపై చర్యలు తప్పవని తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్ డా.ఎన్.సత్యనారాయణ హెచ్చరించారు. ప్రీ లాంచింగ్ పేరుతో ప్లాట్ల అమ్మకాలు చేయడం, అనుమతి లేకుండా అదనపు నిర్మాణాలు చేపట్టడం, రేరా రిజిస్ట్రేషన్ లేకుండా ప్లాట్ల విక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలకు నోటీసులు జారీ చేశారు. రేరా చైర్మన్ రియల్ ఎస్టేట్‌కు సంబంధించి ఐదు సంస్థలకు నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుతున్న వాటిలో భువన తేజా ఇన్‌ఫ్రా, రాధే గ్రూప్ రియల్ ఎస్టేట్, టిఎంఆర్, ఓం శ్రీ బిల్డర్లు డెవలపర్స్, సువర్ణ భూమి ఇన్‌ఫ్రా డెవలపర్లు ఉన్నాయి. 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఎన్నికల బరి నుంచి జానారెడ్డి నిష్క్రమణ

### వారసత్వ అవకాశం చిన్నకుమారుడికి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజకీయ ఉద్దండుడు జానారెడ్డి ఎన్నికల బరి నుంచి నిష్క్రమించారు. 2023 సంవత్సరం చివరలో తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరుగుతున్నాయి. తెలంగాణ శాసనసభలో అడుగు పెట్టాలనే ఔత్సాహికుల నుంచి ఆగస్టు 18 నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. జానారెడ్డి దరఖాస్తు చేసుకోలేదు. నాగార్జునసాగర్ నుంచి పోటీచేయడానికి జానారెడ్డి తన వారసత్వ అవకాశం చిన్నకుమారుడు జైవీర్‌రెడ్డికి ఇచ్చినారు. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్ బరిలో దిగుతున్నారు.

## బిఆర్ఎస్ నాయకుల దాడులకు భయపడేది లేదు.. పోరాటం ఆగదు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌న నాయకుల దాడులకు భయపడేది లేదని, బిజెపి పోరాటం ఆగదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను విస్మరించిందన్నారు. అసమర్థ, అచారక బిఆర్ఎస్ సర్కారును నిలదీసేలా, వైఫల్యాలను ఎండగట్టేలా భారతీయ జనతా పార్టీ గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. వివిధ పథకాలకు అర్హులైన ప్రజలతో కలిసి అన్ని జిల్లాల్లో బిజెపి ఆధర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాం అన్నారు. గురువారం హన్మకొండ వెస్ట్ నియోజకవర్గంలో శాంతియుతంగా నిరసన చేపట్టిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకోవడమే కాకుండా దాడి చేసి గాయపరచడం హేయమైన చర్య అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయండి ప్రజలు వస్తే బిఆర్ఎస్ నాయకులు, పోలీసులు దాడులు చేయడం దుర్మార్గ చర్య అన్నారు. నకిరేకల్‌లో అక్కడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనుచరులు బిజెపి కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. నర్సంపేట నియోజకవర్గంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి అనుచరులు బిజెపి కార్యకర్తలపై దాడి చేసి గాయపరిచారు. బిఆర్ఎస్ నాయకుల దాడులకు భయపడేది లేదన్నారు. పోలీసులు అరెస్టు చేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే గాయపడిన కార్యకర్తలకు వైద్యం అందించాలి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా ఆగస్టు 25న అన్ని జిల్లాల కార్యలయాలకు ముట్టడిస్తామన్నారు.

## ప్రజాసమస్యలపై నేడు రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఆందోళన

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై బిజెపి ఆందోళన బాట పట్టింది. అందులో భాగంగానే శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన చేపట్టనుంది. బిజెపి నిరసన ప్రదర్శనలో భాగంగా జిల్లాలకు ఇంచార్జ్‌లను నియమించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి లక్ష్మణ్‌లు పాల్గొన నున్నారు. ఆదిలాబాద్‌లో సోయం బాపురావు, సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు రఘునందన్‌రావు పాల్గొంటారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎంపిలు, మాజీ ఎమ్మెల్యేలు ఈ నిరసన కార్యక్రమాలలో పాల్గొనున్నారు.

## దోపిడీరాజ్యం పోయి సామాజిక తెలంగాణ రావాలి

### భయంతోనే కెసిఆర్ రెండుచోట్ల పోటీ చేస్తున్నారు

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిఎపి వేర్వేరు కాదని కొట్లాడితే ఈరెండు పార్టీలపై కొట్లాడాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు. దోపిడి రాజ్యాం పోయి సామాజిక తెలంగాణ రావాలన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భయంతోనే సిఎం కెసిఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారన్నారు. ఓటమని భయంతోనే కెసిఆర్ రెండవ నియోజకవర్గం వెళ్లాలని అనుకుంటున్నాడన్నారు. కెసిఆర్‌పై ఉమ్మడి అభ్యర్థిని దింపితే బాగుంటుందని గద్దర్ ఆలోచన చేశారన్నారు. ఎమ్మెల్యేలగా పోటీ చేయమని ఆ నియోజకవర్గ ప్రజలు అడిగినందుకు రెండో చోట పోటీ చేస్తున్నానని కెసిఆర్ చేస్తున్నారన్నారు. 119 మంది అడిగితే 119 స్థానాల్లో పోటీ చేస్తారా అంటూ కోదండరాం ప్రశ్నించారు. తాను ఎక్కడ పోటీ చేయాలో తమ పార్టీ నిర్ణయిస్తుందని, పొత్తుల విషయంలో కాంగ్రెస్ త్వరగా తేలిస్తే మంచిదన్నారు. లెఫ్ట్ పార్టీలకు కెసిఆర్‌పై ఉన్న భ్రమలు తొలగిపోయాయని, ఇది మంచి పరిణామం అన్నారు.

## ఈ యేడాది కొత్తగా 17 బిసి గురుకుల డిగ్రీ కాలేజీలు

### వికారాబాద్ కాలేజీలో ఫైన్ ఆర్ట్స్, బిఎ (ఆనర్స్)

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రి కాలేజీలను ప్రారంభిస్తున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు. రాష్ట్రంలోని పేద వర్గాల వారికి ఉన్నత విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రి కాలేజీలను ఈ విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి రానున్నాయని మల్లయ్య భట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన 17 కాలేజీల్లో వికారాబాద్‌లోని కాలేజీలో ఫైన్ ఆర్ట్స్ కోర్సును అందులో ఫిల్మ్ అండ్ మీడియా, యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్, ఫోటోగ్రఫీ అండ్ డిజిటల్ ఇమేజింగ్ కోరుసలతోపాటు బీఏ (హానర్స్)ను అందించనున్నట్టు చెప్పారు. సంగారెడ్డి కాలేజీలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సును ప్రారంభించనున్నట్టు తెలిపారు. మిగిలిన కాలేజీల్లో బీఎస్సీ, బీకామ్, బీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులు తాను ఎంచుకున్న కాఏలజీకి నేరుగా వెళ్లి డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాకు ఒక కాలేజీ ప్రకారం ఇప్పటి వరకు ఉన్న 16 కాలేజీలకు అదనంగా 17 కాలేజీలను రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు చొరవ తీసుకొని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాలేజీలు ఏర్పాటులో కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంకు ధన్యవాదాలు తెలిపారు. 33 కాలేజీల్లో రెండు కాలేజీలు సంగారెడ్డి, వికారాబాద్‌లోని కాలేజీల్లో కో-ఎడ్యుకేషన్ కాగా.. మహిళా కాలేజీలను గద్వాల, బాన్సువాడా, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, మహబూబాద్, సూర్యాపేటలో ఏర్పాటు చేసినట్టు మల్లయ్య భట్టు తెలిపారు. అలాగే బాలుర కాలేజీలు నారాయణపేట, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, భువనగిరిలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## 26న కోటి వృక్షార్చన జయప్రదం చేయండి

### చిలుకూరు ఫారెస్టు బ్లాక్- మంచిరేవులలో ఫారెస్టు ట్రెక్ పార్కును ప్రారంభించి, మొక్కలు నాటనున్న సిఎం కెసిఆర్: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ముగింపు సంద ర్భంగా ఈనెల 26న నిర్వహించే కోటి వృక్షార్చన ఒక రోజు ఒక కోటి మొక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవా దాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్య క్రమాన్ని పండగ వాతా వరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని కార్యచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని వర్గాల ప్రజల కోటి వృక్షార్చనలో పాల్గొని మొక్కలు నాటాలన్నారు. విద్యా సంస్థలు, యువతను భాగస్వాములను చేయాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

కోటి వృక్షార్చన సందర్భంగా రంగారెడ్డి జిల్లా చిలుకూరు ఫారెస్టు బ్లాక్ పరిధిలోని మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పార్కును సిఎం కెసిఆర్ ప్రారంభించి మొక్కలు నాటుతారని మంత్రి తెలిపారు. ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ 360 ఎకరాల విస్తీర్ణంలో ఈపార్కును అభివృద్ధి చేసిందన్నారు. అర్బన్ లంగ్ స్పేస్‌లో భాగంగా మానసిక ఉల్లాసం, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు సరికొత్త థీమ్‌తో అభివృద్ధి చేసి ఈ పార్కు గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్, గండిపేట, కోకాపేట, మంచిరేవుల పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగర అకాశహర్మాలను వీక్షించేలా ఏర్పాటు చేసిన వాచ్‌టవర్ ఈ పార్కులో అదనపు ఆకర్షణగా నిలువ నుం దన్నారు. ఈ పార్కులో గజీబో, వాకింగ్‌ట్రాక్, ట్రెక్కింగ్, రాక్ పేయింటింగ్ తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన హారితహారం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 283.32కోట్ల మొక్కలు నాటామని మంత్రి తెలిపారు.

## చేపమందు బత్తిని గౌడ్ మరణం బాధాకరం

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మృగశిర కార్తె మొదటి రోజు చేప మందుతో ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు చికిత్సచేసే బత్తిని శ్రీహరినాథ్‌గౌడ్ మరణించడం తీవ్ర బాధ కలిగించిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సమాజానికి ఆయన మృతి పూరించలేని నష్టం కలిగిందని లక్షలాది మందికి ఉచితంగా చేపమందు పంపిణీ చేసేవారని ఆయన సంతాప సందేశంలో గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి తన సంతాపం తెలియజేశారు.

## లక్ష కోట్ల కమీషన్ తిని రాష్ట్రాన్ని దోచింది మీరే

### సిఎం కెసిఆర్‌పై వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ తన పదవిని అడ్డం పెట్టుకుని లక్ష కోట్ల కమిషన్ తిని రాష్ట్రాన్ని దోచిన మోసగాడు మీరే అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దొంగేదొంగ అని అరిచినట్లు ఉంది దొర కెసిఆర్ తీరు అన్నారు. అడుక్కుతినేటోళ్లు వస్తరట, మోసగాళ్లను నమ్మవద్దట అన్నారు. రాష్ట్రాన్ని దుర్మార్గులు చేతుల్లో పెట్టొదట. అయ్యాదొరగారు తొమ్మిదిన్నర ఏండ్లు గడీల్లో మొద్దు నిద్రపోయిన మిమ్మల్ని ఏమనాలి అన్నారు. మద్యం మత్తులో ఇచ్చిన హామిలు తుంగలో తొక్కినందుకు ఏమనాలి అన్నారు. ఎన్నికల వచ్చాయని ఓట్ల కోసం కపట నాయకాలు ఆడుతున్న మీరే రాష్ట్రానికి అసలు సిసలైన దుర్మార్గులు అన్నారు. రుణమాఫి, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, ఎరువులు ఫ్రీ, వడ్డీ లేని రుణాలు, పోడు పట్టాలు, దళితులకు మూడు ఎకరాలు, ధరణి అప్‌డేటట్, ఫీజు రీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ఎన్నో పథకాలు అమలు చేయలేదన్నారు. మేనిఫెస్టో అనే పదానికి అర్థం లేకుండా చేసిన అసలైన మోసగాడు కెసిఆర్ అన్నారు. ఎన్నికల ముందు ఓట్లు అడుక్కుంటున్న బిచ్చగాడుమీరే అంటూ సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు.

## ముదిరాజ్‌లను మోసం చేసిన బిఆర్ఎస్

### టిక్కెట్లు ఇచ్చే పార్టీకే మద్దతిచ్చి గెలుపిస్తాం

### తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ




సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ లక్ష్మీనారాయణ, కన్వీనర్ జగన్మోహన్‌రావు, వైస్‌చైర్మన్ సుధాకర్ ముదిరాజ్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 24,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ముదిరాజ్‌లను పథకం ప్రకారం అన్నివిధాల అనగదొక్కుతుతూ మోసం చేస్తుందని దీన్ని రాష్ట్రంలోని ముదిరాజ్ సమాజమంతా గమనించాలని ఏపార్టీఅయితే ముదిరాజ్‌లకు సీట్లు ఇస్తుందో ఆపార్టీకి మద్దతిచ్చి గెలిపించుకుంటామని తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పొల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ కన్వీనర్ జగన్మోమన్‌రావు వైస్ చైర్మన్ సుధాకర్ ముదిరాజ్‌లతో కలిసి మాట్లాడారు. ఇటీవల సిఎం కెసిఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో ముదిజ్‌లకు అవకాశం కల్పించకపోవడం యావత్ ముదిరాజ్ సమాజాన్ని విస్మయానికి గురిచేసిందన్నారు. బిఆర్ఎస్‌లో కావాలనే ఉద్యమ సమయంలో ఉన్నవారిని పక్కకు పెట్టి పక్షపాత దోరణి అవలంభిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ముదిరాజ్‌లందరూ బిఆర్ఎస్‌పై ఆవేశంతోఉన్నారని సిఎం కెసిఆర్ పునరాలోచించి రాజేంద్రనగర్, మల్కాజ్‌గిరి, జనగాం స్థానాలను ముదిరాజ్‌లకు కేటాయించాలన్నారు. ఒకవేళ ముదిరాజ్‌ల డిమాండ్లను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అలాగే బిజెపి, కాంగ్రెస్, బిఎస్‌పి పార్టీలు ఆయా పార్టీల్లోని ముదిరాజ్‌లకు తమ జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు శ్రీనివాస్, సదానంద్, నీరజ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



గురువారం నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేస్తున్న ఎఎన్ఎంలు

## తక్షణమే రెండో ఎఎన్ఎంలను పెర్మనెంట్ చేయాలి: ఎఐటియుసి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** 9 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది రెండో ఎఎన్ఎంలు విధులను బహిష్కరించి నిరవధికంగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నదని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆరోపించారు. గురువారం సెకండ్ ఎఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో రాత పరీక్షల కోసం ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్ ప్రతులను అనేక మంది ఎఎన్ఎంలు హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్ వద్ద దగ్ధం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి ఎన్నికలు, ప్రభుత్వ ఏర్పాట్లపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజల, కార్మికులు, ఉద్యోగులపైన లేదని ఆరోపించారు. తక్షణమే ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని, అలాగే ఇతర డిమాండ్లను అమలు చేయాలని ఆయన కోరారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని మాట్లాడుతూ 5 వేల మంది మహిళా ఎఎన్ఎంలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా మహిళలను ఏమొహం పెట్టుకుని ఓట్లు అడుగుతుందని విమర్శించారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ ఆనేక సంవత్సరాలుగా మెడికల్ ఉద్యోగులపై అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం అన్యాయమన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బోడ్డుపల్లి కిషన్, జె.నాగమణి, కె.లలిత, పి.అండాలు, తిరుపతమ్మ, సునంద, గణపతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు

### 19,320 మంది వెబ్ ఆప్షన్లు

### ఇంజినీరింగ్‌లో 80 శాతం సీట్ల కేటాయింపు

### సీట్లు పొందిన వారు 29లోపు కాలేజీల్లో చేరాలి

### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో చేరడం కోసం నిర్వహించిన ఎంసెట్ కౌన్సెలింగ్ స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయింది. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 29లోగా కాలేజీల్లో చేరడానికి వరకు అవకాశం కల్పించారు. స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయిన తరువాత 19,154 సీట్లు ఖాళీగా ఉన్నాయి. స్పెషల్ ఫేజ్‌లో 19,320 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 83,369 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. రాష్ట్రంలో 88,556 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు 69,402 సీట్లను కేటాయించారు. మరో 19,154 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇంజనీరింగ్‌లో 178 కాలేజీల్లఓ 85,671 సీట్లు ఉండగా వాటిలో 69,375 సీట్లను కేటాయించారు.

మరో 16,296 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా 80.97 శాతం సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. ఇక ఫార్మసీలో బీ ఫార్మసీలో 72 కాలేజీల్లో 2473 సీట్లు ఉండగా.. 18 సీట్లు భర్తీ అయ్యాయి.. 2455 సీట్లు ఖాళీగా ఉన్నాయి ఇందులో కేవలం 0.72 శాతం సీట్లు మాత్రమే కేటాయింపు జరిగింది. ఇక ఫార్మా డీలో 38 కాలేజీల్లో 412 సీట్లు అందుబాటులో ఉండగా.. 9 సీట్లను కేటాయించారు. ఫార్మా డీలో 403 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇందులో కేవలం 2.18 సీట్లు మాత్రమే కేటాయింపు పూర్తయింది. మొత్తంగా 88,556 సీట్లకు గాను 69,402 సీట్ల కేటాయింపు పూర్తికాగా.. మరో 19,154 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 78.37 శాతం సీట్ల కేటాయింపు పూర్తయింది. స్పెషల్ ఫేజ్‌లో 1966 మందికి కొత్త సీట్ల కేటాయింపు చేయగా.. 10,535 మంది తమ ఆప్షన్లను మార్చుకున్న వారికి సీట్ల కేటాయింపు చేశారు. ఆప్షన్లు ఇచ్చినా సీటు పొందని వారు 1288 మంది ఉన్నారు. 24 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు జరిగింది. అందులో 5 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా.. 19 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. ఒక కాలేజీలో ఒక్క సీటున కూడా కేటాయింపు జరగలేదు. సీట్లు పొందిన విద్యార్థులు 25 నుంచి 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.. 25 నుంచి 29 వరకు కాలేజీల్లో చేరాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## శాంతి భద్రతలకు సర్కారు అధిక ప్రాధాన్యం

**● హోంమంత్రి మహమూద్ అలీ**

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), ఆగస్టు 24, ప్రభాతవార్త :** శాంతి భద్రతలకు రాష్ట్ర ప్రభుత ్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని,దేశంలోనే నెంబర్ వన్ తెలంగాణ పోలీసులని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయల వ్యయంతో నిరి ్మంచిన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని గురువారం రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ,చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ కోసం పద్నాలుగు సంవత్సరాలు పోరాటం చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రా ష్ట్రం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి సాధించిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడితే శాంతి భద్రతల సమస్య తలెత్తుందని అప్పట్లో వదంతులు వచ్చాయని అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమ ంత్రి కేసిఆర్ శాంతి భద్రతలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తెలియజేశారు.పోలీస్ శాఖకు ఈ సంవత్సరం 9600 కోట్ల రూపాయల నిధులను ముఖ్యమంత్రి కేటాయించటం గొప్ప విషయమని,దేశంలోనే తెలంగాణ పోలీసులకు గొప్ప పేరుందని,తెలంగాణ పోలీస్ అధికారులు ప్రజలకు ఎంతగానో సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోని రైతులకు రైతు బంధు,దళిత బంధు,మైనార్టీ బంధు,బిసి బంధు వంటి పథకాలను అమలు చేస్తున్నదని హోంమంత్రి మహమూద్ తెలిపారు. హైదరాబాద్,రాచకొండ పోలీస్ కమిషన్‌రేట్ పరిధులలో సిసి కెమెరాలు ఉన్నాయని, రాత్రి వేళల్లో ప్రజలు నిర్భయంగా ప్రయాణం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. పురపాలక,ఐటి శాఖల మంత్రి కేటిఆర్ హైదరాబాద్ నగరానికి ఎన్నో ఐటి కంపెనీలను తీసుకు రావటంతో లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించాయని ఆయన తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన భవనాన్ని నిర్మించటం వల్ల ప్రజలు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్,సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీందర్,ఎంపి రంజిత్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎసిపి గంగా ధర్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.మధు తదితరులు పాల్గొన్నారు.




మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి మహమూద్ అలీ, డిజిపి అంజనీకుమార్, ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ రెహ్మాత్‌బేగ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

### దివంగత సిఎం ఎన్టీఆర్ చిత్రంతో

## రూ.100 నాణెం ఆవిష్కరణ 28న ఆవిష్కరణ

### దగ్గుపాటి పురంద్రేశ్వరి, చంద్రబాబుసహా హాజరవుతున్న ఎన్టీఆర్ కుటుంబసభ్యులు

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రంతో రూపొందించిన రూ.100 నాణెంను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆవిష్కరిస్తారు. రాష్ట్రపతి భవనంలో జరిగే ఈ కార్యక్రమానికి ఈ నాణెం ముద్రణకు కీలకంగా వ్యవహరించిన మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురంద్రేశ్వరితో పాటు ఎన్టీఆర్ కుమారులు, కుమార్తెలు, వారి పిల్లలు ఇతర కుటుంబ సభ్యులు హాజరవుతారు.ఏపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అల్లునిగా హాజరవుతారు.ఇదే కార్యక్రమానికి ఎన్టీఆర్ కుమారులతో పాటు,ఆయన మనవలు హాజరవుతారు,ఎన్టీఆర్ కుమారుల్లో ఒకరైన నటుడు,ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణతో పాటు ఆయన సోదరులు సాయికృష్ణ,రామకృష్ణ తదితరులు హాజరవుతారు.ఎన్టీఆర్ కుమారుల్లో ఒకరైన దివంగత హరికృష్ణ కుటుంబం నుంచి ఆయన కుమారులు హీరో నందమూరి తారకరామారావు,ఆయన అన్న మరో హీరో నందమూరి కల్యాణ్‌రామ్‌లు ఎన్టీఆర్ నాణెం ఆవిష్కరణ హాజరవుతారంటున్నారు,మొత్తంగా 100మంది ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఎన్టీఆర్ కుమార్తె, ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి తెలిపారు.ఇది ఎన్టీఆర్‌కు లభించిన విశేషగౌరవం అన్నారు.తమ విజ్ఞప్తిని మన్నించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ఎన్టీఆర్ కుమార్తెగా తన తండ్రికి దక్కిన అరుదైన గౌరవంగా తాను భావిస్తున్నట్లు తెలిపారు.ఈ నాణెం ముద్రణకు గతంలో కేంద్ర ఆర్దిక మంత్రి నిర్మలా సీతారామన్ హైదారాబాద్‌లో మింట్‌కు ఆదేశాలు జారీ చేసారు.50శాతం వెండి.40శాతం రాగి.5శాతం నికెల్,5శాతం రాగితో ఈ నాణెం రూపొందింది.అధికారికంగా ఈ నాణెంను రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్మ ఆవిష్కరిస్తారు.



## ఇస్రో శాస్త్రవేత్తలకు శ్రీచైతన్య విద్యా సంస్థల అభినందనలు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణ బుధవారం విజయవంతంగా విక్రమ్ లాండర్ చంద్రునిపై అడిగిడిన సందర్భంగా శ్రీచైతన్య డైరక్టర్ సీమ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిగరు. భారత అంతరిక్షయాన చరిత్రలో ఇది ఒక మరపురాని విజయమని, మంగళ్‌యాన్, చంద్రయాన్-1, 2లను స్పూర్తిగా తీసుకుని ఇస్రో సైంటిస్టులు నిరంతరాయంగా చేసిన కృషికి ఇది నిదర్శనమని తెలిపారు. ఇస్రో చేస్తున్న ప్రయోగాలను స్పూర్తిగా తీసుకుని శ్రీచైతన్య స్కూల్‌లోని విద్యార్థులు నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొని విజయాలు సాధిస్తున్నారని అన్నారు. శ్రీచైతన్య విద్యార్థులు గత సంవత్సరం నాసా ఎన్ఎస్ఎస్‌స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో ప్రపంచంలోనే మరే విద్యాసంస్థ సాధించనిరీతిలో 54 విన్నింగ్ ప్రాజెక్టులను, 5 వరల్డ్ ఫస్ట్ ప్రైజెస్ మరియు 3 రివార్డ్ విన్నింగ్ స్కాలర్‌షిప్‌లు గెలుచుకొని రికార్డు సృష్టించారు. మరే ఇతర విద్యాసంస్థకు ఒక్క స్కాలర్‌షిప్ కూడా రాలేదని తెలిపారు. అంతే కాకుండా నాసా ప్రతి సంవత్సరం నిర్వహించే ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కు గత 10 సంవత్సరాలుగా రికార్డు స్థాయిలో ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థులు శ్రీచైతన్య స్కూల్‌నుంచి ఎంపిక కావడం జరుగుతోంది. 2023లో డల్లాస్‌లో జరిగిన ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కు శ్రీచైతన్య స్కూలు నుంచి అత్యధికంగా 110 మంది విద్యార్థులు హాజరయి రికార్డు నెలకొల్పారని తెలిపారు. శ్రీచైతన్యలో చదువుకున్న హర్షవర్ధన్‌రెడ్డి ఈ మధ్యకాలంలోనే నాసాలో సైంటిస్టుగా ఎంపిక అయిన విషయం విధితమే. గత 10 సంవత్సరాల నుంచి నాసా ఎన్ఎస్ఎస్‌స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో ప్రపంచంలోనే భారతదేశాన్ని నంబర్1 స్థానంలో శ్రీచైతన్య విద్యార్థులు నిలబెడుతున్నందుకు గర్వపడుతున్నామని అని శ్రీమతి సీమాతెలిపారు. ఇస్రో యొక్క భావి కార్యక్రమాలైన ఆదిత్య ఎల్1, శుక్రయాన్, గగన్‌యాన్, మంగళ్‌యాన్2, నిసార్ కార్యక్రమాలు కూడా ఇలగే విజయవంతం కావాలని అంతరిక్షంలో మన దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. శ్రీచైతన్య విద్యార్థులు విజయోత్సవ ర్యాలీలు మరియు అభినందన సభల ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

## 27న ఖమ్మంకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### ఆ సభలో అన్నదాతల సంక్షేమంపై బిజెపి విధానం ప్రకటిస్తాం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఆగస్టు 27వ తేదిన ఖమ్మంలో బిజెపి ఆధ్వర్యంలో జరగనున్న రైతు గోస బిజెపి భరోసా వేదిక ద్వారా బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత, అన్నదాతల సంక్షేమానికి సంబంధించి చేపట్టబోయే అంశాలను ప్రస్తావించనున్నట్లు కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రైతు బంధు మాత్రమే తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కాదన్నారు. తెలంగాణ రైతులను అన్ని రకాలుగా మోసం చేస్తున్న కెసిఆర్ సర్కారును కౌలు రైతుల కష్టాలను అర్థం చేసుకోలేదని కల్వకుంట్ల కుటుంబానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ విధానాల కారణంగానే తెలంగాణలో రైతుల ఇబ్బందులు పడుతున్నారని, సమగ్ర పంట భీమా పథకాన్ని అమలు చేయకుండా రైతులను మరింత ఇబ్బందులకు కెసిఆర్ కుటుంబం గురిచేస్తుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రైతు రుణమాఫీని తెరపైకి తీసుకుని వచ్చి, రైతులను ఆగమాగం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

## మోడీ, కెసిఆర్, అసదుద్దీన్ తోడుదొంగలు

### 50 శాతం బిసిలకు మూడే మంత్రి పదవులు

### అర శాతం ఉన్న కెసిఆర్ వర్గానికి 4 మంత్రి పదవులా?

### వివిధ జిల్లాల్లో పర్యటించిన రేవంత్‌రెడ్డి విమర్శ

**హైదరాబాద్, ఆగస్టు 24,ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావం వల్ల నీళ్ళు జగన్‌రెడ్డికి నిధులు మెగా కృష్ణారెడ్డికి నియామకాలు కెసిఆర్ కుటుంబానికి దక్కినాయని, కారు ఢిల్లీకి వెళ్ళి కమలంగా మారుతోందని బిఆర్ఎస్, ఎంఐఎంకు ఓటు వేస్తే మోదీకి వేసినట్టేనని మోదీ,కెసిఆర్ అసదుద్దీన్ ముగ్గురు తోడు దొంగలేనని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం కొడంగల్, తాండూర్,వికరాబాద్, పరిగి చేవెళ్ళ నియోజకవర్గాల్లో రేవవంత్ రెడ్డి పర్యటించారు. దాడులు చేసి ఎన్నికల్లో గెలవాలను కోవడం మా విధానంకాదని అభివృద్ధి చేయడమే మా విధానమని అలాంటి వారికి తగిన బుద్ది చెప్పాలని రేవంత్ అన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచి రాష్ట్రంను అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని ఆయన చెప్పారు. నెల మొదటి తేదిన పెన్షన్ లబ్దిదారులకు నాలుగు వేల పెన్షన్ ఖాతాలో వేస్తామని సొంత ఇంటి నిర్మాణంకు ఐదులక్షల రూపాయలు అందిస్తామని తెలిపారు. రూ.500కు సిలెండర్ ఇస్తామని తెలిపారు. రెండేళ్ళలో కృష్ణాజలాలు తెచ్చి కాళ్ళు కడుగుతా అని చెప్పిన కెసిఆర్ ఐదేళ్ళు అయినా ఎందుకు తేలేదని ఆయన ప్రశ్నించారు. నాలుగేళ్ళు కలవడానికి అవకాశం ఇవ్వని ముఖ్యమంత్రి కాంగ్రెస్ కండువా కప్పుకుంటా అని అంటేనే ఒకాయనకు మంత్రి పదవి ఇచ్చాడని మూడు రంగుల జెండా పవర్ తో ఆయనకు మంత్రి పదవి లభించందని అన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వల్ల తాండూర్‌కు ఒరిగింది ఏమీలేదని ఎద్దేవా చేశారు.

# ఎమ్మెల్యే దాస్యం ఆఫీస్‌పై దాడి



### బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తల పరస్పర ఘర్షణలు

### గాయపడి అస్వస్థతకు గురైన రావు పద్మ

### నాపై హత్యకు కుట్ర చేశారు: రాకేష్‌రెడ్డి

**హనుమకొండ- ప్రభాతవార్త:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ క్యాంపు కార్యాలయాన్ని బిజెపి నాయకులు గురువారం ముట్టడించి ధర్నాకు పిలుపునివ్వగా క్యాంపు కార్యాలయం వద్ద పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. డబుల్ బెడ్ ఇండ్లు, కేసిఆర్ ఇచ్చిన హామీలను అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ముట్టడి చేపట్టగా తెల్లవారు జామున నుండే రావు పద్మని హౌజ్ అరెస్టు చేశారు. అదేవిధంగా నగర వ్యాప్తంగా బిజెపి కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలను పోలీసులకు తోపులాట జరిగి ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మకి పలువురు కార్యకర్తలు ఈ యొక్క తోపులాటలో తీవ్రంగా గాయపడ్డారు.

**ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం: రావు పద్మ**

కేసిఆర్ పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇస్తామని ఎన్నికల ముందు హామి ఇచ్చి ఓట్లు వేయించుకొని ఎన్నికల తర్వాత ఇళ్లులు ఇవ్వలేదు. ఎన్నో మాయ మాటలు చెప్పి అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. గత మూడు పర్యాయాలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న దాస్యం వినయ్‌భాస్కర్ ఒక పేదవాడికి ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే అబద్దపు హామీలు ఇస్తూ, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి శ్రేణులపై పోలీసులు, బిఆర్ఎస్ మూకల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని శాంతియుతంగా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుల ముందు ధర్నాకి పిలుపు ఇస్తే పోలీసులు ఇంతటి నిర్బంధాలు అణిచివేతలు చేయడం, బిజెపి నాయకులపై విరుచుకు పడడం బాదాకరమన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ఈ పోరంబోకు ప్రభుత్వ భూములను అమ్ముతూ ప్రశ్నించిన వారిపై అధికార మదం చూపెడుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు రాజభవనాలు నిర్మించుకొని.. పేద ప్రజలను పురిగుడిసెలలో మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చండి అని ప్రజాస్వామ్యయుతంగా అడగడమే నేరమా అని ప్రశ్నించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఈ పిరికిపంద పాలన ఎన్నాలు చేస్తావు కేసిఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా లక్షలాది ఇల్లు కడుతుంటే స్వయం ప్రకటిత మేధావితనంతో తెలంగాణ ప్రజలను సంక్షేమానికి కేసిఆర్ దూరం చేస్తున్నాడన్నారు. పోలీసులు ఓవైపు నిర్బంధాలు చేస్తున్న గాయపడుతున్న ప్రజల కోసం బిజెపి నాయకులు, ముఖ్యమంత్రి కేసిఆర్ తన అహంకార వైఖరిని వెంటనే వీడి పేదలకు ఇచ్చిన హామీలను ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చకుంటే బిజెపి చేతిలో ప్రతిఘటన తప్పదన్నారు. ప్రజలకు డబుల్‌బెడ్‌రూం ఇండు ఇచ్చే వరకు మా పోరాటాలు ఆగదు. అర్హులందరికి ఇండ్లు ఇచ్చే వరకు ఎమ్మెల్యేను అడ్డుకుంటామన్నారు.




**నాపై హత్యకు కుట్ర చేశాడు: రాకేష్‌రెడ్డి**

వినయ్‌భాస్కర్ మా నాయకులు, కార్యకర్తల రక్తం కళ్ల చూశాడు ఈ ముట్టడి నిన్ను, నీ అధికార మదాన్ని మట్టుబెట్టడానికే అని నాపై హత్యకు కుట్ర చేశాడని బిజెపి రాష్ట్ర అధికారి ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. బిజెపి కార్యకర్తలు క్యాంపు కార్యాలయానికి పెద్దమొత్తంలో చేరుకోగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు వినయ్‌భాస్కర్ అనుచరులు జెండాలు తొడిగిన కర్రలు, రాళ్లతో బిజెపి కార్యకర్తలు, రాకేష్‌రెడ్డి అనుచరులపై దాడిచేశారన్నారు. పరస్పర దాడుల్లో బిజెపి కార్యకర్తలు శ్రావణ్‌యాదవ్, రాజేష్, గణప్త్రి, నాగరాజుల తలలు పగిలికి రక్తస్రావం అయిందన్నారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ముట్టడి వినయ్‌భాస్కర్ అధికార మదాన్ని మట్టుబెట్టడానికే అన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఎవరికి ఏ బాషలో సమాధానం చెప్పాలో అలాగే చెప్తామన్నారు. రౌడీ రాజకీయాలను రూపుమాపడానికే మేమున్నామన్నారు. మా పోరాటం పేద ప్రజల కోసం ఈ పోరాటంలో మేం చావడానికైనా సిద్దమన్నారు. వినయ్‌భాస్కర్ ఉడుత ఊపులకు బయపడేది లేదన్నారు.

# చంద్రుడి నేలపై సురక్షితంగా దిగిన ప్రజ్ఞాన్ రోవర్

### ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తల బృందానికి మరోసారి రాష్ట్రపతి ముర్ము అభినందనలు

**చెన్నై, ఆగస్టు 24:** చంద్రుడి ఉపరితలం దక్షిణ ధృవంపై విక్రమ్ లాండర్ సురక్షితంగా దిగిన తర్వాత అందులో నుంచి ప్రజ్ఞాన్ రోవర్ వెలుపలకు వచ్చిందని ఇస్రో వర్గాలు గురువారం తెలిపాయి. చంద్రుడి ఉపరితలంపై తనకు నిర్దేశించిన ప్రయోగాలు, రసాయనిక పరీక్షలు జరపడానికి ముందుకు కదులుతుందని ఆ వర్గాలు తెలిపాయి. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు చంద్రుడిపై చంద్రయాన్-3 సాఫ్ట్ లాండింగ్ చేయడం చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైన విషయం విదితమే. ప్రజ్ఞాన్ రోవర్‌ను విజయవంతంగా విక్రమ్ లాండర్ ర్యాంప్‌నుంచి వెలుపలికి దించిన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఇస్రోకు అభినందనలు తెలిపారు. చంద్రుడి దక్షిణ ధృవంపై విక్రమ్‌లాండర్‌లో ఉన్న ప్రజ్ఞాన్ రోవర్‌ను విజయవంతంగా వెలుపలకు దించిన సందర్భంగా తాను మరోసారి ఇస్రో శాస్త్రవేత్తల బృందాన్ని, తోటి పౌరులందరిని అభినందిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గురువారం ఉదయం ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. చంద్రయాన్-3లో తదుపరి దశ అయిన విక్రమ్ లాండర్ బుధవారం సాయంత్రం 6.04 గంటలకు దిగ్విజయంగా సాఫ్ట్ లాండ్ అయిన కొన్ని గంటల తర్వాత ప్రజ్ఞాన్ రోవర్ వెలుపలకి రావడం సంతోషకరమని అన్నారు. రోవర్ రెండువారాల పాటు



చంద్రుడి ఉపరితలంపై ఏమేమి సమాచారం సేకరించి విశ్లేషిస్తుందోనని, సాధిస్తుందోనని, చంద్రుడి గురించిన మన అవగాహనను ఎంతవరకు మెరుగుపరుస్తోందోనని తాను ఉత్సాహంతో తోటి భారతీయులు, శాస్త్రవేత్తలతో కలసి ఎదురుచూస్తున్నాని రాష్ట్రపతి ముర్ము ఎక్స్‌లో పోస్టు చేశారు. విక్రమ్ లాండర్ నుంచి వెలుపలికి వచ్చిన ప్రజ్ఞాన్ రోవర్ రెండు ముఖ్యమైన ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ గురువారం తెలిపారు. దానిలో రెండు పేలోడ్లు.. ది లేసర్ ఇండ్యూస్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్ (ఎల్ఐబిఎస్), ది అల్ఫా పార్టికర్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ (ఎపిఎక్స్ఎస్) ఉన్నాయన్నారు. చంద్రుడి ఉపరితలంపై ఉన్న శిలలు, చంద్ర నేలకు సంబంధించిన గుణాత్మక, పరిమాణాత్మక మౌలిక విశ్లేషణలు నిర్వహించడం అలాగే రసాయనిక కూర్పును, ఖనిజ సంబంధమైన కూర్పుపై నిర్వహించడం ద్వారా మనం మరింతగా చంద్రుడి ఉపరితలంపై అవగాహనను పెంపొందించడం లిబ్స్ లక్ష్యాలు అని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ వివరించారు. ఇకపోతే.. లాండర్ సురక్షితంగా దిగిన చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే శిలలు, చంద్రుడిపై నున్న నేల మౌలిక కూర్పును మరో పేలోడ్ ఎపిఎక్స్ఎస్ నిర్ణయిస్తుందన్నారు. చంద్రయాన్-3 లాండన్ మాడ్యూల్, దాని గర్భంలోని రోవర్‌ను చంద్రుడి దక్షిణ ధృవంపై బుధవారం సాయంత్రం సాఫ్ట్ లాండింగ్ చేయడం ద్వారా భారత్ ప్రపంచంలో నాలుగో దేశంగా అవతరించి మనకు ఖ్యాతిని తెచ్చిపెట్టిందని ఇస్రో చైర్మన్ అన్నారు.

# హైదరాబాద్‌కు అతిపెద్ద బీమా సంస్థ మెట్‌లైఫ్

### గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్న సంస్థ

### మెట్‌లైఫ్ సీనియర్ ప్రతినిధులతో మంత్రి కెటిఆర్ సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం అంతర్జాతీయ దిగ్గజ సంస్థల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా మారుతున్నది. ఇదే క్రమంలో మరో ఆర్థిక సేవలు, భీమా దిగ్గజ సంస్థ మెట్‌లైఫ్ హైదరాబాద్ నగరంలో తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. గురువారం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో మెట్‌లైఫ్ కేంద్ర కార్యాలయంలో మంత్రి కె.తారకరామారావు సంస్థ సీనియర్ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. మెట్‌లైఫ్ సంస్థ ప్రపంచంలోనే అత్యధిక మందికి భీమా, ఆర్థిక సేవలు అందిస్తున్న సంస్థగా పేరుంది. అమెరికా ఫార్చున్ 500 జాబితాలో ఉన్న ఇంత పెద్ద సంస్థ హైదరాబాద్ నగరంలో తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు.

బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సురెన్సు రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా మెట్‌లైఫ్ సంస్థ నిర్ణయం దోహదం చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ తన అభిప్రాయాణ్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం బ్యాంకింగ్, ఫైనాన్స్ సేవలు, భీమా రంగాలను బలోపేతం చేసేందుకు రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి విస్తృతంగా ప్రయత్నం చేస్తునదని, ఈ ప్రయత్నాలు ఫలితంచి అనేక దిగ్గజ సంస్థలు ఈ రంగంలో తమ కార్యకలాపాలను హైదరాబాద్ నగరం కేంద్రంగా విస్తరిస్తున్నాయని, ఇప్పటికే అనే ప్రఖ్యాత సంస్థలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేశాయని మంత్రి కెటిఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అరున అంతర్జాతీయ దేశీయ సంస్థలు, ఈ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా విస్తృతమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని, ఇలాంటి, ఆకర్షణీయమైన హైదరాబాద్ నగరానికి మెట్‌లైఫ్ సంస్థను స్వాగతిస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు.

న్యూయార్క్ నగరంలో విద్యార్థిగా, ఉద్యోగిగా పనిచేస్తున్న కాలంలో మెట్‌లైఫ్ కేంద్ర కార్యాలయ భవన్ రాజసం, నిర్మాణ శైలి తనను ఎంతో ఆశ్చర్యానికి గురిచేసిందని, ఇదే కేంద్ర కార్యాలయంలో ఈ రోజు తన సొంత రాష్ట్రానికి పెట్టుబడులను కోరుతూ సమావేశం కావడం తనకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని మెట్‌లైఫ్ సీనియర్ ప్రతినిధుల బృందంతో జరిగిన సమావేశంలో కెటిఆర్ తన స్పందనను ప్రస్తావించారు.

# పొత్తుల విషయంలో కెసిఆర్ క్షమించరాని నేరం చేశారు

### నమ్మక ద్రోహం చేశారు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖరరావుపై ఫైర్ అయ్యారు. పొత్తుల విషయంలో కేసీఆర్ చరిత్ర క్షమించరాని తప్పు చేశారని మండిపడ్డారు. రాజకీయ విలువలకు భిన్నంగా నమ్మకద్రోహం చేశారని విమర్శించారు. వాళ్లు తప్పుచేస్తే తామేమి కుమిలిపోబోమని.. సవాలుగా తీసుకొని కమ్యూనిస్టుల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ, కార్యవర్గ సమావేశాలు రెండు రోజులపాటు జరిగాయని.. వాటి వివరాలను పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో గురువారం మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, కలవేన శంకర్, ఈటీ నరసింహా పాల్గొన్నారు. కమ్యూనిస్టులతో సీఎం కేసీఆర్ పొత్తు పెట్టుకోకుండా ఒకరకంగా మంచిపనే చేశారని కూనంనేని అన్నారు. తామేంటో గుర్తించేలా చేశారని కమ్యూనిస్టులు మరింత కసితో పటిష్టం చేసుకునేందుకు, గెలిచేందుకు పనిచేస్తామని తెలిపారు. ప్రజల వద్దకు వెళ్లి పరిణామాలను వివరిస్తామని, ప్రజలే సరైన తీర్పు ఇచ్చేలా చేస్తామన్నారు. ఇప్పటి వరకు మిత్రపక్షంగా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూనే స్నేహపూర్వకంగా సలహాలిచ్చామన్న కూనంనేని .. ఇకపై మిలిటెంట్ పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. అయితే ఇతర పార్టీల లాగా తాము వ్యక్తిగత తిట్లకు దిగబోమని, విధానపరంగానే విమర్శలు చేస్తామన్నారు.

# గాంధీభవన్‌లో పెరిగిన రాజకీయ కోలాహలం

- పొన్నాల దరఖాస్తు సమర్పణకు కదిలివచ్చిన జనగామ
- మధిర నుంచి భట్టి కోసం సిఎల్‌పి కార్యదర్శి శ్రీకాంత్ దాఖలు
- కొత్తగా చేరికలు.. దరఖాస్తుల సమర్పణలు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో రాజకీయ కోలాహలం పెరిగింది. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయాలనుకొనే వారు దరఖాస్తు చేసుకొనే వారు ఓవైపు పార్టీలో చేరిక కోసం వచ్చిన మరోవైపు గాంధీ భవన్ సందడిగా మారింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య జనగామ టికెట్టు ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ఆయనటిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కు తన దరఖాస్తును అందజేశారు. ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కోసం కొడంగల్ నియోజకవర్గ నాయకులు టికెట్టు ఆశిస్తూ దరఖాస్తును అందజేశారు. మధిర నుంచి భట్టి విక్రమార్క కోసం సిఎల్‌పి కార్యదర్శి శ్రీకాంత్ దరఖాస్తు దాఖలు చేశారు.

ఆదిలాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉట్నూర్ జడ్పీటిసి చారులత రాథోడ్ ఖానాపూర్ టికెట్టు ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ఆమె వెంట ఉట్నూర్ ఇంద్రవెల్లి, కడెం జన్నారం మండల నాయకులు వచ్చారు.ఎల్ బి నగర్ నుంచి భారీ ర్యాలిగా మల్‌రెడ్డి రాంరెడ్డి వచ్చి దరఖాస్తుచేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర కార్యదర్శి పున్న కైలాష్ మునుగోడు టికెట్టు ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. సంగిశెట్టి జగదీశ్వర్‌రావు ముషిరాబాద్ నుంచి పోటీ చేయడానికి దరఖాస్తు సమర్పించారు. కల్వకుంట్ల రమ్యారావు కరీంనగర్ స్థానం నుంచి అవకాశం కల్పించాలని టికెట్టు ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు.

**కమ్మవారికి రాజకీయ ప్రాధాన్యత కోసం ఠాక్రేకు వినతి**

కాంగ్రెస్‌లో కమ్మకులస్థులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కమ్మ రాజకీయ ఐక్య వేదిక ప్రతినిధులు గాంధీభవన్‌లో ఏఐసిసి ఇంచార్జీ మానిక్ రావ్ ఠాక్రేను ఎన్నికల పరిశీలకుడు దీపదాస్ మున్షీ తదితరులను కలిసి వినతి పత్రం ఇచ్చారు. కమ్మకులస్థులకుపోటీచేసేందుకు న్యాయమైన వాటాఇవ్వాలని కోరారు.

**రేవంత్ సమక్షంలో కరీంనగర్ వ్యాపారవేత్త చేరిక**

గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కరీంనగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ రాజకీయ నాయకుడు కొత్త జయపాల్‌రెడ్డి గాంధీభవన్‌లో గురువారంచేరినారు.

# హైదరాబాద్‌లో చిరుత సంచారం

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 24, ప్రభాతవార్త:** అడవిలో ఉండాల్సిన జంతువులు గ్రామాలు, నగరాల్లోకి వచ్చేస్తు ప్రజలను భయాందోళనకు గరిచేస్తున్నాయి. జంతువులు నీళ్ల దొర్కనో...లేదంటే ఆహారం దొరక్కనో తెలియదు కానీ ఇళ్ల మధ్యకు కొన్ని చోట్ల అయితే మనషులపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్ బిఎన్‌రెడ్డినగర్ ప్రక్కనే ఉన్న సాగర్ కాంప్లెక్స్ వద్ద గురువారం చిరుత సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. బిఎన్‌రెడ్డినగర్ కాలనీ సమీపంలో ఉన్న సాగర్ కాంప్లెక్స్ వద్ద సాగర్ ఎన్‌క్లేవ్ సమీపంలో చిరుత సంచరిస్తున్నట్లుగా స్థానికులు చెప్తున్నారు. అఃల్ అనే బాలుడు సైకిల్ తొక్కుతూ వెళ్లుతున్న సమయంలో ఒక జంతువును చూశానని స్థానికులకు చెప్పాడు. మరో వ్యక్తి తాను చిసింది చిరుతనే అని గట్టిగా చెప్పాడు. ఈ విషయం స్థానికంగా అందరికి పాకింది. చిరుత సంచరిస్తున్నట్లుగా విషయం తెలుసుకున్న స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గరి అవుతున్నారు. వెంటనే స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని అందించారు. దీంతో ఫారెస్ట్ అధికారులు చిరుత సంచారం చేసిన బిఎన్‌రెడ్డినగర్‌కు చేరుకున్నారు. మరో వైపు చిరుత సంచారం ఆనవాళ్లను గుర్తించి చిరుతను బంధించాలని వారిని స్థానికులు కోరారు. ఫారెస్టు సిబ్బంది చిరుత ఆనవాళ్ల కోసం వెతికినప్పటికి చిరుతు అడుగు జాడలు దొరకలేదని వెల్లడించారు. పోలీసుల సహకారంతో చిరత జాడను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన వెల్లడించారు.




పి.శివశంకర్ ఆత్మకథ అదొక్కటే ముగింపు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సుశీల్‌కుమార్ షిండే, వీరప్ప మొయిలీ, కె.కె., కెవిపి, వినయ్‌కుమార్ తదితరులు

## అకుంఠితదీక్షతో అత్యున్నతస్థాయికి ఎదిగిన శివశంకర్: వక్తల ప్రశంసలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 24, ప్రభాతవార్త :** చిన్నతనం నుండే అత్యంత నిరుపేద స్థితిలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ అకుంటిదీక్ష, స్వయంకృషి, ఉన్నతలక్ష్యం దిశగా అడుగులువేస్తూ ఒక సామాన్యుడు నుండి అసమాన్యుడుగా పి.శివశంకర్ కేంద్ర మాజీమంత్రి, గవర్నరు, హైకోర్టు న్యాయమూర్తిగా అత్యున్నతస్థాయికి ఎదిగారని ప్రముఖ అతిథులు కొనియాడారు. ఎమ్మెస్కో ఆధ్వర్యంలో గురువారం రాత్రి రవీంద్రభారతిలో ఉత్తుంగ తరంగాలకు ఎదురీదిన ఓ విజేత జీవితయాత్ర (ఆత్మకథ) ... అదొక్కటే ముగింపు గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీమంత్రి, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ గవర్నరు సుశీల్‌కుమార్ షిండే విశిష్ట అతిథులు కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి వి.గోపాలగౌడ, ఆత్మీయ అతిథులుగా రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, పి.లక్ష్మి శివశంకర్, మాజీ ఎంపి కె.వి.పి.రామచంద్రరావు, మల్లు భట్టు విక్రమార్క, సునీల్‌కుమార్, రఘువీరరెడ్డి, శివశంకర్ కుమారుడు డా. పి.వినయ్‌కుమార్ తదితరులతో కలిసి పి.శివశంకర్ ఆత్మకథ అదొక్కటే ముగింపు పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. పి.శివకుమార్ కేంద్ర న్యాయశాఖ మంత్రిగా బడుగు బలహీనవర్గాల ప్రాతినిధ్యం న్యాయస్థానంలో పెంపుకు తీసుకున్న నిర్ణయాలు ఎంతో విశేషమైనవన్నారు. ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తరఫున కోర్టులో వాదించి ఆమెపై వచ్చిన ఆరోపణలను కొట్టివేయించిన న్యాయనిపుణుడని గుర్తుచేశారు. శివశంకర్ ఆత్మకథ అదొక్కటే ముగింపు బలహీనవర్గాలకు ఎంతో స్థయిర్యం ఇస్తుందని, ఆత్మవిశ్వాసం పెంపొందింపజేస్తుందని గోపాలగౌడ, కె.కె., కెవిపి తదితరులు అభిప్రాయపడ్డారు. డా. వినయ్‌కుమార్ సభను నిర్వహించారు.

## గాంధీ చలన చిత్రానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన : స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ప్రదర్శించబడిన గాంధీ చలన చిత్రానికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి స్పందన లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా గత తొమ్మిది రోజులుగా 33 జిల్లాల సినిమా థియేటర్లలో 1811 గాంధీ సినిమా ప్రదర్శనలు ప్రదర్శించగా 7లక్షల 39వేల 240 విద్యార్థులు,ప్రజలు గాంధీ సినిమాను వీక్షించారని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె.అశోక్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ పిటిషన్లపై విచారణ పూర్తి.. తీర్పు రిజర్వు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితుడు శివశంకర్‌రెడ్డి బెయిల్ పిటీషన్‌పై సిబిఐ కోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును ఈనెల 29కి సిబిఐ కోర్టు వాయిదా వేసింది.వివేకా హత్య కేసులో మరో నిందుతు సునీల్ యాదవ్ బెయిల్ పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణ సెప్టెంబర్ ఒకటో తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. ఇదే కేసులో నిందితులు భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ పిటీషన్లపై తెలంగాణ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. బెయిల్ పిటీషన్లపై తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.

# 'భగవంత్ కేసరి' మ్యూజికల్ ప్రమోషన్స్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్స్ డెడ్లీ కాంబినేషనర్‌లో ఎదురుచూస్తున్న చిత్రం భగవంత్ కేసరి.. మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం అయ్యాయి. సాహుగారపాటి, హరీష్‌పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ గణేష్ సాంగ్ సెప్టెంబర్ 1న విడుదల కానుంది.. పోస్టర్‌లో మునుపెన్నడూచూడని విధంగా డ్రమ్స్ కొడుతూ బాలకృష్ణ కన్పించారు.. బాలకృష్ణ తెలంగాణ యాసలో డైలాగులు చెబుతూ అలరించారు. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలక పాత్రలో కన్పించనుంది.. దసరా కానుగా ఈచిత్రం అక్టోబర్ 19న విడుదల కానుంది.

## మా 'పుష్ప'కు జాతీయ అవార్డు గర్వంగా ఉంది

### -మైత్రీమూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్



అల్లు అర్జున్‌గారికి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావటం ఆనం దంగా ఉందని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్‌యెర్నేని, వై.రవి శంకర్ సంతోషం వ్యక్తంచేశారు.. 69 ఏళ్లలో తొలిసారి ఒక తెలుగు హీరోకి జాతీయ అవార్డు రావటం, అందులోనూ మేం నిర్మించిన పుష్పచిత్రంతో ఈ అవార్డు రావటం చాలా గర్వంగా ఉంద న్నారు. ఇదొక చరిత్రగా నిలిచి పోతుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి పుష్ప దిరైజ్, ఉప్పెన చిత్రాలు 2021 సంవత్సరానికి మూడు జాతీయ అవార్డులను కైవసం చేసుకుంది.. పుష్పలో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడు అవార్డును ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. జాతీయ అవార్డు అందుకున్న తొలి తెలుగు నటుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. అలాగే పుష్ప చిత్రానికి సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డు గెలుచుకున్నారు. అలాగే జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఉప్పెన చిత్రం అవార్డును కైవసం చేసుకుంది.




# జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్




69వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలను గురువారం రాత్రి న్యూఢిల్లీ లోని నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రకటించారు. క్యాలెండర్ ఇయర్ 2021లో అన్ని భాషల్లో నిర్మించిన ఉత్తమ భారతీయ చిత్రాల కు అవార్డులను ప్రకటించారు. 1 జనవరి 2021 నుంచి 30 డిసెంబర్ 2021 మధ్య సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్ (సిబి ఎస్‌సి) ద్వారా ధృవీకరించబడిన ఫీచర్, నాన్‌ఫీచర్ కేటగిరి సినిమాలు అవార్డులను అర్హమైనవి. 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల పూర్తి విజేతల జాబితాలో ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటీమణు లుగా ఆలియా-కృతి అవార్డులను గెలుచుకున్నారు. ఆర్.మాధవన్ దర్శకత్వం వహిం చి నటించిన రాకేట్రీ చిత్రం ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డును గెల్చుకుంది.

## వివిధ విభాగాల్లో విజేతలు

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: రాకేట్రీ, ఉత్తమ దర్శకుడు : నిఖిల్ మహాజన్, గోదావరి, సంపూర్ణ వినోదాన్ని అందించే ఉత్తమ ప్రజాదారణ పొందిన చిత్రం: ఆర్‌ఆర్‌ఆర్, నేషనల్ ఇంటిగ్రేషన్: ది కాశ్మీర్ ఫైల్స్‌కు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా నర్గీస్‌దత్ అవార్డు, ఉత్తమ




నటుడు: అల్లు అర్జున్ (పుష్ప), ఉత్తమ నటి: ఆలియాభట్, గంగూబాయ్ కతియావాడి మరియు కృతిసనన్ (మిమీ), ఉత్తమ సహాయనటుడు: పంకజ్ త్రిపాఠి, మిమీ, ఉత్తమ సహాయ నటి: పల్లవి జోషి (ది కాశ్మీర్ ఫైల్స్). ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టు భవిన్ రాబారి, (ఛెలో షో), ఉత్తమ తొలి దర్శకుడిగా ఇందిరాగాంధీ అవార్డు: మెప్పడియాన్ (విష్ణుమోహన్), ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప), ఉత్తమ సంగీత దర్శకత్వం (నేపథ్య సంగీతం): ఎంఎం కీరవాణి (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ నేపథ్య గాయకుడు: కాలభైరవ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయా ఘోషల్( ఇరవిన్ విజల్), బెస్ట్ లిరిక్స్: చంద్రబోస్, కొండపాలం దమ్ డాండాం, ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్‌రక్షిత్ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్: శ్రీనివాస్ మోహన్ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ స్టంట్ కొరియోగ్రఫీ: ఆర్‌ఆర్‌ఆర్, ఉత్తమ తెలుగు చిత్రం: ఉప్పెనతోపాటు పలువిభాగాల్లో వివిధ భాషలకు చెందిన చిత్రాలు ఎంపికయ్యాయి. కాగా కోవిడ్-19 కారణం



గా అవార్డుల వేడుకలు రెండేళ్లుగా ఆలస్యం అయ్యాయి. 2022 లో 68 జాతీయ అవార్డులు, క్యాలెండర్ ఇయర్ 2020లో విడుదలైన ఉత్తమ భారతీయ చిత్రాలను సత్కరించారు. తమిళ చిత్రం సూరరై పొట్రు ఉత్తమ చిత్రంగా అత్యున్నత బహుమతిని గెల్చుకుంది. అందరూ ఎదురుచూసిన ఉత్తమ నటుడు అవార్డును పుష్ప మూవీలో నటించిన అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు.. దీంతో ఆయనపై ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ అందరూ కూడ సోషల్‌మీడియా మాధ్యమాల ద్వారా ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకదీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోలుగా తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ సెన్సేషనల్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్.. గత ఏడాది రిలీజై బాక్సాఫీసు వద్ద సంచలన విజయం అందుకోవటంతోపాటు నాటు నాటు సాంగ్‌తో ఏకంగా ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఈమూవీ తాజాగా 69వ జాతీయ అవార్డుల్లో భాగంగా మొత్తం 6 కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది.

## సోనూసూద్ ప్రోత్సాహంతో పైలట్ అయ్యాడు..



సోనూసూద్ తన దాతృత్వంతో, సేవాగుణంతో నిజజీవితంలో హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారు. కాగా పైలట్ కావాలనుకున్న ఒక సామాన్యుడి కలను సాకారం చేశారాయన.. ఆ వ్యక్తి పైలెట్‌గా ఏవియేషన్‌న అకాడమీలో గ్రౌండ్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నారు. సోనూ సూద్ నాకు సహాయం చేశారు.. ఆయ స్ఫూర్తితోనే ఆయన ఫౌండేషన్‌కు అభ్యర్థించిన వెంటనే నేను ఆర్థికసాయం పొందాను.. అని అతను వివరించాడు.. అతన్ని ఒక పైలెట్‌ను చేసింది.

## మళ్లీ ఇంట్రడ్యూస్ అవుతున్నా:

కార్తికేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదరులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శుక్రవారం ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ, ఈచిత్రంలో మరోసారి ఇంట్రడ్యూస్ అవుతున్నానని అన్నారు. ఈ కథను ఆడియెన్స్ వందశాతం ఎంజాయ్ చేస్తారని,




ఆలోచిస్తారని అన్పించింది.. జీవితంపై క్లాక్స్‌కు ఉన్న క్లారిటీ సినిమాలో కన్పిస్తుందన్నారు. ప్రతిసినిమాకు కష్టపడుతున్నానని, ఈసినిమాకు రిలాక్స్ కావచ్చని అన్నారు. నిజాయితీగా ఓ కొత్త సినిమా తీశామనానరు. దీన్ని ప్రేక్షకులు సపోర్ట్‌చేస్తే ఇలాంటి ప్రయోగాలు చేయటానికి మరింత ఉత్సాహం వస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్, బింబిసార దర్శకుడు వశిష్ట మల్లిడి, హీరోయిన్ నేహాశెట్టి, చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని, కలర్‌ఫోటో దర్శకుడు సందీప్‌రాజ్, బేబీ దర్శకుడు సాయి రాజేష్, కార్తీక్ దండు, ఎల్బీ శ్రీరామ్, నటుడు అజయ్ ఘోష్ తదితరులు మాట్లాడారు.

## 'చీటర్' ఫస్ట్‌లుక్ రిలీజ్



యస్ ఆర్‌ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి నిర్మాతగా, బర్ల నారాయణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం చీటర్.. ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని సెప్టెంబర్ 22న విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఈచిత్రం మొదటి ప్రచార చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కిన ఆవిష్కరించారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. దర్శకుడు నారాయణ మాట్లాడుతూ, యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందించినట్టు తెలిపారు. నిర్మాత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మేం అనుకున్నట్టు సినిమా వచ్చిందన్నారు. మా డైరెక్టర్ అనుకున్నదానికంటే బాగా కష్టపడి పనిచేశారన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. సెప్టెంబర్ 22న థియేటర్లలో ఈచిత్రం విడుదల కానుందని అన్నారు.రేఖా నిరోషా, చంద్రకాంత్ దత్త, నరేందర్ నటించారని తెలిపారు.

## 'స్కంద' ప్రీరిలీజ్ థండర్ డేట్

బోయపాటి శ్రీను మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించటంలో దిట్ట.. ఇపుడు స్కంద కోసం ఎనర్జిటిక్, మాస్ ఉస్తాద్ రామ్ పోతినేనితో చేతులు కలిపారు. స్కంద మూవీ కోసం అన్‌బిలీవబుల్‌గా మాసన ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రాపో డిఫరెంట్ షేడ్స్‌లో కన్పిస్తు న్నారు. పోస్టర్స్‌లో అల్ట్రా మాస్‌తో పాటు క్లాసన లుక్స్‌లోనూ అదరగొట్టారు. ఈసినిమా ప్రీరిలీజ్ థండర్ ఆగస్టు 26న విడుదల కానుంది.. పోస్టర్‌లో రామ్, శ్రీలీల బ్యూటిఫుల్



కెమిస్ట్రీ పంచుకున్నారు. రామ్ పంచెకట్టులో కన్పించారు, శ్రీలీల హాఫ్‌శారీలో హోమ్లీగా ఉంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తోశ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న విడుదల కాబోతోంది.

## సైకలాజికల్ థ్రిల్లర్ 'స్పార్క్ లైఫ్'



యంగ్ హీరో విక్రాంత్ హీరోగా నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ స్పార్క్ లైఫ్... మెహరీన్ ఫిర్జాదా, రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. విక్రాంత్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఆయనే డైరెక్ట చేయటం విశేషం.. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈసినిమాకు హృదయం ఫేమ్ హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. మలయాళ విల క్షణ నటుడు సోమ సుందరం విలన్‌గా నటించారు. షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ భారీ పాన్ఇండియా మూవీని వరల్డ్ వైడ్‌గా నవంబర్ 17న రిలీజ్ చేయనున్నారు. నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈసినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఇస్రో యువ శాస్త్రవేత్త బొల్లు మానస ఘనత

ప్రపంచదేశాల ముందు భారతదేశాన్ని గర్వపడేలా చేసిన ఇస్రో చంద్రయాన్-3 ప్రాజెక్టులో మన యువ శాస్త్రవేత్త బొల్లు మానస భాగస్వామిగా ఉన్నారు. విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా జాబిల్లిపై దిగేలా ఇస్రో రూపొందించిన సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ కీలక శాస్త్రవేత్తల బృందంలో ఆమె ఒకరు. నాలుగేళ్లుగా శాస్త్రవేత్తలు చేసిన శ్రమ ఫలించి చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను విజయవంతంగా దించిన తొలి



దేశంగా ప్రపంచ పటంలో భారత్‌ను నిలిపి జాతి యావత్తూ గర్వపడేలా చేయడంలో భాగస్వామి అయి మహిళా శక్తి చాటారు. తెలుగు వారికి, ప్రతిభావంతులైన యువతకు గర్వ కారణమయ్యారు.

**తల్లిదండ్రుల ప్రోత్సాహంతో....**
అమృతలూరుకు చెందిన బొల్లు మానస కేరళలోని తిరువనంతపురం ఐఎస్‌టి కళాశాలలో ఏవియానిక్స్ చదివారు. ఉద్యోగరీత్యా తల్లిదండ్రులు వనజకుమారి, అనిల్‌కుమార్ గుంటూరులో స్థిరపడ్డారు. అమ్మానాన్నల ప్రోత్సాహంతో శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేయాలని పట్టుదలతో కష్టపడి చదివారు. 2014లో కోర్సు పూర్తయిన వెంటనే బెంగళూరు ఇస్రో శాటిలైట్ కేంద్రంలో శాస్త్రవేత్తగా ఉద్యోగంలో చేరారు. చంద్రయాన్-2 ప్రాజెక్టు సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ విభాగంలోనూ ఈమె శాస్త్రవేత్తగా సేవలందించారు. 2019లో ల్యాండర్ చంద్రుడిపై దిగే సమయంలో అదుపు తప్పి కూలిపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. భర్త పవన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా బెంగళూరులో పనిచేస్తున్నారు.

**నాలుగేళ్ల శ్రమ...** ఎట్టి పరిస్థితుల్లోనూ చంద్రయాన్-3 ప్రాజెక్టును విజయవంతం చేసి దేశం, ఇస్రో ప్రతిష్ట పెంచాలని కలలు కన్నారు. నాలుగేళ్లు రాత్రింబవళ్లు శ్రమించారు. చంద్రయాన్-2లో జరిగిన తప్పులు గుర్తించి మళ్లీ పునరావృతం కాకుండా వందల సంఖ్యలో సిమ్యులేషన్స్ చేశారు. ఈసారి నూరుశాతం చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ కాలుమోపేలా సాఫ్ట్‌వేర్ రూపొందించి విజయవంతంగా పరీక్షలు చేశారు. బెంగళూరు ఇస్రో శాటిలైట్ కేంద్రం నుంచి చంద్రాయన్-3 విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై అడుగుపెట్టే సమయంలో శాస్త్రవేత్తల బృందంతో కలిసి పర్యవేక్షిస్తూ తీవ్ర ఉద్విగ్నతకు గురయ్యారు. చంద్రుడిపై ల్యాండర్ విజయవంతంగా దిగగానే సంతోషంతో చప్పట్లు కొట్టారు. నాలుగేళ్ల కష్టం ఫలించినందుకు అనందభాష్పాలు రాల్చారు.

**మానవ సహిత యాత్రకు దోహదం ....**
చంద్రయాన్-3 విజయం ఇస్రో శాస్త్రవేత్తల ఉమ్మడి కృషి వల్లే సాధ్యమైంది. ప్రధాని నరేంద్రమోడీ, దేశ ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. ఈ విజయం చంద్రుడిపై మానవ సహిత యాత్రకు దోహదం చేస్తుంది. భవిషత్తులో అంగారకుడు. ఇతర గ్రహాలపైకి ఇస్రో పంపే మానవ రహిత ల్యాండర్లు, రోవర్లు అడుగు పెట్టడానికి సరికొత్త ఉత్సాహం, ప్రేరణ అందిస్తుంది. సూర్యుడిపైకి త్వరలో ప్రయోగిస్తున్న ఆదిత్య-ఎల్1 విజయవంతం కావడానికి సహచర శాస్త్రవేత్తలతో కలిసి శ్రమిస్తున్నా. అమ్మానాన్నలు, భర్తతో పాటు అత్తమామలు అరుణ, వత్సవత్సలరావు వెన్నుతట్టి ప్రోత్సహించారు. వారి వల్లే ఒత్తిడి తట్టుకుని కష్టపడి పనిచేయగలిగా. ఇంత వరకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై ఏ దేశం ల్యాండర్ దిగలేదు. చంద్రయాన్-3 ద్వారా ప్రపంచంలో ఆ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచి 140 కోట్ల మంది ప్రజలకు గర్వకారణంగా నిలవడంలో నా పాత్ర ఉన్నందుకు చెప్పలేనంత ఆనందంగా ఉంది. ❑

## వరలక్ష్మీ వ్రత వైభవము

**లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం**
**దాసీ భూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం**
**శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం**
**త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసీజాం వందే ముకుంద ప్రియాం !!**


దివ్య తేజోవంతమైన కాంతి కిరణాలతో భూమిని పరిపాలిస్తున్న శ్రీమావిష్ణువు యొక్క అర్థాంగి అవనిపై అడుగుడుగునా దర్శనమిచ్చే ఆమె మరోరూపం మన చలామణిలో నిత్య మన అవసరాలు తీర్చుకుంటున్న ధనం. ఆ ధనలక్ష్మిని ప్రత్యేక విధానంలో సేవించుకునే పర్వదినం శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం. శ్రావణ మాసం పూర్తి విష్ణు సంబంధ మాసం. కలియుగంలో వెలసిన తిరుమలేశుని జన్మ నక్షత్రమైన శ్రణం అనుసరించి వచ్చిన మాసం శ్రావణమాసం. ఈ మాసంలోనే ద్వారకానాథుని జన్మతిథి మొదలగు ప్రత్యేక విశేషాంశాలు కలిసిన మాసం మరియు సాక్షాత్తు లక్ష్మీదేవికి ప్రీతికరమైన మాసం. గౌరీ సంబంధ వ్రతములు చేపట్టి నిత్య సుమంగళిగా జీవితాన్ని ప్రసాదించమని ఆ పార్వతీదేవిని అభ్యర్థించే ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చు శుక్రవారం సముద్రరాజు కుమార్తై, శ్రీరంగుని అర్థాంగిగా విష్ణువు మనసులో ప్రతిష్ఠింపబడిన లక్ష్మీదేవిని వరలక్ష్మీగా సమస్త దేవతలు, మానవులు కొలుచుకుందురు. ఈ వ్రతమును సంకల్పించుకునేవారు ముందురోజు ఇల్లూ,



వాకిలీ శుభ్రం చేసుకొని, గడపలకు పసుపు కుంకుమలు అద్ది, గుమ్మానికి మామిడితోరణాలు కట్టి సిద్ధం చేసుకోవాలి. సూర్యోదయానికి ముందే మహాలక్ష్మీ ప్రతీ ఇంటికి తిరుగుతూ ఏ ఇంటి ముంగిట అలికి, ముగ్గులతో అలంకరించి వుంటుందో, ఆ ఇంటిలోనికి ప్రవేశిస్తుందని విష్ణుపురాణంలో చెప్పినట్లు తెలుస్తోంది. అంతులేని ఐశ్వర్యానికి, సిరి సంపదలకు, పుత్రపౌత్రాభివృద్ధికి, కీర్తి ప్రతిష్టలకు, విద్యావ్యాపారాభివృద్ధికి తోట్పాటు నందించే మహత్తర వ్రతము వరలక్ష్మీ వ్రతము.

**సర్వార్థ సాధనకరీ ధానుర్ధారణీ కామలా**
**కరుణాధార సంభూతా కమలాక్ష శశిప్రియా !!**

భూలోకంలో ప్రతీ హైందవ స్త్రీ తప్పక ఆచరించదగిన, అమ్మ ఆశీస్సులు అందుకొను అవకాశం కలిగినది. శ్రావణ శుక్రవారము వ్రతము. అయితే విధివిధానాలు పాటిస్తూ ఈ శ్రావణమాస శుక్రవారాలు మహాలక్ష్మిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ప్రత్యేకించి పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారము జరుపుకునే వరలక్ష్మీ వ్రతము అత్యంత ఫలదాయకమైనది. ఈ వ్రతమును ఆచరించు స్త్రీలు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి తలకు నువ్వులనూనె రాసుకొని ముఖమునకు, కాళ్లకు, మంగళసూత్రములకు పసుపు రాసుకొని స్నానాదికాలు ముగించుకొని, పరిశుభ్రమైన వస్త్రము ధరించి పూజ ప్రారంభం



చేయాలి. ఈ పూజ చేయు మహిళలు వ్రతము పూర్తియగువరకు నిరాహారముగా నుండి పూజ జరుపవలెను. చక్కటి కలశను ఏర్పాటు చేసుకోవలెను. ఒక కొబ్బరి కాయను ఎంచుకొని, పసుపురాసి, కుంకుమతో అలంకరించి రాగి, వెండి, ఇత్తడి, బంగారంతో చేసిన ఏదో ఒక పాత్రను తీసుకుని పవిత్రమైన నీటితోకాని, బియ్యంతో కాని నింపి, దానికి సిద్ధం చేసుకున్న కొబ్బరికాయను అమర్చి, ఆ కొబ్బరిపై క్రొత్త వస్త్రం చుట్టవలెను. కలశమునకు చీర కట్టి అలవాటు ఉన్నట్లయితే, కొంచెం పెద్ద కలశం తీసుకుని, దానిని అలంకరించుకోవచ్చును. మనం గుర్తుంచుకోవలసిన భక్తి ప్రధానము పూజకు సిద్ధం చేసుకొన్న స్థలంలో వరలక్ష్మిని నిలిపి,యధావిధిని, ఆ రోజువున్న మంచి సమయంలో పూజ చేయాలి.

**లక్ష్మీ స్తుష్టిర్మ హాధీరా శాంతిరాపూరణేనవా**
**అనుగ్రహా శక్తిరాద్యా జగజ్జేష్టా జగద్విది !!**

శక్తిని అనుసరించి అష్టోత్తరంతో కాని, సహస్రంతో గాని పూజ చేసుకొనవచ్చును. షోషశపూజ మాత్రం విధిపూర్వకంగా చేయాలి. లభ్యతను అనుసరించి తొమ్మిది రంగుల పువ్వులు, నవధాన్యాలు ఉపయోగించటం శ్రేష్టము. పూజలో నవతోరం గ్రంధి పూజ చేయాలి. ఇందులో 9 ముడులు ప్రధానము. ఏదైనా ఒక రకం పువ్వులను ఉపయోగించ వచ్చును లేదా తొమ్మిది రకములు పుష్పము =లతో చేసుకొనవచ్చును. తోరగ్రంధికి ప్రత్యేక మంత్రముతో అర్చించి ధరించవలెను. వ్రతఫలము సంపూర్ణముగా లభించుటకు, ఆ వరలక్ష్మి అనుగ్రహం సిద్ధించుటకు మూడు తోరములను తయారుచేసుకొని, సాక్షాత్తు అమ్మవారిగా భావించే పుణ్యస్త్రీకి ఒకటి, వరలక్ష్మికి ఒకటి, తాను ఒకటి ధరించవలెను.

**అసంతా వైష్ణవీవ్యక్తా విశ్వానందా వికాసినీ!**
**శక్తిర్విభిన్న సర్వార్తి సముద్ర పరితోషిణి**

తోరం ధరించేటప్పుడు పఠించవలసిన మంత్రము బధ్నామి దక్షిణ హస్తే నవ సూత్రం శుభప్రదం పుత్రపౌత్రాభివృద్ధించ దేహిమే రమే పూజకు సిద్ధం చేసిన స్థలంలో తమలపాకులోగాని, వెండి పళ్లెంలోగాని, రాగి పళ్లెంలోగాని పసుపు గణపతిని పెట్టి, పూజ ప్రారంభించాలి. 'శుక్లాంభరం ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే' అని ఆదిదేవుని ప్రార్థించి, అనంతరం మహాలక్ష్మిని వ్రతనియమాను సారంగా పూజించి, నైవేద్య, చందన తాంబూలాది సత్కార్య నిధులను చేయవలెను. మనకు అందుబాటులోవున్న నైవేద్యాన్ని భక్తితో సమర్పించవచ్చును ఫలములు, పాయసము, పాలు తేనె మొదలైనవి సమర్పించవచ్చును. అలాగే పూజావిధిలో వస్త్రం సమర్పించేటప్పుటు పట్టు వస్త్రాన్నే సమర్పించనవసరం లేదు. అందుబాటులోని కొత్త వస్త్రం ఏదైనా సమర్పించవచ్చును. ఆభరణ సమర్పణ



విషయంలో కూడా స్వర్ణాభరణముల అవసరం లేదు. వాటి స్థానంలో మంచి పుష్పాలు సమర్పించవచ్చును. విధి విధానం ప్రకారం, భక్తితో, వరలక్ష్మిని పూజించినట్లుయితే, సంపదలు, సౌభాగ్యము సిద్ధిస్తాయి. పూజానంతరము సూతపౌరాణికుడు, శౌనకాది మహర్షులద్వారా పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పిన దారుమతిదేవి కథను



చదువవలెను. కథను చదివేటప్పుడు అక్షతలు చేతిలో నుంచుకొనవలెను. తరువాత అక్షతలు అమ్మవారి పాదాలవద్ద నుంచి వాటిని శిరస్సుపై ధరించ వలెను. ఆ వరలక్ష్మిదేవికి నవవిధ ప్రదక్షణలు చేసినట్లయితే, ఒక్కొక్క ప్రదక్షిణకు ఒక్కొక్క ఫలితము సంప్రాప్తిస్తుంది. మహాలక్ష్మి అనుగ్రహం కోసం ముత్తయిదువులకు వాయనం ఇవ్వవలెను. ఈ క్రింది శ్లోకం చదువుతూ చేస్తే మంచిది.

**వాయన విధి ఏవం సంపూజ్య కల్యాణీం వరలక్ష్మీ స్వశక్తత దాతవ్యం ద్వాదశాపూపం వాయనం పి ద్విజాతయే !!**

**వాయనదాన మంత్రము:** ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వైదదాతిచ, ఇందిరాతారకోభాభ్యమిందిరాయే నమో నమ: ఈ వాయనంలో పరావర్తనము చెందిన అనగా నానబెట్టిన శనగలు, రెండు పళ్ళు, అరటి పళ్ళు లేక నారికేళం, 5 తమలపాకులు, 2 వక్కలు, పదకొండు రూపాయల దక్షిణ, 5 లవంగాలు, 5 ఏలకులు, గాజులు, కాటుక, పసుపు, కుంకమలు, కలిగినచో చీర లేక జాకెట్లు, సిద్ధం చేసిన తొరంగ్రంది, పుష్పములు వాయనముగా దానమిచ్చి, వారినుంచి అమ్మవారి తరపు ఆశీర్వచనం పొందవలెను. అనంతా వైష్ణవీ వ్యక్తా విశ్వానందా వికాసినీ శక్తిర్విభిన్న సర్వార్తి సముద్రపరితోషిణీ సర్వం సన్మాంగళాని భవస్తు. సర్వం వరలక్ష్మీ దేవతార్పణమస్తు.

డా. దేవులపల్లి పద్మజ

## అమ్మవారి అలంకరణ కోసం











వరలక్ష్మీ వ్రతానికి అమ్మవారి రూపాన్ని సిద్ధం చేసుకోవడం చాలామందికి అలవాటు. చేతులు, పాదాలకు కర్ర, అట్టముక్కల్ని ఉపయోగించడం. కొన్ని నగల్ని స్వయంగా సిద్ధం చేయడం లాంటివి చేస్తుంటాం. కానీ ఎంత శ్రమ! దీన్నే సులభం చేస్తామంటున్నారు తయారీ దారులు. చేతులు, పాదాల నుంచి సెమీ రూపాలు, నగలు అన్నింటినీ సెట్లుగా అమ్ముతున్నారు. మీకు అనువైనవేవో ఎంచుకోండి.







## పూర్ణం సమర్పయామి

శ్రావణమాసంలో పూజలు, పిండివంటలు, బంధుమిత్రుల సందడితో ఇల్లంతా కోలాహలంగా ఉంటుంది కదూ! అందులోనూ ఈసారి శుక్రవారం వరలక్ష్మీ వ్రతం. అమ్మవారికి పాయాసం, పులిహోర, గారెల్లాంటి నైవేద్యంతోపాటు కొంచెం ప్రత్యేకంగా ఈ వివిధ రకాల పూర్ణాల్లో మీకు నచ్చినవి ప్రయత్నించండి. దేవీ అనుగ్రహం పొందండి.

### అలసందల పూర్ణం :

**కావలసినవి :** మినపగుండ్లు , అలసందలు, బెల్లం- 1 కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, పచ్చి కొబ్బరి తురుము-పావు కప్పు, యాలకుల పొడి-చిటికెడు, ఉప్పు-తగినంత, నూనె.

**తయారి :** బియ్యం, మినపగుండ్లు నాలుగు గంటలపాటు నానబెట్టి రుబ్బాలి. ఉప్పువేసికలిపి మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. అలసందలు కూడా నాలుగు గంటలు నానబెట్టి 2 కప్పుల నీళ్లు పోసి కుక్కర్‌లో నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. నీళ్లుంటే తీసేసి బెల్లం తురుము వేసిగ్రైండ్ చేయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నెయ్యివేసి బెల్లం, అలసందల మిశ్రమాన్ని చిన్నమట మీద ఉండ కట్టకుండా ఉడికించాలి. నాలుగు నిమిషాల రత్వాత పచ్చికొబ్బరి తురుము, యాలకుల పొడి, వేసి గట్టిపడిన తర్వాత దించాలి. చల్లారాక చిన్న ఉండలు గా చేసి పిండిలో ముంచి, మంచి రంగు వచ్చేవరకు వేయించుకోవాలి.



### పెసర పప్పు పూర్ణం..

**కావలసినవి :** పెసరపప్పు, బెల్లం, పచ్చి కొబ్బరి తురుము, మినప గుండ్లు-ఒక కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, ఉప్పు-చిటికెడు, యాలకుల పొడి-కొద్దిగా, నెయ్యి - చెంచా, నూనె.

**తయారీ :** ముందుగా బియ్యం, మినపగుండ్లు నాలుగు గంటలు నానబెట్టి ఉప్పు వేసి రుబ్బి పెట్టుకోవాలి. నానబెట్టిన పెసర పప్పును కొద్దగా బరకగా రుబ్బుకోవాలి. ఈ పిండిని ఇడ్లీల్లా వేసి ఆవిరి మీద ఉడికించాలి. కుక్కర్ చల్లారాక ఇడ్లీలు తీసి మెదపాలి. బెల్లంలో కప్పు నీరు పోసి తీగ పాకం పట్టుకోవాలి. మెత్తగా చేసుకున్న పెసర ఇడ్లీపిండిని పాకంలో వేస్తూ ఉండలు లేకుండా కలపాలి. కొబ్బరి తురుము, యాలకుల పొడి, నెయ్యి కూడా వేసి పూర్ణంపిండి గట్టిపడిన తర్వాత దించాలి. ఈ మిశ్రాన్ని చిన్న ఉండలుగా చేసి, పిండిలో ముంచి కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

### శనగపప్పు పూర్ణం

**కావసలినవి :** శనగపప్పు, మినపగుండ్లు, బెల్లం- కప్పు చొప్పున, బియ్యం-ఒకటింబావు కప్పు, ఉప్పు, తగినంత, నెయ్యి-చెంచా, యాలకులపొడి-చిటికెడు, నూనె-వేగడానికి సరిపడా.

**తయారీ :** మినపగుండ్లు, బియ్యం, శనగపప్పులను విడివిడిగా నానబెట్టాలి. 4 గంటలతర్వాత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసి 2 గంటలు పక్కన ఉంచాలి. శనగపప్పును కుక్కర్‌లో 4 విజల్స్ వచ్చేవరకు ఉడికించి, నీరు వడకట్టాలి. చల్లారాక పప్పు గుత్తితో మెదపాలి లేదా మిక్సీలో బరకగా వచ్చేట్టు గ్రైండ్ చేసుకోవాలి. అదే కుక్కర్‌లో పప్పుతో పాటు బెల్లం వేసి చిన్న మంట మీద కలుపుతూ ఉడికించాలి. ఇందులో యాలకుల పొడి వేసి, పిండి గట్టి పడుతున్నప్పుడు నెయ్యి వేసి దించాలి. చల్లారాక మనకు కావలసిన సైజులో ఉండలు చుట్టి, తయారుచేసుకున్న పిండిలో ముంచి కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

### కేసరి పూర్ణం

**కావలసినవి :** మినపగుండ్లు, బొంబాయి రవ్వ, బెల్లం-1 కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, యాలకుల పొడి-చిటికెడు, పచ్చ కర్పూరం- కొద్దిగా, ఉప్పు, నూనె.

**తయారీ :** నాలుగు గంటల పాటు బియ్యం, మినపగుండ్లు నానబెట్టి రుబ్బి, ఉప్పు వేసికలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నెయ్యి వేసి ఉప్మా రవ్వను సన్న సెగ మీద కమ్మటి వాసన వచ్చే వరకు వేయించాలి. బెల్లం కరిగించి వడపోసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో 2 కప్పుల నీళ్లు పోసి మరగుతున్నప్పుడు వేయించిన ఉప్మా రవ్వ, కరిగించిన బెల్లం వేసి చిన్న మంట మీద ఉడికించాలి. రవ్వ దగ్గరపడ్డాక యాలకుల పొడి, పచ్చకర్పూరం, నెయ్యి వేసి దించాలి. ర్వ కేసరి చల్లబడ్డాక చిన్న ఉండలుగా చేసుకొని పిండిలో ముంచి బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి. ❑

## భావోద్వేగాలను అర్థం చేసుకునేలా..

ఎదుటివారి భావోద్వేగాలకు అనుగుణంగా స్పందించడం, మనలోని భావాలను పంచుకోవడం వంటివన్నీ పిల్లలకు చిన్న వయసు నుంచే నేర్పించాలి. అప్పుడే వారు ఆత్మవిశ్వాసంతో నిలబడగలరు. అదెలాగంటే...

**అభినందించండి:** పిల్లలు చేసే మంచి పనుల్ని గుర్తించండి. వారిని అభినందించండి. ముఖ్యంగా వాళ్ల ఎదుటివారిపట్ల ఏ కాస్త జాలీ, దయా, ప్రేమా చూపిస్తున్నా వారిని ప్రోత్సహించండి. ఒకవేళ కోపం, ఆసూయలాంటివి ఉంటే వెంటనే తప్పని చప్పొద్దు. వాటివల్ల వాళ్ల శరీరంలో ఏర్పడుతున్న మార్పుల్ని గమనించమని చెప్పండ. అవి ఎలాంటి చెడుని కలిగిస్తాయో వివరించండి. ఇవన్నీ వారు తమని తాము నియంత్రించుకోవడానికి సాయపడేవే.

**హత్తుకోండి:** ఒక్కోసారి పిల్లలతో గడిపే సమయం ఉండదు. అది వారిలో స్కిన్ హంగర్‌కి కారణమవ్వొచ్చు. ఈ పరిస్థితి ఉద్వేగాలపై అదుపు కోల్పోయేలా చేస్తుంది. కాబట్టి వయసుతో నిమిత్తం లేకుండా పిల్లలు మూడీగా ఉన్నప్పుడు వారిని దగ్గరకు తీసుకోండి. అభద్రత దూరమవుతుంది.

**ఇవన్నీ ఉండాలి...** పరీక్షా భయం, ఇంకేవైనా కోపతాపాలు ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని తగ్గించేందుకు వారికి కొన్ని అభిరుచుల్ని అలవాటు చేయాలి. సంగీతం వినడం, చిత్రలేఖనం, నడవడం, డైరీ రాయడం ఇవన్నీ అలాంటి అలవాట్లే, వ్యాయామం, యోగా, ధ్యానాన్ని కూడా వాళ్ల జీవితంలో భాగం చేయగలిగితే ఉద్వేగాల విషయంలో పట్టుసాధించినట్లే.



**ప్రత్యేకత గుర్తించండి:** ఇంగ్లీష్, సైన్సుల్లో మీ పాప వెనుకబడి లెక్కల్లో మాత్రం అద్భుతంగా రాణిస్తోందా!చదువుపై ఆసక్తి తగ్గి ఆటలు బాగా ఆడుతోందా! ఆ నైపుణ్యమ ఆమె ప్రత్యేకత దాని గుర్తించి మరింగా ప్రోత్సహించండి. మిగతావాటిపై ఇంకాస్త శ్ర పెట్టి శ్రించేందుకు ఈతం ఇవ్వండి. భావోద్వేగాలు అదుపు తప్పకుండా ఉంటాయి. ఉన్నతంగానూ ఎదగగలుగుతుంది.



## పచ్చిగానే తినేయండి !

డ్రైఫ్రూట్స్ బాదం, కాజూ, కిస్‌మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను నూనె/నెయ్యిలో లేదా పాన్‌లో మామూలుగా కూడా వేయించకూడదు. ఇలా చేస్తే వాటిలోని కెలోరీలు రెట్టింపవుతాయి. ఊబకాయం వస్తుంది. అందువల్ల వాటిని మామూలుగానే తినాలి. రోజూ వీటిని ఓ గుప్పెడు నానబెట్టి తీసుకోవడం వల్ల మహిళలు బలంగా మారతారు.

**ఎర్ర క్యాప్సికం ..** ఎర్ర క్యాప్సికాన్ని వండకుండా, వేయించకుండా తింటేనే మేలంటున్నారు నిపుణులు. విటమిన్-సి మెండుగా ఉండే ఈ కూరగాయను వేడిచేస్తే పోషకాలన్నీ పోతాయి. కాబట్టి పచ్చిగా, సలాడ్లలో కలిపి తీసుకుంటే సరి. ❑

# ఫిడే చెస్‌ఛాంపియన్‌గా కార్ల్‌సన్



**బాకు(అజర్‌బైజాన్):** ఫిడే చెస్ ప్రపంచకప్ ఛాంపియన్‌గా ప్రపంచనంబర్‌వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ నిలిచాడు. భారత యువ ఆటగాడు ప్రజ్ఞానంద చివరిలోఒత్తిడికి గురికావడంతో విజేతగా రాణించలేకపోయాడు. టైబ్రేక్‌కువెళ్లిన ఫైనల్‌లో కార్ల్‌సన్ దూకుడు చూపించాడు. తొలి రెండుమొదటి మ్యాచ్‌లోనే విజయం సాధించిన కార్ల్‌సన్ రెండోమ్యాచ్‌లోప్రజ్ఞానందకు అవకాశం ఇవ్వలేదు. దీనితోడ్రాకు ఇద్దరూ అంగీకరించారు. ప్రపంచ ఛాంపియన్‌గా నిలవాలని భావించినప్రజ్ఞానంద రన్నరప్‌గా వెనుదిరిగాడు. విజేతగా నిలిచిన కార్ల్‌సన్‌కు రూ.91 లక్షలు, రన్నరప్ ప్రజ్ఞానంద రూ.66 లక్షల ప్రైజ్‌మనీని సొంతంచేసుకుంటారు. కార్ల్‌సన్‌కి ఇదే తొలి వరల్డ్‌కప్ కావడం గమనార్హం. ఫైనల్‌మ్యాచ్ మొత్తం చివరివరకూ ఉత్కంఠగానే సాగింది. తొలుత తెల్లపావులతో పాడిన ప్రజ్ఞానంద ఆరంభంలో కార్ల్‌సన్‌ను ఒత్తిడికిగురిచేసాడు. అయితే సమయం ముగిసేకొద్దీ కార్ల్‌సన్ తన సీనియారిటీని చూపించాడు. దీనితో ఇదే రౌండ్‌లోరెండోమ్యాచ్‌లో విజయం సాధించి ప్రజ్ఞానంద పుంజుకోవాల్సిన అవసరం వచ్చింది. ఇక రెండోగేమ్‌లో కార్ల్‌సన్ తెల్లపావులు, ప్రజ్ఞానంద నల్లపావులతో బరిలోకి దిగారు. అంతకుముందు కార్ల్‌సన్, ప్రజ్ఞానంద మధ్య ఫైనల్‌లో రెండు క్లాసికల్‌గేమ్‌లు డ్రాగా ముగియడంతో టైబ్రేక్లఓభాగంగా ఈరోజు ర్యాపిడ్‌రౌండ్ నిర్వహించారు. తొలిగేమ్ కార్ల్‌సన్ విజేతగా వస్తే రెండోగేమ్‌డ్రాగాముగిసింది. ఒకవేళ రెండోగేమ్ ప్రజ్ఞానంద గెలిస్తే పోరు బ్లిట్జ్‌రౌండ్‌కు వెళ్లేది. కానీ ప్రజ్ఞానంద డ్రాచేసుకోవడంతో కార్ల్‌సన్ విజేతగా నిలిచాడు. ఇప్పటికే ఐదు పర్యాయాలు వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన 30 ఏళ్లనార్వే గ్రాండ్‌మాస్టర్ కార్ల్‌సన్‌కు కెరీర్‌లో ఇదే తొలి ఫిడే వరల్డ్‌కప్ టైటిల్.అటు గతంలో పలుమార్లు కార్ల్‌సన్‌ను ఆన్‌లైన్‌చెస్‌లో ఓడించిన ప్రజ్ఞానంద ప్రపంచకప్ సమరంలోముఖాముఃపోరులో ఓడించలేకపోయాడు. దీనితో ప్రపంచకప్ గెలవాలన్న కలలు నెరవేర్చుకోలేకపోయాడు.

## మణికట్టు స్పిన్నర్ చాహల్ లేకపోవడం మంచిదే

### పాక్ మాజీ బౌలర్ డానిష్ కనేరియా



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ కోసం టీమిండియాలో మణికట్టు స్పిన్నర్‌యుజ్వేంద్ర చాహల్‌కు స్థానం లభించకపోవడంపై పలువురుమాజీలు విమర్శలు గుప్పిస్తుంటే పాక్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా మాత్రం బిసిసిఐ,సెలక్టర్ల తీరును సమర్థించాడు.
మిడిల్ ఓవర్లలో వికెట్లు తీస్తూ జట్టుకు అవసరమైన సమయంలో రాణిస్తున్నాడని, చాహల్‌ను కాదని సెలక్టర్లు కుల్దీప్‌ను ఎంపికచేసి సరైన నిర్ణయం తీసుకున్నట్లు ఈ మాజి బౌలర్ కనేరియా అన్నాడు.




ఆసియాకప్‌లో మణికట్టు స్పిన్నర్‌ఉ ఎంపికచేయకపోవడమే మంచిదయిందని ఈ లెగ్‌బ్రేక్ స్పిన్నర్ సంచలన వ్యాఖ్యలు చేసాడు. అయితే ఇద్దరు మణికట్టు స్పిన్నర్లకు స్థానంలేదని ఇకపై కుల్‌చా ద్వయాన్ని ఒకేసారి చూడలేమన్నారు. అలాగే మాజీ స్పిన్నర్ హర్భజన్, సునీల్ గవాస్కర్‌వంటి దిగ్గజాలు చాహల్‌ను జట్టులోకి తీసుకోకపోవడంపై విమర్శలుచేసారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా స్పిన్నర్లలో చాహల్‌కు మించిన మొనగాడులేడని అలాంటిది తనకు జట్టులో చోటు లేకపోవడం ఏంటని బజీ ఫైర్ అయ్యాడు. ఈనేపథ్యంలోకనేరియా సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థిస్తూ వ్యాఖ్యలుచేయడం గమనార్హం.

## ఈఫిల్‌టవర్ వద్ద ఊర్వశి ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణ




**ముంబయి:** క్రికెట్‌ప్రేమికులకుపరిచయం అక్కర్లేని బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా. రిషబ్‌పంత్‌ను నెట్టింట తనదైనశైలిలో ఆటాడుకున్న ఊర్వశి ఇపుడు వరల్డ్‌కప్‌ప్రమోషన్‌లో భాగంగా ట్రోఫీని అన్నిదేశాల్లోను తిప్పుతోంది. తాజాగాఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌కు చేరిన ప్రపంచకప్‌ట్రోఫీని చారిత్రక ఈఫిల్‌టవర్‌ముందు ఊర్వశి ఆవిష్కరించింది.ప్రపంచకప్‌నును విదేశాల్లో ఆవిష్కరించిన తొలినటిగా ఊర్వశి రికార్డుసాధించింది. ఇలా వరల్డ్‌కప్ ట్రోఫీతో ఉన్న ఫోటోలను ఊర్వశి తన సోషల్‌మీడియా ఖాతాల్లో పంచుకుంది. తనకు అవకాశం ఇచ్చిన ఐసిసికి ధన్యవాదాలుతెలిపింది. ప్రపంచకప్ 2023 ట్రోఫీని ఆవిష్కరించిన తొలి యాక్టర్ ప్యారిస్‌లోని ఈఫిల్‌టవర్‌వద్ద థాంక్యూ ఐసిసి అని ఆమె ఫోటోలు షేర్‌చేసింది. ఊర్వశి షేర్‌చేసిన ఫోటోలతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. నువ్వు భారత్ గర్వించదగ్గ వజ్రానివి అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరయితే ఇప్పటివరకూ నువ్వుషేర్‌చేసిన ఫోటోల్లో ఇదే బెస్ట్ అంటూ మెచ్చుకుంటున్నారు. వరల్డ్‌కప్ ఆవిష్కరించే ఘనత సాధించడంతోనే ఊర్వశి రౌతేలా ఘనత అర్థం అవుతోందని మరికొందరుఫ్యాన్స్ షేర్‌చేసారు.

## యోయోటెస్ట్‌లో కోహ్లీకి మంచి స్కోర్!




**ముంబయి:** ఆసియాకప్ టోర్నీకోసం నిర్వ హించిన యోయో టెస్ట్‌లో మాజీ కెప్టెన్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ మంచి స్కోరు సాధిం చాడు. టీమిండియాకు మొత్తంగా యోయో టెస్టనిర్వహించారు. ఒకప్పుడు జట్టులోకి ఎంట్రీ కావాలంటే యోయోటెస్టులో బిసిసిఐ నిర్దేశించిన స్కోరును తప్పనిసరిగా సాధించాలి. కానీ ప్రస్తుతం ఈటెస్టుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదర. ఈ టెస్టులు మరీ కఠినంగా ఉన్నాయన్న విమర్శలనేపథ్యంలో ఈనిర్ణయం తీసుకున్నారు. అయితే ఫిట్‌నెస్‌పరంగా విరాట్‌కోహ్లీ ఎంతో కఠినంగా ఉంటాడు. అందుకే మైదానంలో చిరుతలా కదులుతుంటాడని చెపుతుంటారు. తాజాగా తన యోయోటెస్ట్ ఫలితాలను సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. ఈ టెస్టులో తన స్కోరు 17.2గా వచ్చిందని విరాట్ తెలిపాడు. బిసిసిఐ కనీసం 16.5 పాయింట్లు రావాలని ఆటగాళ్లకు చెపుతోంది. మినీ టోర్నీ సన్నద్ధతకోసం బెంగళూరు క్యాంప్‌కువెళ్లిన ఆటగాళ్లు యోయోటెస్ట్‌ను పాటించారు. ఐర్లాండ్ వెళ్లిన టీమిండియా జట్టు బ్యాటర్లుమినహా ఇతరులంతా జట్టులోకి వస్తారని బిసిసిఐ వెల్లడించింది. ప్రధాన కోచ్‌రాహుల్‌ద్రవిడ్‌తోపాటు ఇతర సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటారని బిసిసిఐ వెల్లడించింది. ఐర్లాండ్ సిరీస్ ఆడిన వారు మినహా ఇతరులంతా ఎన్సీఏకు రావాలని ఆదేశాలు జారీ అయిన సంగతి తెలిసిందే.

## భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వం నిరవధిక రద్దు




**న్యూఢిల్లీ:** రెజ్లింగ్ విభాగంలో ప్రపంచవేదికపై భారత్‌కు షాక్ తగిలింది. భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వాన్ని నిరవధికంగా సస్పెండ్‌చేస్తున్నట్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌ప్రకటించింది. సమాఖ్య ఎన్నికలు నిర్వమించడంలో డబ్ల్యుఎఫ్ఐ విఫలం అయినందుకు ప్రతిగా ఈనిర్ణయం తీసుకున్నట్లు యూడబ్ల్యుడబ్ల్యు వెల్లడించింది. ఈ పరిణామాలతో భారత రెజ్లర్లు రాబోయేప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు వీలు ఉండదు. సెప్టెంబరు 16 నుంచి ప్రారంభం అయ్యే ప్రపంచ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారతరెజ్లర్లుతటస్థ అథ్లెట్లుగా పోటీ పడాల్సి ఉంటుంది. డబ్ల్యుఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు నిర్వహించనందుకుగాను సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు యుడబ్ల్యుడబ్ల్యు భారత సమాఖ్యకు రాత్రి సమాచారం ఇచ్చిందని భారత ఒలింపిక్‌అసోసియేషన్ ప్రతిని ధులు తెలిపారు. మాజీ చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై వమిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలతో డబ్ల్యుఎఫ్ఐ వివాదంలో చిక్కుఉంది. ఈక్రమంలోనే శరణ్‌సింగ్‌ను పదవినుంచి తప్పించాలని ఆందోళనచేయడంతో డబ్ల్యుఎఫ్ఐ ప్యానెల్‌ను ఐఒఎ రద్దుచేసింద.ఇ తర్వాత నిర్వహణబాధ్యతను ఆడ్‌హాక్‌కమిటీకి అప్పగించింది. ఆగస్టు 27న ఈ కమిటీ ఏర్పాటుకాగా అక్కడినుంచి 45 రోజుల్లోగా డబ్ల్యుఎఫ్ఐ ప్యానెల్‌కు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని తేలింది.
దీనిపై ఏప్రిల్ 28న యునైడెట్ వరల్డ్ రెజ్లింగ్ స్పందిస్తూ గడువులోగా ఎన్నికలు పూర్తిచేయాలని లేదంటే సస్పెన్షన్‌వేటు వేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. అయితే అప్పటినుంచి పలుకారణాలతో ఈ ఎన్ని కలు వాయిదాపడుతూ వస్తున్నాయి. చివరిసారిగా ఆగస్టు 12వ తేదీ ఎన్నికలు నిర్వహిస్తామనిప్రకటించగా దానికి ఒకరోజు ముందు పంజాబ్ హరియాణా హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. దీనితో ఎన్నికలు మరోసారి వాయిదాప డ్డాయి. ఈ క్రమంలోనే ప్రపంచ రెజ్లింగ్ సంఘం భారత సభ్యత్వంపై వేటువేసింది.

## వన్డేప్రపంచకప్ ధోనీ ఒక్కడివల్లే రాలేదు!

### మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్




**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఒక్కడివల్లనే వన్డేప్రపంచకప్ రాలేదని, జట్టు సమిష్టి ప్రదర్శనతోనే చరిత్రాత్మక విజయం సాధించామని మాజీఓ పెనర్ గౌతమ్‌గంభీర్ స్పష్టంచేసాడు. జట్టులో వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతమాత్రం మంచిదికాదన్నాడు. దురదృష్టంకొద్దీ భారత్‌లోజట్టుకంటే వ్యక్తులకే అధికప్రాధాన్యత ఇస్తారని తెలిపాడు. వ్యక్తిపూజ ఎక్కువకావడంతోనే టీమిండియా పదేళ్లుగా ఒక్క ఐసిసి టైటిల్ గెలవలేకపోయిందన్నాడు. జాతీయ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన గంభీర్ 2011 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టులోప్రతి ఒక్కరూ రాణించారని, కానీ అందరూ ధోనీ కొట్టిన విన్నింగ్ సిక్స్‌గురించేమాట్లాడతారని అసహనం వ్యక్తంచేసాడు. యువరాజ్‌సింగ్‌కు ఇచ్చే క్రెడిట్ ఇవ్వలేదని, జహీర్‌ఖాన్, సురేష్‌రైనా, మునాఫ్ పటేల్‌ల పరిస్థితికూడా అదేనని చెప్పిన గంభీర్ ఆటోర్నీలో సచిన్ టెండూల్కర్ అత్యధికపరుగులు చేసాడని, దానిగురించి ఎవ్వరూ మాట్లాడరని అన్నాడు. ధోనీ కొట్టిన ఒక సిక్సర్‌గురించే మీడియా మాట్లాడుతుందని ఈనేపథ్యంలో జట్టును విస్మరించారన్నారు. ఆనాడు శ్రీలంకతో వాంఖడేలో జరిగిప ఫైనల్‌లో ధోనీ కొట్టిన సిక్స్‌తో టీమిండియా కప్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 50ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 2764 పరుగులుచేసింది.కెప్టెన్ మహేల జయవర్ధనే 88 బంతుల్లో 13 ఫోర్లతో 103 నాటౌట్‌గా నిలిచాడు. లక్ష్యఛేదనలోభారత్ వీరేంద్ర సెఒహ్వాగ్ ఔట్ అయ్యాడు.సచిన్ టెండూల్కర్ వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. ఈస్థితిలో గౌతమ్ గంభీర్ 122 బంతుల్లో 9 ఫోర్లుతో 97 పరుగులుచేసాడు. ఆనాటి యువప్లేయర్ కోహ్లీతో 35 పరుగులుచేసి ఇన్నింగ్స్‌ను చక్కబరిచాడు. చివరకు 48.2 ఓవర్లలోనే 277/4 స్కోరుతో మ్యాచ్‌ముగించారు.


## బంగారం ధరల పెరుగుదలకు కారణాలివే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రపంచవ్యాప్తంగా బులియన్ రేట్లు పెరుగుతున్నాయి. ప్రధానంగా పెరుగుతున్న వడ్డీరేట్లతో డెట్ మార్కెట్లలో ఈల్డ్స్ భారీగా పెరగడంతో గోల్డ్ రేట్లు దూకుడు పెంచాయి. ఈక్విటీల నుంచి డబ్బు డెట్, సేఫ్ హెవెన్ బంగారంలోకి వేగంగా షిఫ్ట్ అవుతోంది. గురువారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.200 పెరిగింది. 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.220 మేర పెరిగింది. 22 క్యారెట్లు చెన్నైలో రూ.54,830, ముంబైలో రూ.54,500, ఢిల్లీలో రూ.54,650, కోల్‌కతాలో రూ.54,500, బెంగళూరులో రూ.54,500, కేరళలో రూ.54,500, వడోదరలో రూ.54,500, అహ్మదాబాద్‌లో రూ.54,550, జైపూర్‌లో రూ.54,650, మధురైలో రూ.54,830, పాట్నాలో రూ.54,550, నాసిక్‌లో రూ.54,430 చొప్పున విక్రయాలు జరిగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్లు చెన్నైలో రూ.59,820, ముంబైలో రూ.59,450, ఢిల్లీలో రూ.59,600, కోల్‌కతాలో రూ.59,450, బెంగళూరులో రూ.59,450, కేరళలో రూ.59,450, వడోదలో రూ.59,500, అహ్మదాబాద్‌లో రూ.59,500, జైపూర్‌లో రూ.59,600, మధురైలో రూ.59,820, పాట్నాలో రూ.59,500, నాసిక్‌లో రూ.59,480గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,500గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.59,450గా ఉన్నాయి. హైదరాబాద్‌లో 10గ్రాముల 22క్యారెట్ల ధర రూ.54,500లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.59,450గా ఉన్నాయి. గురువారం వెండి ధర కిలో రూ.1600 పెరిగి రూ.80వేల మార్కుకు చేరింది.



## లక్ష కోట్ల డాలర్లకు వారెన్ బఫెట్ సంపద

**ముంబై, ఆగస్టు 24:** ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్‌కు చెందిన ప్రముఖ ఇన్వెస్టర్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్‌వే ఒక లక్ష కోట్ల డాలర్ల ఆస్తులను ఆర్జించి చారిత్రక మైలు రాయిని సాధించింది. సంపద సృష్టికి సరికొత్త నిర్వచనం ఇచ్చింది. ఇటీవల విడుదల చేసిన కంపెనీ రెండవ త్రైమాసిక డేటా ప్రకారం, బెర్క్‌షైర్ హాత్‌వే జూన్ చివరి నాటికి 1.04 లక్షలకోట్ల డాలర్ల ఆస్తులను కలిగి ఉంది. వీటిలో దాని స్టాక్ పోర్ట్‌ఫోలియో ద్వారానే అత్యధిక సంపద ఉంది. ఇది త్రైమాసికం చివరి నాటికి 353 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉంది. ఇందులో 178 బిలియన్ డాలర్లు ఒక్క ఆపిల్ సంస్థలోనే ఉన్నాయి. లక్షల కోట్ల మైలురాయి దాటి ఆకట్టుకున్న బెర్క్‌షైర్ హాత్‌వే ఆస్తులు వారెన్ బఫెట్‌కు ముందు 1964లో 30 మిలియన్ డాలర్లు. ఈ మొత్తం 30 సంవత్సరాలలో 700 రెట్లు పెరిగి 1994లో దాదాపు 21 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అప్పటినుంచి బెర్క్‌షైర్ ఆస్తులు మరో 48రెట్లు పెరిగాయి. మొత్తంగా వారెట్ బఫెట్ సిఇఒ ఉన్న సమయంలో కంపెనీ ఆస్తులను 33వేల రెట్లు పెంచారు. ఇటీవల త్రైమాసికం ముగింపులో ఆపిల్ కంపెనీ 335 బిలియన్ డాలర్ల ఆస్తులను కలిగి ఉంది. ఇందులో 167 బిలియన్‌డాలర్లు నగదు, సెక్యూరిటీలు, ఇతర రూపాల్లో ఉన్నాయి. అమెజాన్ 463 బిలియన్ డాలర్ల ఆస్తులను క్లెయిమ్ చేయగా, మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్, మెటా 200 నుంచి 400 బిలియన్ డాలర్ల వరకు ఆస్తులను నివేదించాయి. ఇక బెర్క్‌షైర్‌తో పోల్చదగిన మార్కెట్ విలువ కలిగిన టెస్లా జూన్ చివరి నాటికి కేవలం 91 బిలియన్ డాలర్ల ఆస్తులను మాత్రమే కలిగి ఉంది. 768 బిలియన్ డాలర్ల బెర్క్‌షైర్ కంటే అధికంగా దాదాపు 1.2 లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ఎన్విడియా, తాజా లెక్కల ప్రకారం 44 బిలియన్ డాలర్ల ఆస్తులను మాత్రమే కలిగి ఉంది.



## 10 లక్షల కోట్లకు భారత్ ప్లాస్టిక్ పరిశ్రమ!

**చెన్నై, ఆగస్టు 24:** భారత్ త్వరలో ప్రపంచ ప్లాస్టిక్ సరఫరాదారుగా మారనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దేశీయ మార్కెట్లో ప్లాస్టిక్ వృద్ధితో పాటు విదేశాలకు ఎగుమతులు కూడా పెరగనున్నాయని ఆల్ ఇండియా ప్లాస్టిక్ మాన్యుఫాక్చరింగ్ అసోసియేషన్ (ఎఐపిఎంఎ) అభిప్రాయపడింది. ఎఐపిఎంఎ నిర్వహించిన టెక్నాలజీ సదస్సు ఐదవ ఎడిషన్ సందర్భంగా మాట్లాడిన అధికారులు 2027-28 నాటికి భారత్ ప్లాస్టిక్ మార్కెట్ మూడు రెట్లు పెరిగి 10 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం ఈ మార్కెట్ రూ.3.5 లక్షల పరిమాణం కలిగి ఉంది. భారత్ నుంచి ప్లాస్టిక్ ఎగుమతులు కూడా రూ.40వేల కోట్ల నుంచి రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం ఈ మార్కెట్ రూ.3.5 లక్షల పరిమాణం కలిగి ఉంది. భారత్ నుంచి ప్లాస్టిక్ ఎగుమతులు కూడా 40వేల కోట్ల రూపాయల నుంచి రూ.లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంటాయని ఎఐపిఎంఎ అంచనా వేసింది. దేశీయ ప్లాస్టిక్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందడానికి సిద్ధంగా ఉందని ఎఐపిఎంఎ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ అరవింద్ మెహతా చెప్పారు. భారత్ 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఎదగడంలో ప్లాస్టిక్ పరిశ్రమ కీలకంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. చంద్రయాన్-3 విజయం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడే గరిష్టాల నుంచి సెన్సెక్స్ 700 పాయింట్లు క్షీణించింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు వరుసగా నాలుగో రోజూ లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ఉదయం 65,722.51 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ ఓ దశలో 65,913.77 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 65,181.94 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 180.96 పాయింట్లు క్షీణించి 65,252.34 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 57.30 పాయింట్లు క్షీణించి 19,386.70 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు క్షీణించాయి. ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.




## అదానీ కంపెనీల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 24:** అమెరికాకు చెందిన రీసెర్చ్ సంస్థ హిండెన్ బర్గ్ నివేదిక వల్ల అదానీ గ్రూప్ తీవ్ర ఒడుదుడుకులకు గురైన విషయం విదితమే. అనంతరం భారీ నష్టాల్లోకి వెళ్లిన గ్రూప్ సంస్థలు, స్టాక్ మార్కెట్‌ను కూడా షేక్‌చేశాయి. నష్ట నివారణకు దిగిన గౌతమ్ అదానీ, తనదైన స్టైల్‌లో పరిస్థితిని చక్కదిద్దారు. దేశవ్యాప్తంగా విమానాశ్రయాలు, పోర్టులు, పవర్ ప్రాజెక్టులు సహా ఇతర రంగాల్లో అదానీ గ్రూప్ కంపెనీల హవా కొనసాగుతోంది. ఈ యేడాది ప్రారంభంలో హిండెన్‌బర్గ్ నివేదిక కొంత నిరాశపరిచినప్పటికీ, తన సంస్థలకు పూర్వ వైభవం తీసుకురావడంలో గౌతమ్ అదానీ విజయం సాధించారు. దీంతో గ్రూప్ మొత్తం లాభాల్లో 42శాతం వృద్ధి నమోదైనట్లు కంపెనీ ప్రకటించింది. వ్యాపారాలు అద్భుతంగా జరగడంతో ఆదాయం కూడా అదే స్థాయిలో పెరిగినట్లు తెలిపింది. ఈ యేడాది ఏప్రిల్-జూన్ మధ్య చూస్తే గ్రూప్ చరిత్రలో అత్యధిక ఆదాయం పొందినట్లు కంపెనీ వెల్లడించింది. మొదటి త్రైమాసికంలో 23వేల532 కోట్లు ఎబిటా నమోదు చేసినట్లు తెలిపింది. 2019 పూర్తి ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఎబిటాను కేవలం ఒక త్రైమాసికంలోనే ఆర్జించడం పట్ల హర్షం వ్యక్తంచేసింది. దీనిలో 86శాతం అంటే 20వేల233 కోట్లు కేవలం కోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, యుటిలిటీ ప్లాట్‌ఫామ్స్ నుంచి రాబట్టడం విశేషం. ఇంత జరిగినా, 10 లిస్టెడ్ కంపెనీలతో కొనసాగుతున్న అదానీ గ్రూప్ ఇప్పటికీ అప్పులతో సతమతమవుతోంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, గ్రీన్ ఎనర్జీ, పవర్ లిమిటెడ్, ఎనర్జీ సొల్యూషన్స్, టోటల్ గ్యాస్ మొదలైన అన్నింటి క్యాష్ బ్యాలెన్స్ 42వేల1156 కోట్లతో పోలిస్తే, ఇంకా 18వేల690 కోట్లు రుణభారం ఉన్నట్లు తెలుస్తోంది.

## చైనాలో హువాయి సెమీకండక్టర్ తయారీ!

**చైనా, ఆగస్టు 24:** అమెరికా ఆంక్షల నేపథ్యంలో చైనాకు చెందిన టెక్నాలజీ కంపెనీ హువాయి టెక్నాలజీస్ చైనా అంతటా రహస్యంగా సెమీకండక్టర్ తయారీకేంద్రాలను నిర్మిస్తున్నట్లుగా వాషింగ్టన్ కేంద్రంగా ఉన్న సెమీకండక్టర్ అసోసియేషన్ హెచ్చరించినట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ చైనీస్ టెక్ దిగ్గజం యేడాది క్రితమే చిప్‌ల ఉత్పత్తి చేపట్టిందని, ఇందుకోసం ఆ దేశ ప్రభుత్వం నుంచి 30 బిలియన్ డాలర్ల నిధులను కూడా పొందిందని సెమీకండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ చెబుతోంది. దేశంలో ఇప్పటికే రెండు ప్లాంట్‌లను ఏర్పాటు చేసిన హువాయి మరో మూడు ప్లాంట్లను నిర్మిస్తోందని అనుమానం వ్యక్తంచేసింది. భద్రతాపరమైన సమస్యల కారణంగా 2019లో యుఎస్ వాణిజ్య విభాగం తమ ఎగుమతి నియంత్రణ జాబితాలో హువాయి కంపెనీని చేర్చింది. సెబీకండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ చెప్పినట్లుగా ఇతర కంపెనీల పేర్లతో హువాయి తయారీ కేంద్రాలను నిర్మిస్తుంటే యుఎస్ ఆంక్షలను అధిగమించి అమెరికన్ చిప్ తయారీ పరికరాలను పరోక్షంగా కొనుగోలు చేస్తుండవచ్చని కూడా ఆ నివేదిక వెల్లడించింది. యుఎస్‌లో హువాయి కంపెనీని ట్రేడ్ బ్లాకలిస్ట్‌లో చేర్చారు. దీంతో ఆ కంపెనీకి ఇక్కడి కంపెనీలు విడిభాగాలు, సాంకేతికతను అందించేందుకు వీలులేదు. సెమీకండక్టర్ చిప్‌లను తయారీ చేయకుండా హువాయి కంపెనీ కట్టడి చేసేందుకు యుఎస్ అధికారులు నియంత్రణలను కఠినతరం చేస్తున్నారు.




# వాణిజ్యం

## 5జీతోనే టెల్కోలకు మెరుగైన రాబడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** టెలికం రంగం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మోస్తరు ఆదాయ వృద్ధిని నమోదు చేస్తుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. స్వల్పకాలంలో టారిఫ్‌లు పెంచే అవకాశాలు కనిపించకపోవడంతో, యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం (ఎఆర్‌పియు) విస్తరణకు అవకాశాల్లేవని అభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో 2023-24 సంవత్సరంలో ఆదాయంలో వృద్ధి 7-9 శాతం మధ్య ఉంటుందని పేర్కొంది. 5జి టెక్నాలజీకి సంబంధించి మూలధన వ్యయాల్లో పరిశ్రమ



ముందుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.70 వేల కోట్ల వరకు ఖర్చు చేయవచ్చని తెలిపింది. అలాగే వచ్చే నాలుగైదేళ్లలో మొత్తం మీద టెలికం కంపెనీలు రూ.3లక్షల కోట్ల వరకు వ్యయం చేస్తాయని అంచనా వేసింది. 5జి సేవల ప్రారంభంతో నెట్‌వర్క్ సాంద్రత పెరుగుతుందని, ఫలితంగా సమీప కాలం నుంచి మధ్యకాలానికి మూలధన వ్యయాల ఉధృతి పెరిగే అవకాశం ఉంటుందని ఇక్రా పేర్కొంది. దీంతో పరిశ్రమ రుణ భారం 2024 మార్చినాటికి 6.1-6.2 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని తెలిపింది. మూడు టెలికం కంపెనీలు కలిసి 75-80శాతం కస్టమర్లను 4జికి అప్‌గ్రేడ్ చేసుకున్నాయని, ఇక ఇక్కడ నుంచి మరింత పెరగకపోవచ్చని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ అంకిత్ జైన్ పేర్కొన్నారు. 5జి సేవలను ప్రారంభించినప్పటికీ దాన్ని కంపెనీలు ఇంకా ఆదాయవనరుగా మార్చుకోలేదు. 5జికి ఉద్దేశించిన ప్రత్యేక ప్లాన్లు లేవు. అదే ఉంటే ఎఆర్‌పియుకి మరింత బలం వచ్చేది. ఈ అంశాలకు తోడు టారిఫ్‌లు పెంచకపోవడం వల్ల ఎఆర్‌పియు మోస్తరు స్థాయిలోనే ఉంది' అని జైన్ వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.